



# నేటి దినపత్రిక సూర్య


visit us @ http://epaper.suryaa.com

www.suryaa.com

గురువారం | 11 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 78

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







**అనుగ్రహం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ అమావాస్య సా.6.18, పూర్వాషాఢ సా.6.53 వర్జ్యం రా.2.30 నుండి 4.02 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.10.19 నుంచి 11.03 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు

## ప్రపంచ ఆర్థికాభివృద్ధికి మూల స్తంభంగా

# భారతావని



### గుజరాత్ అంతర్జాతీయ సదస్సు 2024లో ప్రధాని

● అంతర్జాతీయ అధ్యయనంలో వెల్లడి ● రాబోయే 25 ఏళ్లు భారత్‌కు అమృత కాలం ● భారత్-యూఏఈ మధ్య సంబంధాలు మరింత బలోపేతం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృాఎద్ధిలో స్థిరత్వానికి మూల స్తంభంగా, విశ్వమిత్రగా (ప్రపంచ దేశాల మిత్రుడిగా), సమస్యలకు పరిష్కారాలు కనుగొనగలిగే సాంకేతిక కేంద్రంగా, ప్రతిభావంతులైన యువత కలిగిన శక్తివంతమైన కేంద్రంగా భారత్‌ను అంతర్జాతీయ సమాజం చూస్తోంది. ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించగలమనే భావనను ప్రపంచ దేశాలకు భారత్ కలిగించింది. ఇటీవలే భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను చేసుకుంది.

## అత్యంత విజయవంతమైన ప్రధాని

# మన మోడీయే



6లో

● గుజరాత్ సమ్మిట్‌లో రిలయన్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ప్రశంసలు ● రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు పెడుతున్నట్టు ప్రకటన ● ప్రపంచమంతా మోడీ హైతో ముమ్కిన్ హై అనే నినాదం మారుమ్రోగుతోంది

## వరుసగా లాభాల్లో

# స్టాక్ మార్కెట్‌లు



● వరుసగా మూడో రోజు, మార్కెట్లకు లాభాలు ● సెన్సెక్స్ 270 పాయింట్లు పెరగగా ● నిఫ్టీ 21,600 మార్క్‌పైన స్థిరపడింది

వివరాలు-5లో

## అన్ని కేసుల్లోనూ

# బాబుకు బెయిల్



2లో

● ఒకేసారి మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు ● చంద్రబాబుపై మద్యం, ఐఆర్ఆర్, ఉచిత ఇసుక కేసులు ● ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసిన చంద్రబాబు

## ఖైదీల ములాఖత్‌పై

# పరిమితి సబబే



● బంధువులు, న్యాయవాదులకు వారానికి రెండు సార్లే అనుమతి ● ఢిల్లీ ప్రభుత్వం పరిమితి విధింపును సమర్థించిన సుప్రీంకోర్టు

వివరాలు-2లో

## రెండు చోట్ల ఓట్లు ఉంటే

# క్రిమినల్ చర్యలు



2లో

● ఏపీలో 4.07 కోట్ల మంది ఓటర్లు ● 22న తుది జాబితా విడుదల ● ఓటర్లు పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలి ● భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్‌హెచ్ రాజీవ్ కుమార్

ఎన్నికల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) రాజీవ్ కుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహిస్తాం. ఓటర్ల జాబితాలో మార్పులపై కొన్ని పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. పారామిలిటరీ బలగాలతో ఎన్నికలు నిర్వహించాలని ఓ పార్టీ కోరింది. ఎన్నికల నేపథ్యంలో తొలుత ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించాం.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# పెట్టుబడులకు భరోసా

● కంపెనీల ప్రయత్నాలను వృథా కానివ్వం ● కంపెనీలు ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్రం అత్యంత అనువైనది ● పారిశ్రామిక విధానంలో వెసులుబాటు ● మరిన్ని కంపెనీలు రాబోతున్నాయని వ్యాఖ్య ● సీఎంను కలిసిన అమెజాన్ బృందం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



3లో

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అమెజాన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. అధికారులు. సమావేశంలో తెలంగాణలో అమెజాన్ పెట్టుబడుల గురించి అమెజాన్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతమని చెప్పారు. అందువల్లనే పారిశ్రామిక సంఘానికి ప్రోత్సాహం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

# మూడో జాబితా వాయిదా

● వైసీపీ ఎమ్మెల్యేల్లో టెన్షన్.. టెన్షన్.. ● సీఎం క్యాంప్ కార్యాలయానికి వైసీపీ ఎమ్మెల్యేలు క్యూ ● 29 మందితో మూడో జాబితా విడుదలకు అవకాశం ● కొన్ని నియోజకవర్గాలపై స్పష్టతరాక పోవటంతో వాయిదా? ● వరుస సమీక్షలతో సిఎం జగన్ బిజీ బిజీ



## విద్యుత్ విధానంపై దూకుడు



3లో

● త్వరలో కొత్త పాలసీ ● అసెంబ్లీలోనూ, నిపుణులతోనూ విద్యుత్తు విధానంపై విస్తృతంగా చర్చ ● 24 గంటలపాటు నిరంతర విద్యుత్తును అందించాల్సిందే ● గృహజ్యోతి కింద 2వందల యూనిట్లకు ఏర్పాట్లు

## అంతే ఇంతే!





ఈయన వెళ్తున్నారు, ఆయన వస్తున్నారు

## జగన్ రెడ్డి పాలనలో

# ధరాఘాతం

● 5 ఏళ్లలో ఉత్తరాంధ్రకు ఏం ఒరగబెట్టారు? ● బూతులు తిట్టిన వారికే వైసీపీలో సీట్లు, ఇదొక రోత రాజకీయం ● ఎన్నికల ముందు జగన్ ముద్దులు..అధికారంలోకి వచ్చి గుద్దులు ● గంజాయి, అప్పులు, నిరుద్యోగంలో రాష్ట్రాన్ని జగన్ నెం.1 చేశాడు ● బొబ్బిలి రా..కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



7లో

## ప్రచ్ఛన్న యుద్ధమే



● పాలక పక్షంపై పోరుకు విపక్షం సమాయత్తం ● పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ● ప్రత్యక్ష పోరుకు బిఆర్ఎస్ రెడీ ● కోలుకుంటున్న కేసీఆర్

వివరాలు-3లో

## చంద్రబాబు

# మోసగాడు

● ఇంత దగా చేస్తాడని తెలియదు ● రూ.2 వేల కోట్ల ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చింది ● ఏ ఎన్నికకైనా ఖర్చులు నేనే భరించా ● జగన్‌తో కలసి పనిచేయటానికి సిద్ధం ● కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు

సొంత వ్యాపారాల కంటే టీడీపీ కోసమే ఎక్కువగా పని చేశానని విజయవాడ ఎంపీ కేశినేని నాని అన్నారు. ఎంతో మంది చెప్పినా పట్టించుకోకుండా, పార్టీలోనే కొనసాగానని కేశినేని నాని తెలిపారు. ఇన్ని రోజులు టీడీపీ కోసం, ప్రజల కోసం ఎంతో చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.2 వేల కోట్ల ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చిందని.. టీడీపీ అధినేత చంద్రబాబు పచ్చి మోసగాడు అని కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు.



2లో




## గాజాలో పౌర మరణాలను ఖండించిన భారత్

ఐరాస.. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం లో పౌర మరణాలపై భారత్ తన వైఖరిని ఐరాసలో వునరుద్ఘాటించింది. యుద్ధంలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం తమకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వెల్లడించింది. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితిపై మంగళవారం జరిగిన ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లాడారు. ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధం.. చిన్నారులు, మహిళలు సహా పెద్ద ఎత్తున పౌరుల ప్రాణాలను బలి తీసుకొంది. ఫలితంగా భారీ మానవీయ సంక్షోభం తలెత్తింది. పౌర మరణాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడే దీనంతటికి కారణమని మాకు తెలుసు. ఆ దిగ్భ్రాంతికర దాడిని కూడా ఖండిస్తున్నాం. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకపోవడమే భారత్ వైఖరి. పాలస్తీనా, ఇజ్రాయెల్ సహా ఈ ప్రాంతంలోని నాయకులతో భారత్ నిరంతరం టచ్‌లో ఉంది. జీ20, బ్రిక్స్, గ్లోబల్ సౌత్ సదస్సుల్లో మా వైఖరి వెల్లడించాం. సంక్షోభ ప్రభావిత ప్రజలకు మేం సాయాన్ని కొనసాగిస్తాం. భద్రతా మండలి చేసిన 2720 తీర్మానం మానవీయ సాయాన్ని బలోపేతం చేస్తుందని విశ్వసిస్తున్నాం. ఇప్పటికే భారత్ 70 టన్నుల సామగ్రిని పాలస్తీనా ప్రజలకు అందించింది. వీటిల్లో 16.5 టన్నుల ఔషధాలు, వైద్య పరికరాలున్నాయి. కేవలం చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని ఈ సంక్షోభం మొదలైన తొలి రోజు నుంచి భారత్ చెబుతోంది. శాంతియుత, సుస్థిర పరిష్కార సాధనకు కట్టుబడి ఉన్నాం. రెండు దేశాల పరిష్కార మార్గాన్ని బలంగా నమ్ముతున్నాం.

# రెండు చోట్ల ఓట్లు ఉంటే క్రిమినల్ చర్యలు



**• ఏపీలో 4.07 కోట్ల మంది ఓటర్లు • 22న తుది జాబితా విడుదల • ఓటర్లు పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలి • భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్‌హెచ్ రాజీవ్ కుమార్**

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) రాజీవ్ కుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహిస్తాం. ఓటర్ల జాబితాలో మార్పులపై కొన్ని పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. పారామిలిటరీ బలగాలతో ఎన్నికలు నిర్వహించాలని ఓ పార్టీ కోరింది. ఎన్నికల నేపథ్యంలో తొలుత ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించాం. మంగళవారం విజయవాడలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాం. ఏపీ, తెలంగాణలో రెండు చోట్లా కొందరు ఓట్లు నమోదు చేసుకున్న అంశాన్ని ఓ పార్టీ ప్రస్తావించింది. ఎన్నికల్లో ధన ప్రభావాన్ని నియంత్రించాలని కొన్ని పార్టీలు కోరాయి. రాష్ట్రంలో మొత్తం 4.07 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో మహిళలు 2.07 కోట్లు, వురుషులు 1.99 కోట్ల మంది ఉన్నారు. మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటం శుభ పరిణామం. ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు 5.8 లక్షల మందికి అవకాశముంది. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్య 7.88 లక్షలు. వందేళ్లు దాటిన వృాఎద్ధులు 1,174 మంది ఉన్నారు. ఈనెల 22న తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు.




**రెండు చోట్ల ఓట్లు ఉంటే క్రిమినల్ చర్యలు తప్పవు :** ఎవరైనా రెండు ప్రాంతాల్లో ఓట్లు కలిగి ఉంటే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) రాజీవ్ కుమార్ హెచ్చరించారు. 2024 పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సంబందించిన మొదటి సమావేశాన్ని విజయవాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సన్నద్ధతపై స్టేక్ హోల్డర్స్ అందరితో సమావేశాలు నిర్వహించామన్నారు. ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిర్వహించేలా ముందుకెళ్తున్నామని చెప్పారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి అనేక ఫిర్యాదులు అందాయని, ఓటరు జాబితాలో తొలగింపులు, చేర్పులు విషయంలో చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. ఎన్నికలు పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలని అన్ని శాఖల అధికారులకూ అదేశాలిచ్చామని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 4.07 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని,వారిలో వురుషులు 1.99 కోట్లు, మహిళలు 2.07కోట్లు ఉన్నారని వివరించారు. ఎస్ ఎస్ ఆర్ విడుదలకు ముందు ఎక్కడైనా ఓటర్ గా రిజిస్టర్ చేసుకోవచ్చని సూచించారు. ఎన్నికల్లో ఓటర్లు పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలువునిచ్చారు.

**ప్రజాస్వామ్య బద్ధంగా 2024 ఎన్నికల నిర్వహణ :** 2024 పార్లమెంట్ ఎన్నికల కోసం భారత ఎన్నికల కమీషన్ పెద్దఎత్తున సన్నాహాలు చేస్తోందని భారత ప్రధాన ఎన్నికల కమీషనర్ ఎస్ హెచ్ రాజీవ్ కుమార్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణకు ఇంకా ఏమి చేయాలనే దానిపై వాటాదారులతో సమీక్ష, సంప్రదింపుల కోసం తొలిగా ఆంధ్రప్రదేశ్ ను సందర్శించామన్నారు. రాష్ట్ర పర్యటనలో ఉన్న భారత ఎన్నికల కమీషన్ బృాఎందం గత 3 రోజులుగా అన్ని రాజకీయ పార్టీలు, కలెక్టర్లు, ఎస్పీలు మరియు సిఎస్, డిజిపితో సహా ప్రభుత్వ సీనియర్ అధికారులతో సమావేశాలు నిర్వహించింది. రాష్ట్ర పర్యటన బుధవారం ముగిసిన నేపథ్యంలో సీఈసీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. 2024లో ఉత్తమమైన ఎన్నికల వాతావరణాన్ని దేశానికి అందించాలన్నదే తమ ధ్యేమమని ఈ సందర్భంగా సిఇసి స్పష్టం చేసారు. ఆంధ్రప్రదేశ్‌తో కలిపి 2024 లోక్‌సభకు సాధారణ ఎన్నికల కోసం ఎన్నికల సంసిద్ధతను సమీక్షించామన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా, స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. రాజకీయ పార్టీలు లేవనెత్తే అన్ని అభ్యంతరాలను ఇసి పరిష్కరిస్తుందన్నారు. భారత ఎన్నికల సంఘం అన్ని పార్టీలకు తగిన ప్రాధన్యత ఇస్తుందని, తదనుగుణంగా అధికారులను నిర్దేశిస్తుందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కఠినమైన చర్యల కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, జిల్లా పరిపాలనా అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తుందన్నారు. తుది ఎన్నికల జాబితాను జనవరి 22న విడుదల చేస్తారు. మొత్తం 4.07 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనుండగా, అందులో 2.07 మంది వురుషులు, 1.99 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే 5.8 లక్షల మంది ఓటర్లు తమ ఇంటి నుండే ఓటు వేసే వెసులుబాటు కల్పించారు. రాష్ట్రంలో దాదావు 7.88 లక్షల మంది మొదటి సారి ఓటర్లు, 100 ఏళ్లు పైబడిన 1174 మంది ఓటర్లు ఉన్నారు.

# చంద్రబాబు పచ్చి మోసగాడు




**• ఇంత దగా చేస్తాడని తెలియదు • రూ.2 వేల కోట్ల ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చింది • పార్టీ కోసం వ్యాపారలు మూసేసా • ఏ ఎన్నికకైనా ఖర్చులు నేనే భరించా • అయినా అడుగడుగునా అవమానాలే • జగన్‌తో కలసి పనిచేయటానికి సిద్ధం • కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు**

అమరావతి .... సొంత వ్యాపారాల కంటే టీడీపీ కోసమే ఎక్కువగా పని చేశానని విజయవాడ ఎంపీ కేశినేని నాని అన్నారు. ఎంతో మంది చెప్పినా పట్టించుకోకుండా, పార్టీలోనే కొనసాగానని కేశినేని నాని తెలిపారు. ఇన్ని రోజులు టీడీపీ కోసం, ప్రజల కోసం ఎంతో చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.2 వేల కోట్ల ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చిందని.. టీడీపీ అధినేత చంద్రబాబు పచ్చి మోసగాడు అని కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. పంచాయితీ, జెడ్పీటీసీ, ఎంపిటీసీ, కార్పోరేషన్, జనరల్ ఎలక్షన్ ల ఖర్చులు తానే భరించినా, అడుగడుగునా అవమానాలే ఎదురయ్యాయని చెప్పారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో కేశినేని నాని బుధవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. కేశినేని నాని వెంట ఆయన కుమార్తె శ్వేత కూడా ఉన్నారు. ఏపీ సీఎం జగన్ తో భేటీ ముగిసన అనంతరం ఎంపీ కేశినేని నాని మీడియాతో మాట్లాడారు. టీడీపీకి తన రాజీనామా పొందిన తరువాత వైసీపీలో చేరతానని స్పష్టం చేశారు. టీడీపీలో ఇంక అవమానాలు భరించలేకనే పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. సొంత పార్టీ నేతల నుంచి ఎన్ని అవమనాలు ఎదురైనా తట్టుకుని నిలబడ్డానని, చంద్రబాబు పచ్చి మోసగాడు అని ప్రపంచానికి తెలుసు, కానీ ఈ స్థాయిలో మోసం చేస్తాడని ఊహించలేదన్నారు. రాబిన్ శర్మ టీమ్ మన పార్టీకి ఎన్నికల్లో 5 కంటే ఎక్కువ సీట్లు రావని చెప్పారని.. కానీ ఆ రిపోర్ట్ బయటకు రావొద్దని తనకు సూచించినట్లు కేశినేని నాని వెల్లడించారు. ఓ వ్యక్తితో ప్రెస్ మీట్ పెట్టించి తనను ఉద్దేశపూర్వకంగానే తిట్టించారంటూ మండిపడ్డారు. చెప్పుతో నన్ను కొడతారని ఆ వ్యక్తి తీవ్ర వ్యాఖ్యలు చేస్తే సైతం పార్టీ నుంచి కనీసం స్పందన లేదన్నారు.

చంద్రబాబు, లోకేష్ పాదయాత్రతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల భారాన్ని తన భుజాలపై మోశానని తెలిపారు. తొమ్మిదిన్నరేళ్లలో పార్టీ పట్ల ఏరోజూ వ్యతిరేకంగా పనిచేయలేదని, చంద్రబాబు జైళ్లో ఉన్న సమయంలో వారి కుటుంబానికి అండగా ఉండానని గుర్తుచేశారు. విజయవాడ డెవలప్ మెంట్ కోసం తాను ఎలాంటి పనికైనా సిద్ధమన్నారు. 2014 నుంచి 2019 వరకు విజయవాడకు అప్పటి సీఎం చంద్రబాబు వంద కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. గుంటూరు, విజయవాడ అభివృాఎద్ధి చేస్తే కంపెనీలు వస్తాయని చెబితే.. నీకు ఏం తెలియదంటూ తన నిర్ణయాలకు విలువ ఇవ్వలేదని చెప్పారు.

ఎన్టీఆర్ జిల్లాలో 60 శాతం మేర టీడీపీ ఖాళీ అయిపోతుందన్నారు. త్వరలోనే నేతలు టీడీపీని వీడి వేరే పార్టీలో చేరడం ఖాయమన్నారు. వైఎస్ జగన్ ని కలిసి కొన్ని విషయాలు చర్చించానని, ఆయనతో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు కేశినేని నాని స్పష్టం చేశారు. ఇప్పటివరకూ ఏ ఎన్నికల్లో నెగ్గని నారా లోకేష్ కు సంబంధించిన కార్యక్రమాల్లో, యువగళం పాదయాత్రలో తాను ఎందుకు పాల్గొనాలని ప్రశ్నించారు. ఒక్కసారైనా ఎమ్మెల్యేగా చేసిన అనుభవం కూడా లేని లోకేష్ సైతం తనపై వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీ కోసం సొంత ఆస్తులు వేల కోట్లు అమ్ముకుని ఖర్చు చేస్తే చివరికి తనకు అవమానాలే మిగిలాయని, వీటిని భరించలేక టీడీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నానని విజయవాడ ఎంపీ కేశినేని నాని స్పష్టం చేశారు.

## అన్ని కేసుల్లోనూ బాబుకు బెయిల్




అమరావతి.. చంద్రబాబుకు ఏపీ హైకోర్టు అన్ని కేసుల్లోనూ ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఐఆర్ఆర్, మద్యం, ఇసుక కేసుల్లో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపి ఈ మేరకు నిర్ణయం ప్రకటించారు.ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసిన తర్వాత.. మరికొన్ని కేసులు తెరపైకి వచ్చాయి.. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, మద్యం కేసు, ఇసుక కేసు.. ఇలా పలు కేసుల్లో సీఐడీ వరుసగా కేసులు నమోదు చేసింది. ఈ మూడు కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదట మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబుకు ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ కూడా మంజూరు చేసింది ఏపీ హైకోర్టు.. ఇక, ఐఆర్ఆర్, మద్యం కేసు, ఇసుక కేసుల్లో చంద్రబాబుపై సీఐడీ కేసులు నమోదు చేయగా.. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.. ఈ కేసుల్లో విచారణ పూర్తి చేసి తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై గతంలో హైకోర్టు విచారణ జరిపి తిరస్కరించింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని చెప్పింది. దీనిపై సుప్రీంకోర్టులో చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. అయితే క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇవవాల్సి ఉన్నందున విచారణ జరగడం లేదు. కానీ ఆ కేసులో అరెస్టులు చేయవద్దని స్పష్టం చేసింది.సీఐడీ తనపై నమోదు చేసిన కేసులు పూర్తిగా కుట్ర పూరితమని .. ఒక్క సాక్ష్యం లేకండా.. తప్పుడు ఆరోపణతో కేసులు నమోదు చేశారని చంద్రబాబు ఆరోపిస్తున్నారు. తనపై కేసులు నమోదు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాలని తనకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందని.. చంద్రబాబు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. సుదీర్ఘ వాదనలు జరిగిన తర్వాత క్వాష్ పిటిషన్ పై తీర్పును సుప్రీం కోర్టు రిజర్వ్ చేసింది. చంద్రబాబు తరవున సీనియర్ అడ్వకేట్ హరీశ్ సాల్వే, ఏపీ సర్కార్ తరవున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. అక్టోబర్ 18వ తేదీన ఈ క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వ్ చేశారు. ఇంత కాలం తీర్పు వెల్లడించలేదు.

## ఖైదీల ములాఖత్‌పై పరిమితి సబబే



ఢిల్లీ: జైలులో ఉన్న విచారణ ఖైదీలు, ఇతర ఖైదీలను వారానికి రెండు సార్లు మాత్రమే కలుసుకునేలా వారి బంధువులు, మిత్రులు, న్యాయవాదుల సందర్శనలపై ఢిల్లీ ప్రభుత్వం పరిమితి విధించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. దీనికి సంబంధించి ఢిల్లీ హైకోర్టు గత ఏడాది ఫిబ్రవరిలో వెలువరించిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం నిరాకరించింది. కారాగారాల్లో ఉన్న ఖైదీల సంఖ్య, వసతులు, సిబ్బంది అందుబాటు తదితర అంశాలను దృాఎష్టిలో ఉంచుకునే ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. ఢిల్లీ జైళ్ల నిబంధనలు-2018ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు సందర్భంగా హైకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయంతో సర్వోన్నత న్యాయస్థానం కూడా ఏకీభవించింది. ఢిల్లీలో ఉన్న మొత్తం 16 జైళ్లలో 10,026 ఖైదీలను మాత్రమే ఉంచే సామర్థ్యం ఉండగా...18,000 మందికి పైగా ఉన్నారని ప్రభుత్వం పేర్కొంది. ఇటువంటి పరిస్థితుల్లో వారానికి రెండు దఫాలకు మించి బంధువులు, న్యాయవాదులను కలుసుకునేందుకు ఖైదీలను అనుమతించలేమని తెలిపింది.

## మానవసహిత జాబిల్లి యాత్ర



వాషింగ్టన్: దాదావు 50 ఏళ్ల తర్వాత చంద్రుడి పైకి ల్యాండర్‌ను పంపాలని అమెరికా చేసిన ప్రయోగం విఫలమైన విషయం తెలిసిందే. ఇంధన లీకేజీ కారణంగా పెరిగ్రిన్ వ్యోమనౌక ప్రయోగాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. ఈ వైఫల్యంతో నాసా భవిష్యత్తులో చేపట్టే జాబిల్లి యాత్రలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ ఏడాది చివర్లో చంద్రుడి చుట్టూ కక్ష్యలో తిరిగేందుకు నలుగురు వ్యోమగాములను పంపాలని భావించిన నాసా.. దాన్ని 2025కు వాయిదా వేసింది.

ఈ ఏడాది చివర్లో ఆర్టెమిస్-2 యాత్రను నిర్వహిస్తామని నాసా గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో నలుగురు వ్యోమగాములను జాబిల్లి ఉపరితలానికి 9వేల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలోకి పంపించనున్నారు. తాజా పరిణామాలతో ఈ ప్రయోగాన్ని వచ్చే ఏడాది సెప్టెంబరుకు వాయిదా వేసినట్లు అమెరికా అంతరిక్ష సంస్థ తెలిపింది. 50 ఏళ్ల తర్వాత చంద్రుడిపైకి మనుషులను పంపించే ఆర్టెమిస్-3 యాత్ర 2026కు వాయిదా పడింది. ఈ యాత్రలో ఒక మహిళ సహా నలుగురు వ్యోమగాములను చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి పంపించాలని నాసా సన్నాహాలు చేస్తోంది.

## అంబేడ్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి సిద్ధం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ వుండ్కర్ స్వరాజ్ మైదానంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృాఎతి వనం తుది దశ పనులు పరిశీలించారు. అంగరంగ వైభవంగా, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృాఎతి వనం తుది దశ పనులు దగ్గరుండి పరిశీలించి నాణ్యత ప్రమాణాలు లోపించకుండా సత్వరగా మిగిలిన పనులను పూర్తి చేయాలని, మరోవైవు ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రధమ ముఖద్వారం నందు సాండ్ స్టోన్ పాలిషింగ్ పనులు సత్వరమే పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేయాలని ప్రాజెక్ట్ మేనేజర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ వుండ్కర్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో నడిబొడ్డున 19 ఎకరాల విస్తరణలో అంబేడ్కర్ స్మృాఎతివనంలోని మ్యూజియంలో ప్రదర్శించే ఛాయాచిత్రాలు, కళాఖండాలు అంబేడ్కర్ ఆయన చిన్నతనంలో చేసిన కృాఎషిని మరియు దేశంలో అత్యంత గౌరవమైన నాయకుడిలా మారడానికి తన మార్గంలో అడ్డంకులను ఎలా అధిగమించారో తెలియజేస్తాయని, అంబేద్కర్ జీవితంలో ముఖ్యమైన సంఘటనను ప్రదర్శించడానికి పార్కు వద్ద ఆధునిక ఏర్ కండిషన్ థియేటర్, మ్యూజియం, లైబ్రరీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# ప్రపంచ ఆర్థికాభివృద్ధికి మూల స్తంభంగా భారత్

**• అంతర్జాతీయ అధ్యయనంలో వెల్లడి • రాబోయే 25 ఏళ్లు భారత్‌కు అమృత కాలం • భారత్-యూఏఈ మధ్య సంబంధాలు మరింత బలోపేతం**

గాంధీనగర్: భవిష్యత్తులో ప్రపంచంలోనే తృాఎతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ ఏజెన్సీల అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందని తెలిపారు. బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన గుజరాత్ అంతర్జాతీయ సదస్సు 2024లో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జయిద్ అల్ నహ్యాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాక భారత్-యూఏఈ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృాఎద్ధిలో స్థిరత్వానికి మూల స్తంభంగా, విశ్వమిత్రగా (ప్రపంచ దేశాల మిత్రుడిగా), సమస్యలకు పరిష్కారాలు కనుగొనగలిగే సాంకేతిక కేంద్రంగా, ప్రతిభావంతులైన యువత కలిగిన శక్తివంతమైన కేంద్రంగా భారత్‌ను అంతర్జాతీయ సమాజం చూస్తోంది. ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించగలమనే భావనను ప్రపంచ దేశాలకు భారత్ కలిగించింది. ఇటీవలే భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను చేసుకుంది. రాబోయే 25 ఏళ్లు భారత్‌కు అమృాఎత కాలం. ఈ 25 ఏళ్లలో భారత్‌ను అభివృాఎద్ధి చెందిన దేశంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనేందుకు నాది భరోసా అని ప్రధాని మోదీ తెలిపారు.




**ప్రధాని నాయకత్వంపై అంబానీ ప్రశంసలు**

భారత చరిత్రలో నరేంద్ర మోదీ అత్యంత విజయవంతమైన ప్రధాని అని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ అన్నారు. గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రధాని నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. భారతీయులు ఎక్కువగా మోదీ హైతో ముమ్‌కిన్ హై (మోదీ ఉంటే సాధ్యమే) అని ఎందుకు అంటున్నారని విదేశాల్లోని మిత్రులు నన్ను అడుగుతారు. సమాధానం.. భారత ప్రధాని తన సంకల్పంతో సవాళ్లను అధిగమించి అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేశారు. అందుకే భారతీయులు మోదీ హైతో ముమ్‌కిన్ హై అంటారని చెప్పా అని తెలిపారు.

## ఒకే వేదికపై దేశ వ్యాప్త చేనేత ఉత్పత్తులు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ, భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ, సహకారంతో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో- గాంధీ బంకర్ మేళా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో బుధవారం ప్రారంభమైంది. జనవరి 23 వరకు జరిగే ఈ ఎక్స్‌పోను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (చేనేత, జౌళి) కె. సునీత ప్రారంభించారు. చేనేత, జౌళి శాఖ కమీషనర్ ఎంఎం నాయక్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. సునీత మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రకాల చేనేత ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ వాసులకు విజ్ఞప్తి చేశారు. 10 కంటే ఎక్కువ రాష్ట్రాల నుండి వచ్చిన 120 చేనేత నేత సహకార సంఘాలు ఈ మార్కెటింగ్ ఎక్స్‌పోలో పాల్గొనగా, వీటిలో 55 సహకార సంఘాలు ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తుండగా, మిగిలినవి 20 తెలంగాణకు చెందినవి. జమ్మూ కాశ్మీర్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర మొదలైన రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు కూడా తమ ఉత్పత్తులను అందుబాటు ఉంచారు. లేపాక్షి హస్తకళల దుకాణం సాంస్కృాఎతిక గొప్పతనాన్ని ప్రదర్శించింది. సందర్శకులు పొందూరు ఖాదీ, బందర్ చీరలు, వెంకటగిరి చీరలు, ఉప్పాడ చీరలు, బెంగాలీ కాటన్ చీరలు, చందేరి చీరలు, బగల్‌పూర్ చీరలు, యెమ్మిగనూర్ బెడ్‌షీట్‌లు, డ్రెస్ మెటీరియల్‌లను ఇక్కడ విక్రయిస్తున్నారు.

## జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ బృందానికి పతకాలు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతున్న 67వ జాతీయ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ అండర్ - 17 ,19 బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు కాంస్య పతకాలు దక్కించుకున్నారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జి. భానుమూర్తి రాజు తెలిపారు. ఈ పోటీలు జనవరి 3 నుంచి జనవరి 10 వరకు ఢిల్లీ లో జరిగాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విజేతలు వీరే: అండర్ 19 బాలికల (45-48 కేజీలు) విభాగంలో మొహ్మద్ హీనా కౌసర్ (నారాయణ జూనియర్ కాలేజీ ,విశాఖపట్నం) కాంస్య పతకం సాధించారు.

# ఎయిరోస్పేస్‌కు స్వర్గధామం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : ఎయిరో స్పేస్ రంగానికి తెలంగాణ స్వర్గధామమని, దేశంలోనే ఇక్కడ శక్తివంతమైన ఎయిరో స్పేస్ ఎకోసిస్టమ్ ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్, వాణిజ్య, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఎయిరో స్పేస్ ఉత్పత్తుల తయారీకి హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. శంషాబాద్ లోని ఆదానీ డిఫెన్స్ మరియు ఎయిరోస్పేస్ సెంటర్ లో భారతీయ నేవీ కోసం ఆదానీ సంస్థ దేశీయంగా తయారు చేసిన దృష్టి 10 స్టార్ లైనర్ అన్ మానవరహిత ఏరియల్ వాహనం (యూఏవీ) ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎయిరో స్పేస్, విమానయాన, అంతరిక్ష పరిశ్రమల రంగానికి తెలంగాణ ముఖ్యమైన కేంద్రమని తెలిపారు. ఎయిరోస్పేస్ తయారి, సర్వీసింగ్, ఇంజనీరింగ్, శిక్షణ సంస్థలను నెలకొల్పడానికి రాష్ట్రంలో అనేక ఎయిరో స్పేస్, అనుబంధ పార్కులు ఉన్నాయని వివరించారు. రాష్ట్ర పారిశ్రామిక విధానం ఇండస్ట్రీ ఫ్రెండ్లీగా ఉందని పరిశ్రమ వర్గాలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎయిరో స్పేస్, అనుబంధ రంగాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో 1000కి పైగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమలు ఉన్నాయని, స్థానిక ఎంఎస్ఎంఈ పరిశ్రమలు అంతర్జాతీయ ఎయిరోస్పేస్ సప్లై చైన్ లోకి వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరుచూ ఒరిజినల్ పరికరాల తయారీదారుల (ఓఈఎం)తో సప్లై చైన్ ఈవెంట్లను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఓఈఎం లైన లాక్ హీడ్ మార్టిన్, బోయింగ్, జీఈ ఏవియేషన్, సాఫ్రాన్, రాఫేల్ అడ్వాన్స్ సిస్టమ్స్, ఎల్బిట్ సిస్టమ్స్ తదితర సంస్థల నుంచి రాష్ట్రం భారీ పెట్టుబడులను ఆకర్షించిందని వివరించారు.

# పెట్టుబడులకు భరోసా

- కంపెనీల ప్రయత్నాలను వృధా కానివ్వం
- కంపెనీలు ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్రం అత్యంత అనువైనది
- పారిశ్రామిక విధానంలో వెసులుబాటు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మరిన్ని కంపెనీలు రాబోతున్నాయని వ్యాఖ్య
- సీఎంను కలిసిన అమెజాన్ బృందం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అమెజాన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. అధికారులు. సమావేశంలో తెలంగాణలో అమెజాన్ పెట్టుబడుల గురించి అమెజాన్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతమని చెప్పారు. అందువల్లనే పారిశ్రామిక సంఘానికి ప్రోత్సాహం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కంపెనీలు పెట్టే పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇస్తున్నదని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అమెజాన్ కంపెనీ ముందుకు రావడాన్ని ఆయన ఈ సందర్భంగా స్వాగతించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఈ కంపెనీ పెట్టుబడులు పెట్టిందని చెప్పారు. అదే క్రమంలో కంపెనీల ను మరింతగా విస్తరించేందుకు ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్ష వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని దీనికి సంబంధించిన ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. కంపెనీలకు ఎలాంటి సహాయం కావాలో నివేదిక సమర్పించాలని అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించడం జరిగింది. ఇబ్బడి ముబ్బడిగా తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు అనేకం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు . కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న సానుకూల విధానాల వల్ల మరిన్ని కంపెనీలు వస్తాయి అని కూడా తెలిపారు. గత ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహం ఇవ్వలేదని ఆరోపించారు. దీంతో గత ప్రభుత్వం అనుసరించిన తిరుగమన విధానాలను సరిదిద్దడమే పనిగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి శ్రీధర్ బాబు అధికారులు అమెజాన్ బ్యాఎందతెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అమెజాన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. అధికారులు. సమావేశంలో తెలంగాణలో అమెజాన్ పెట్టుబడుల గురించి అమెజాన్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతమని చెప్పారు. అందువల్లనే పారిశ్రామిక సంఘానికి ప్రోత్సాహం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కంపెనీలు పెట్టే పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇస్తున్నదని తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అమెజాన్ కంపెనీ ముందుకు రావడాన్ని ఆయన ఈ సందర్భంగా స్వాగతించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఈ కంపెనీ పెట్టుబడులు పెట్టిందని చెప్పారు. అదే క్రమంలో కంపెనీల ను మరింతగా విస్తరించేందుకు ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్ష వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని దీనికి సంబంధించిన ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. కంపెనీలకు ఎలాంటి సహాయం కావాలో నివేదిక సమర్పించాలని అధికార యంత్రంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించడం జరిగింది. ఇబ్బడి ముబ్బడిగా తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు అనేకం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు తాము తీసుకుంటున్న పాజిటివ్ నిర్ణయాల వల్ల కంపెనీలు వస్తాయి అని కూడా తెలిపారు. గత ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహం ఇవ్వలేదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, అధికార యంత్రాంగం మరియు అమెజాన్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 3 నుంచి హైదరాబాద్‌లో
# అంతర్జాతీయ ఫెస్టివల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో ఇంటర్నేషనల్ కైట్స్ మరియు స్వీట్స్ ఫెస్టివల్ 2024 జరగనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బుధవారం కలిసి మంత్రి జూపల్లి కృాఎష్ణారావు, అధికారులు ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ నెల 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఫెస్టివల్ జరగనున్నది.



# ప్రచ్ఛన్న యుద్ధమే

- పాలక పక్షంపై పోరుకు విపక్షం సమాయత్తం
- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో
- ప్రత్యక్ష పోరుకు బిఆర్ఎస్ రెడీ
- కోలుకుంటున్న కేసీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోగ్యం కుదుట పడిన తర్వాత పార్టీ బలోపేతంపై కేంద్రీకరించ నున్నారు. ఫిబ్రవరి నుండి రాష్ట్రంలో పర్యటనలు ప్రారంభించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 2023 నవంబర్ 30వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అధికారాన్ని కోల్పోయింది. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని దక్కించుకుంది. 2023 డిసెంబర్ 7వ తేదీన రాత్ర ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాలుజారి పడ్డారు. దీంతో కేసీఆర్ కు గత ఏడాది డిసెంబర్ 8వ తేదీన కేసీఆర్ కు హిప్ రిప్లేస్ మెంట్ సర్జరీ జరిగింది. ఈ సర్జరీ జరిగిన తర్వాత కేసీఆర్ తన నివాసం లో విశ్రాంతి తీసుకుంటున్నారు ఆరోగ్యం కుదుట పడిన తర్వాత కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో జిల్లాల్లో కేసీఆర్ పర్యటించనున్న నేపథ్యంలో, ఈ విషయాన్ని ఆ పార్టీ నేత,మాజీ మంత్రి హరీష్ రావు రెండు రోజుల క్రితం పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. ప్రస్తుతం పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ నాయకత్వం సమీక్ష సమావేశాలు జరుగుతున్నాయి .తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్లమెంట్ ఎన్నికలపై భారత రాష్ట్ర సమితి ఫోకస్ పెట్టింది. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో మెజారిటీ స్థానాలను దక్కించుకోవాలని ఆ పార్టీ భావిస్తుంది. ఈ దిశగా వ్యూహరచన చేస్తుంది. పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్షలో పార్టీ బలాలు, బలహీనతలు, ప్రత్యర్థి పార్టీలు ఎక్కడెక్కడ బలంగా ఉన్నారు, ఆ పార్టీల బలహీనతలు ఏమిటనే విషయమై కూడ భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా బీఆర్ఎస్ ఓటమి పాలైంది. తొలిసారిగా బీఆర్ఎస్ విపక్ష పాత్ర పోషిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల విషయమై ఇప్పటికే బీఆర్ఎస్ విమర్శలు చేస్తుంది. కేసీఆర్ జిల్లాల పర్యటనలు చేసే సమయానికి హామీల అమలు విషయంలో పురోగతి లేకపోతే బీఆర్ఎస్ ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంది. విపక్షంలో ఉంటే కేసీఆర్ ను తట్టుకోలేరని కేటీఆర్ ఇటీవల ప్రకటించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వంపై బీఆర్ఎస్ విమర్శల దాడిని తీవ్రతరం చేసే అవకాశం ఉందని ఈ వ్యాఖ్యలను బట్టి చూస్తే అర్థమౌతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వాస్తవానికి ఆరు నెలల పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఎదురుచూసే ధోరణిని అవలంబించాలని భారత రాష్ట్ర సమితి పార్టీ తొలుత నిర్ణయించింది. ఆ మేరకు ప్రకటన కూడా చేసింది. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దూకుడుగా వెళ్తున్నది. కెసిఆర్ లక్ష్యంగా కఠినమైన నిర్ణయాలకు దిగుతున్నది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉపేక్షించేది లేదనే నిర్ణయానికి ప్రతిపక్ష పార్టీ వచ్చేసింది. అందువల్లనే అధికార పక్షానికి సహకరించే అవకాశాలు లేవని ఆ పార్టీ అగ్ర నేతలు పరోక్ష సంకేతాలు ఇస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో లోక్సభ ఎన్నికలు కూడా రణ రంగాన్ని తలపింప చేసే అవకాశాలు లేకపోలేదు.

## నెల రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుంది

**మాజీ మంత్రి కేటీఆర్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:విధ్వంసం అయిన తెలంగాణను అభివృాద్ధి చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. బుధవారంవరంగల్ లోక్ సభ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్ ప్రసంగించారు. పది సంవత్సరాల పాటు కేసీఆర్ విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపుగ్రామీణ ఆర్థిక పరిపుష్టికి కేసీఆర్ కష్టపడ్డంతగా దేశంలో ఎవరూ కష్టపడలేదన్నారు. తెలంగాణను సత్వరంగా అభివృాద్ధి చేయాలన్న తపనతో 99 శాతం సమయాన్ని పాలనకే కేటాయించారని తెలిపారు. పరిపాలన పైన పూర్తి దృాష్టి కేంద్రీకరించి పార్టీకి కొంత సమయాన్ని తక్కువ కేటాయించాము. ఇలాంటి సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహించుకొని పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తామన్నారు. ప్రజలు మనతో ఉన్నారనే ధీమాలో ఎన్నికల దాకా ఉన్నాం,ఓరుగల్లు అంటే ఉద్యమాల వీరగడ్డ. వరంగల్ జిల్లాలోనూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే మన నేతలు పరాజయ పాలు కావడం దురదృాష్టకరమన్నారు. ఓరుగల్లు మన జయశంకర్ సార్ పుట్టిన నేల.. 2014 ,2019 లలో వరంగల్ ఎంపీ సీటును బీ ఆర్ ఎస్ గెలిచింది. ఈ సారి కూడా వరంగల్ లో గులాబీ జెండా ఎగరాలి. ఇది ఎనిమిదో పార్లమెంట్ స్థానానికి సంబంధించిన సన్నాహక సమావేశం. ఈ సమావేశాల్లో పార్టీ బలోపేతానికి ఎన్నో సూచనలు వస్తున్నాయి. పార్టీ పరంగా లోపాలు సమీక్షించుకుంటాం..పార్లమెంటు ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసుకుంటాం అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వంద రోజుల సమయం ఇద్దామనుకున్నాం, గవర్నర్ ప్రసంగం ,శ్వేత పత్రాలతో బీ ఆర్ ఎస్ ను గత కేసీఆర్ ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీయే మొదలు పెట్టింది. ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు మన మీద ఆకారణంగా నిందలు వేస్తే ఊరుకోము. అందుకే అసెంబ్లీ లో కాంగ్రెస్‌ను గట్టిగా నిలదీశాం.


**తెలంగాణ ప్రభుత్వం**
రహదారులు మరియు భవనముల శాఖ
**టెండరు ప్రకటన**

నిట్ నెం. 21/SE/R&B/KMM/2023-24, తేది: 09-01-2024

6 నెల రోడ్ పనులు, 3 బాక్స్ బ్రిడ్జెస్, 1 బిల్డింగ్ పని కొరకు ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించుచున్నారు. టెండర్లు స్వీకరణకు ఆఖరి తేది 19-01-2024 మ॥ 3.30 గం॥లకు లేదా అంతకుముందు స్వీకరించబడతాయి. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్,
(ఆర్&బి) సర్కిల్: ఖమ్మం

DIPR.RO.No.2453-DP/CL/Advt/1/2023-24, Dt : 10-01-2024

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**

RFP నెం.01/SE(P-C,N&EZ)/GHMC/2023-24, తేది: 09-01-2024

**పని పేరు:**"ఫుట్‌పాత్, మీడియన్, కెర్బ్, స్ట్రీట్ లైట్ వర్క్‌లతో పాటు అప్రోచ్‌లు, సర్వీస్ రోడ్లు, డ్రైన్‌లు మరియు డక్ట్‌లతో సహా 4 ప్రదేశాలలో హై లెవల్ బ్రిడ్జ్‌ల నిర్మాణం కోసం ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ సేవలు". **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం** : 11-01-2024 మ॥ 3.00 గం॥ల నుండి 31-01-2024 మ॥ 3.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం (ప్రాజెక్ట్ C,N&EZ) GHMC, సెల్: 9989930408. మరిన్ని వివరాలను 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు. లేదా కార్యాలయ పని వేళల్లో సూపరింటెండింగ్ ఇంజనీర్ (P-C,N&EZ), GHMC కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్,
(ప్రాజెక్ట్-C,N&EZ), GHMC

DIPR.RO.No.9338-PP/CL/Advt/1/2023-24 , Dt : 10-01-2024

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**
సరూర్ నగర్ సర్కిల్ - 5

నిట్ నెం.22/EE/SRNR/GHMC/2023-24, తేది: 10-01-2024

**పని పేరు:** IRT పనుల సంఖ్య 5.. **అంచనా వ్యయం : 43.70 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 22-01-2024 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ కె. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ సర్కిల్ - 5, GHMC, సెల్: 9989930602. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
సరూర్ సర్కిల్ - 5, GHMC

DIPR.RO.No.9365-PP/CL/Advt/1/2023-24 , Dt : 10-01-2024

**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
Repco Home Finance
**వరంగల్ బ్రాంచ్ :** డో.నెం 1-7-871/1, 1వ అంతస్తు,
వినాయక ప్లాజా, హంటర్ రోడ్, హన్మకొండ, వరంగల్, - 506 001.

**డిమాండ్ నోటీసు**

**రుణగ్రహీత: శ్రీ లింగాల రమేష్,** S/o, లింగాల రాజయ్య, ఇం.నం.47-5-1029/బి, అయ్యప్ప కాలనీ, ఆరేపల్లి, వరంగల్ - 506 006. **అలాగే వద్ద:** ఇం.నం.7-2-20, మచిలీబజార్ , హన్మకొండ, వరంగల్ - 506 001. తెలంగాణ. **ఇంకా వద్ద : M/s సాయి టెంట్ హౌస్,** ఇం.నం.3-7-13/1, గుడిబండల్, హన్మకొండ, వరంగల్ (అర్బన్) 506 001. **సహ రుణగ్రహీత: శ్రీమతి లింగాల స్వప్న,** W/o. లింగాల రమేష్, ఇం.నం.47-5-1029/B, అయ్యప్ప కాలనీ, ఆరేపల్లి, వరంగల్ - 506 006. **ఇంకా వద్ద :** ఇం.నం.7-2-20, మచిలీబజార్, హన్మకొండ, వరంగల్ - 506 001. తెలంగాణ. **హామీదారు : శ్రీమతి జయశ్రీ. ఎ,** D/o. కేశవ రావు అల్లం, ఇం.నెం.22-8-85/2/1, 2వ డాక్టర్స్ కాలనీ, బాలాజీ నగర్, వరంగల్ - 506 002. **ఇంకా వద్ద : ఎగ్జామినర్,** అసిస్టెంట్ డివిజనల్ మేజిస్ట్రేట్ కోర్ట్, పార్కా! 506164.

**డిమాండ్ నోటీసు తేదీ: 23-11-2023, లోన్** A/C **నం: 2181860000483, మంజూరు తేదీ: 15-03-2019, లోన్ రకం: ఇంటి నిర్మాణం, మంజూరు మొత్తం: రూ.14,00,000/-** NPA **తేదీ: 29-08-2023, 23-11-2023** నుండి తదుపరి వడ్డీతో పాటు **రూ.14,14,335/-** రుణ బకాయి మొత్తం మరియు దానిపై ఇతర ఖర్చులు.

**ఆస్తి యొక్క వివరణ**

రెవెన్యూ పహాణి 208/A/1, 209 మరియు 210 ప్రకారం, మాట్వాడ రెవెన్యూ గ్రామం, పాడిపల్లి వరంగల్ (మండలం), అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో, రెవెన్యూ పహాణి ప్రకారం సర్వే నెం.208లో ప్లాట్ నెం.1 మరియు 16 భాగంలో నివాస భవనం యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్ వరంగల్ జిల్లా మొత్తం విస్తీర్ణం 146.44 చ.కి. గజాలు లేదా 122.43 చ. మీటర్లు (ప్లాట్ నెం.1లో 102.00 చ. గజాలు, ప్లాట్ నెం.16లో 44.44 చ.గజాలు), గ్రేటర్ వరంగల్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తూర్పు: ఇతరుల ప్లాట్, పశ్చిమం: ప్లాట్ నెం.2 మరియు 30 అడుగుల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.16 భాగం, దక్షిణం: 30 అడుగుల రోడ్డు.

**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి చెప్పబడిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరు రుణ ఒప్పందాన్ని అమలు చేసారు మరియు పైన పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాని కూడా సృష్టించారు: మీరు రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున , మీరు అదనపు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. **పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులకు తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో పాటు పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని కంపెనీ పైన పేర్కొన్న తేదీలలో చట్టం కింద నోటీసు జారీ చేసింది.** అక్నాలెడ్జ్ డ్యూతో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీ అందరికీ నోటీసు పంపబడింది. **ఈ నోటీసు తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు బకాయి ఉన్న పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము,** దీని ప్రకారం సెక్యూరిటైజేషన్ & కింద మాకు అందించబడిన అధికారం కింద మాకు తనఖా పెట్టబడిన సురక్షిత అస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. ఫైనాన్షియల్ అస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు, ఇందులో రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, సురక్షిత అస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కు, అమ్మకం అప్పగించడం, సెక్యూర్డ్ నిర్వహణను స్వాధీనం చేసుకోవడం. అస్తులు, మీ నుండి సురక్షితమైన అస్తులను నిర్వహించడానికి ఎవరినైనా నియమించండి మరియు పైన పేర్కొన్న అమ్మకపు ఆదాయాన్ని మీ నుండి రావాల్సిన రుణానికి సర్దుబాటు చేయండి. మేము మీ దృష్టిని సెకనుకు ఆకర్షిస్తాము. సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క 13 (8) ప్రకారం, సురక్షితమైన అస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు, ఒకవేళ సురక్షితమైన రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షిత రుణదాత ద్వారా విధించే ఛార్జీలు మరియు ఖర్చులు మీరు సురక్షిత అస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

తేది : 23-11-2023

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

SANGHI CEMENT
Turning Dreams into Concrete Reality

**SANGHI INDUSTRIES LIMITED**

**CIN :** L18209TG1985PLC005581
**Registered office:** P.O. Sanghinagar, Hayatnagar Mandal, R R District, Telangana - 501 511
**Tel:** 08415-242240; **Fax:** 08415-242239; **Email:** ambuja.secretarial@adani.com

Recommendations of the Committee of Independent Directors ("**IDC**") of Sanghi Industries Limited ("**Target Company/ TC**") under Regulation 26(7) of the Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto ("**SEBI (SAST) Regulations**" or "**Takeover Code**") on the Open Offer (as defined below) made by Ambuja Cements Limited ("**Acquirer**") to the public shareholders of the Target Company.

| | | |
|---|---|---|
| 1. | **Date** | January 9, 2024 |
| 2. | **Name of the TC** | Sanghi Industries Limited |
| 3. | **Details of the Offer pertaining to the TC** | Open offer for acquisition of up to 6,71,64,760 (Six Crore Seventy One Lakh Sixty Four Thousand Seven Hundred and Sixty) fully paid-up equity shares having a face value of INR 10 (Indian Rupees Ten) each ("**Equity Shares**") of Sanghi Industries Limited ("**Target Company**"), representing 26% (Twenty-six percent) of the Voting Share Capital (as defined in the PA) from the Public Shareholders (as defined in the PA) of the Target Company by Ambuja Cements Limited ("**Acquirer**"), at a price of INR 121.90 (Indian Rupees One Hundred Twenty One and Ninety Paise) ("**Revised Offer Price**") (the "**Open Offer**" or "**Offer**").<br>The public announcement dated August 03, 2023 ("**PA**"), the detailed public statement dated August 09, 2023 which was published on August 10, 2023 ("**DPS**"), the draft letter of offer dated August 21, 2023 ("**DLOF**"), the corrigendum to PA, DPS, and DLOF dated December 05, 2023 ("**Corrigendum**") and the letter of offer dated January 5, 2024 ("**LOF**") have been issued by SBI Capital Markets Limited on behalf of the Acquirer. |
| 4. | **Name(s) of the Acquirer and PAC with the Acquirer** | Ambuja Cements Limited (Acquirer)<br>There are no persons acting in concert (PACs) with the Acquirer for the purposes of the Open Offer. |
| 5. | **Name of the Manager to the Open Offer** | **SBI Capital Markets Limited**<br>Unit No. 1501, 15th Floor, A & B Wing,<br>Parinee Crescenzo Building,<br>Plot C-38, G Block, Bandra Kurla Complex,<br>Bandra (East), Mumbai – 400 051, Maharashtra, India<br>**Tel. No.:** +91 22 4006 9807<br>**Website:** www.sbicaps.com<br>**Email ID:** sanghi.openoffer@sbicaps.com<br>**Contact Person:** Janardhan Wagle / Sambit Rath / Karan Savardekar<br>**SEBI Registration Number:** INM000003531 |
| 6. | **Members of the Committee of Independent Directors "IDC"** | Mr. Ravi Kapoor, Chairman<br>Mr. Sudhir Nanavati, Member<br>Mrs. Shruti Shah, Member |
| 7. | **IDC Member's relationship with the TC (Director, equity shares owned, any other contract/ relationship), if any** | All the members of the IDC are serving as Non-Executive Independent Directors on the Board of the Target Company.<br>None of the members of the IDC hold any equity shares or any other securities of the Target Company.<br>None of the members of the IDC have any contractual or any other relationship with the Target Company. |
| 8. | **Trading in the equity shares/ other securities of the TC by IDC Members** | None of the members of the IDC have traded in any of the equity shares/securities of the Target Company during the (a) 12 months period preceding the date of the PA i.e. August 03, 2023; and (b) the period from the date of the PA till the date of this recommendation. |
| 9. | **IDC Member's relationship with the Acquirer (Director, equity shares, owned, any other contract/ relationship), if any** | None of the members of the IDC:<br>a. are directors on the board of the Acquirer;<br>b. hold any equity shares or other securities of the Acquirer, except for Mrs Shruti Shah, Independent Director, who personally does not deal in any shares of the Acquirer, but is a co-trustee of a Private family trust for the benefit of her minor children, which acquired 6,000 shares of the Acquirer on February 1, 2023; or<br>c. have any contractual or any other relationship with the Acquirer. |
| 10. | **Trading in the equity shares/ other securities of the Acquirer by IDC Members** | None of the members of the IDC have traded in any of the equity shares/securities of the Acquirer during the (a) 12 months period preceding the date of the PA i.e. August 03, 2023, except for Mrs Shruti Shah, Independent Director, who personally does not deal in any shares of the Acquirer, but is a co-trustee of a Private family trust for the benefit of her minor children, which acquired 6,000 shares of the Acquirer on February 1, 2023; and (b) the period from the date of the PA till the date of this recommendation. |
| 11. | **Recommendation on the Open Offer, as to whether the offer is fair and reasonable** | The IDC has reviewed the PA, the DPS, the Corrigendum, and the LOF issued by the Manager to the Offer on behalf of the Acquirer, in connection with the Open Offer.<br>DHC Advisory LLP, Chartered Accountants, appointed by the IDC to provide its independent opinion with respect to the Revised Offer Price has opined that the Revised Offer Price of INR 121.90 is in accordance with Regulation 8(2) of the Takeover Code and on that basis and to that extent, appears to be fair and reasonable.<br>Based on the above, the IDC is of the opinion that, as on the date of this recommendation, the Revised Offer Price offered by the Acquirer is in accordance with Regulation 8(2) of the Takeover Code; and on that basis and to that extent, appears to be fair and reasonable. |
| 12. | **Summary of reasons for recommendations** | The IDC has reviewed the PA, the DPS, the Corrigendum and the LOF issued by the Manager to the Offer on behalf of the Acquirer, in connection with the Open Offer.<br>DHC Advisory LLP, Chartered Accountants, appointed by the IDC to provide its independent opinion with respect to the Revised Offer Price has opined that the Revised Offer Price of INR 121.90 is in accordance with Regulation 8(2) of the Takeover Code and on that basis and to that extent, appears to be fair and reasonable.<br>Based on the above, the IDC is of the opinion that, as on the date of this recommendation, the Revised Offer Price offered by the Acquirer is in accordance with Regulation 8(2) of the Takeover Code; and on that basis and to that extent, appears to be fair and reasonable.<br>The shareholders are advised to independently evaluate the Open Offer and take an informed decision in their best interest on whether or not to tender their Equity Shares in the Open Offer.<br>Recommendation of IDC as submitted to stock exchanges may be accessed at website of the Company. |
| 13. | **Disclosure of voting pattern of the IDC** | The recommendations were unanimously approved by the members of the IDC present at the meeting held on January 9, 2024. |
| 14. | **Details of Independent Advisors, if any** | DHC Advisory LLP is one of the leading accounting and consultancy firms forming part of DHC \| Desai Haribhakti.<br>DHC \| Desai Haribhakti has an overall experience of more than 70 years in providing professional services in the areas of assurance, Risk & Advisory, Tax & Regulatory, Corporate Financial Advisory, Global Knowledge, etc.<br>They have multi-locational offices with presence in 11+ cities across India and 20+ offices across India with more than 1,000+ professionals serving several industries. |
| 15. | **Any other matter to be highlighted** | None |

To the best of our knowledge and belief, after making proper enquiry, the information contained in or accompanying this statement is, in all material respect, true and correct and not misleading, whether by omission of any information or otherwise, and includes all the information required to be disclosed by the Target Company under the SEBI (SAST) Regulations.

**For and on behalf of the Committee of Independent Directors of Sanghi Industries Limited**
Sd/-
**Name: Ravi Kapoor**
**DIN: 00003847**
**Designation: Chairperson, Committee of Independent Directors (IDC)**

**Place: Ahmedabad**
**Date: 9th January 2024**

Adfactors 510

సూర్య
విజయవాడ
గురువారం
11 జనవరి 2024



సంపాదకీయం
editpage@suryaa.com

ఇజ్రాయెల్ పై అక్టోబర్ 7 న హమాస్ దాడి చేసిన పెద్ద పొరపాటు. లేకపోతే ఇన్ని మరణాలు ఉండేవి కావు. పొరపాటు హమాస్ సరిద్దిదు కోవాలి. లేకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటోంది. ప్రశాంతమైన వాతావరణంలో హమాస్ పాల్పడిన చర్య ఇంత వరకు తెచ్చింది. ఇజ్రాయెల్ భీకర దాడులలో జరగవలసిన నష్టం జరిగిపోయింది. చిన్నారుల ఆక్రందనలు పలువురిని కలచి వేస్తున్నాయి. ఏం పాపం చేసినారని వాళ్ళు శిక్ష అనుభవించాలి. ఇప్పటికే దాదావు వేయి మందికి పైగా చిన్నారులు తమ అవయవాలు (కాళ్ళు )పోగొట్టుకుని, తల్లితండ్రులను కోల్పోయి దుర్భరపరిస్థితులలో కొట్టుమిట్టడుతున్నారు. తాజాగా ఒక ఆసుపత్రిలో కాళ్ళు పోగొట్టుకుని ఓ చిన్నారిని ఆసుపత్రి సిబ్బందే సహాయక చర్యలు చేపట్టింది. ఓ చిన్నారి బాధ వర్ణనాతీతం. మానవతా దృక్పధంతో చిన్నారి బాలలను దృష్టిలో ఉంచుకుని ఇజ్రాయెల్ దాడులు మానుకోవాలి. అయితే ఇజ్రాయెల్ దీనిని ఖండించింది. మేము పౌరులను లక్షంగా చేసుకోవడం లేదు అని ప్రకటించింది. హమాస్

## గాజా లో చిన్నారుల ఆర్తనాదాలు

దళాలే పౌరులపై దాడులు చేస్తున్నాయని ఆరోపించింది. ఏది నమ్మాలో అర్ధం కాని విషయం. ఐక్యరాజ్య సమితి లోని యూనిసెఫ్ ప్రతినిధి జేమ్స్ ఎల్డర్ శిశు సంక్షేమానికి మేము పెద్ద పీఠ వేస్తామని, పిల్లల ఆర్త నాదాలు మమ్ములను, యావత్ విశ్వం లోని దేశాలు కలవరపడుతున్నాయని చెప్పడం గమనార్హం. ఇక్కడ ఎవరిది తప్పు అని నిర్ణయించాలి అంటే ఇరువురి వాదన వినాలి. అయితే చిన్నారుల ప్రాణాలు తీయడం,

వారిని అంగా వైకల్యం చేయడం పెద్ద తప్పు. దేశానికి వీరే రేపటి ఆస్తి అనే విషయం తెలుసుకోవాలి. అమాయక ప్రజలు ఒక ప్రక్క, మరో వైపు బాలల మరణాలు నివ్వేరపరుస్తున్నాయి.. జాతి ప్రగతికి బాలలు పట్టుగొమ్మలు. ఈ విషయం అటు ఇజ్రాయెల్, ఇటు హమాస్ గమనించాలి. ఇజ్రాయెల్ తో పెట్టుకుని హమాస్ ఏమి సాధించలేదు. ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాలి. పొరపాటో, గ్రహపాటో కాని హమాస్ ముందు దాడి చేయకుండా ఉండాల్సింది. యేనాటికైనా ఇది ప్రమాద హేతువు అనుకుని ఇజ్రాయెల్ దాని అంతానికి పూనుకుంది. హమాస్ పై ప్రతీకారం, దాన్ని నిర్వీర్యం చేస్తామని ఇజ్రాయెల్ ప్రతిన బూనింది. అయితే ఈ దాడిలో చిన్నారులు ఏమి చేశారని? పలువురిని వేదిస్తోంది. రోజు, రోజు వారి చిత్రాలు చూస్తుంటే గుండె బద్దలు అవుతోంది. ఈ విషయంలో యూనిసెఫ్ గట్టి నిర్ణయం తీసుకోవాలి. వారికి ఏ బాధ లేకుండా చూసుకోవాలి. దాని లక్ష్యం, ఆశయం కూడా పిల్లల అభివృద్ధి కదా. అసలు ఐక్యరాజ్య సమితే ఈ దాడులు ఇక జరగకుండా నిరోధించాలి. హమాస్ దాడి చేసినప్పుడే ఐక్యరాజ్య సమితి తన చర్యలు చేపట్టి ఉంటే బాగుండేది. సమస్య ఇంతవరకు వచ్చేది కాదు. ఇప్పటికైనా మించింది లేదు

హమాస్ మౌనంగా ఉండి, క్షమాపణ ధోరణి కనపరచాలి. కాని హమాస్ అంత తేలికగా ఇజ్రాయెల్ కు లొంగదు. మరి పిల్లలపై దాడులు ఎందుకు? ఈ దాడులు ఎవరు చేసినా సహించరాదు. పసి పిల్లలను దృష్టిలో ఉంచుకొని అందు నిమిత్తమే ఈ దాడులు ఆగిపోతే బాగుంటుంది. అందుకు చర్చలే ముందడుగు.

ఇక బాలల అక్రందనలు, రోదనలు, ఏడుపులు, పెడబొబ్బలు ఆగి పోతాయని, త్వరలోనే అక్కడ శాంతి కూసుమాలు పూస్తాయని ఆశీద్దాం.

# హిందుపూర్‌లో పాగా వేసే యత్నంలో వైసిపి

- టిడిపి ఏర్పాటు నుంచిఎవ్వరికి చాన్స్ ఇవ్వని ఓటర్లు
- సినిమాల్లోనూ రాజకీయాల్లో రాణిస్తున్న బాలకృష్ణ
- నందమూరి కుటుంబానికి పెట్టని కోటలా హిందుపురం
- బాలయ్యపై మహిళా అభ్యర్ధిని రంగంలో దింపిన వైసిపి
- పెద్ది రెడ్డి రామచంద్రరెడ్డితో వ్యూహరచన చేస్తున్న జగన్
- పార్లమెంట్ బరిలో బాలయ్య ని దింపాలన్న వ్యూహంలో చంద్రబాబు



బి.వి.రమణ
9440740015

రాజకీయం నీ వుడ్ లో ఉందేమో.. నాకు బ్లడ్ లోనే ఉందిరా బ్లడీ ఫూల్..నువ్వు భయపడితే భయపడటానికి ఓటర్ ని అనుకున్నావా బే షూటర్ ని కాల్చి పారేస్తా..ఒకడు నాకు ఎదురైనా వాడికే రిస్క్, ఒకడికి నేను ఎదురెళ్లినా వాడికే రిస్క్, తొక్కి పడేస్తా ఇలాంటి డైలాగ్స్ బాలకృష్ణ కు సినిమాల్లోనేకాదు రాజకీయాల్లో కూడా బాగా సెట్ అవుతాయి. ప్రస్తుతం బాలకృష్ణ ఓ వైపు సినిమాలు చేస్తూనే..మరోవైపు రాజకీయాల్లతో రాణిస్తున్నారు. హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే గా ప్రస్తుతం కొనసాగుతున్న బాలకృష్ణకు చెక్ చెప్పేందుకు వైసిపి తెగ ప్రయత్నాలు చేస్తోంది

ఈసారి కూడా విజయం సాధించాలని పక్క ప్రణాళికలు రచిస్తోంది. వైసీపీ కంచుకోటల్లోనే కాదు..టీడీపీ కంచుకోటల్లో కూడా విజయం సాధించి చంద్రబాబు ను కోలుకోలేని దెబ్బ కొట్టాలని జగన్ చూస్తున్నాడు. అందులో భాగంగా టీడీపీ కంచు కోట అయినా హిందూపురం పై జగన్ కన్నేశాడు. టీడిపి పార్టీ పెట్టినప్పటి నుంచి అక్కడ ఆ పార్టీదే విజయకేతనం. ఒక్కసారి కూడా మరో పార్టీకి ఛాన్స్ ఇవ్వలేదు అక్కడి ఓటర్లు.. ఆ పార్టీ నుంచి పోటీ చేసిన నందమూరి నాయకులతో పాటు అందర్నీ ఆదరిస్తూ వస్తున్నారు అక్కడి ఓటర్లు.. అలాంటి అసెంబ్లీ పై జగన్ కన్నేసాడు.

1983 లో హిందూపురం నుండి ఎన్టీఆర్ మూడు సార్లు, వెంకట్రాముడు ఒకసారి అబ్దుల్ ఘనీ ఒకసారి గెలిచారు. 1996లో ఎన్టీఆర్ మరణానంతరం జరిగిన ఉప ఎన్నికల్లో నందమూరి హరికృష్ణ విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ టీడీపీ నుంచి గెలుపొందారు. అలాంటి హిందూపురంలో వైసీపీ జెండా ఎగురవేసి చరిత్ర తిరగరాయాలని జగన్ చూస్తున్నారు. అందుకోసం బెంగుళూరులో వ్యాపారాలు చేసుకొనే దీపికని జిల్లా ఇన్చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి పట్టుబట్టి మరీ తీసుకొచ్చి హిందూపురం బరిలో దింపారు.

హిందూపురం నియోజకవర్గంలో ముస్లిం, బీసీల ఓట్లు అత్యధికం..హిందూపురం పట్టణంలోనూ ముస్లిం ఓట్లు, రూరల్ ప్రాంతాలలో బీసీ ల ఓట్లు నిర్ణయాత్మకంగా ఉన్నాయి. హిందూపురంలో మహిళా అభ్యర్థులకు ఏ పార్టీ కూడా టికెట్ ఇవ్వలేదు. ఆ లెక్కలతోనే వచ్చే ఎన్నికల్లో బాలకృష్ణ ను ఓడించేందుకు బీసీ మహిళా అస్త్రం ప్రయోగించాలని వైసీపీ సిద్ధమైంది .ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో మహిళకు టికెట్ ఇవ్వలేదని.. గెలిపించుకుంటే దీపికను మంత్రి పదవి కూడా ఇస్తారని వైసిపి ప్రచారం మొదలుపెట్టింది. కానీ ఇక్కడ టీడీపీ కాకుండా మరో పార్టీ గెలిచే పరిస్థితి లేదని అక్కడి రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

ఎందుకంటే ఈ నియోజకవర్గంలో 60 వేల ముస్లిం సామాజికవర్గ ఓట్లు ఉన్నాయి.. ఇక 90 వేల మంది బీసీ ఓటర్లు ఉన్నారు. సహజంగా టీడీపీకి బీసీల పార్టీ అన్న పేరుంది. హిందూపురం నుంచి టీడీపీ నుండి ఎన్టీఆర్ తర్వాత బీసీ అభ్యర్థులను బరిలోకి దింపింది. వారిని కూడా మంచి మెజార్టీ తో గెలిపించారు అక్కడ ఓటర్లు .. ఇప్పుడు ఆ గెలిచిన మాజీ ఎమ్మెల్యే లు టిడిపి తరవున బాలయ్య కు అండగా ఉన్నారు. ఇక ఇప్పుడు కూడా వారి అండదండలతో బాలకృష్ణ గెలువు ఖాయమని అంటున్నారు. ఇక్కడ వైసీపీ లో వర్గ విభేదాలు ఎక్కువగా ఉన్నాయని..ఒకే పార్టీ లో నలుగురు గ్రూవులుగా విడిపోయి..రాజకీయాలు చేస్తున్నారని..ప్రజలు వీరిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మే ప్రసక్తి లేదని చెవుతున్నారు.

కానీ ఈసారి ఎన్ని కల సమరం ఏ రేంజ్ లో ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. గత ఎన్నికల్లో ఘోరఓటమి చవిచూసిన టీడీపీ..ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలని చూస్తుంది. దానికి తగ్గట్లే జనసేన తో పొత్తు పెట్టుకొని బరిలోకి దిగబోతుంది. అంతే కాకుండా జగన్ ను గట్టిగా ఢీ కొట్టేందుకు పక్క ప్రణాళికలతో టీడీపీ ముందుకు వెళ్తుంది. ముఖ్యంగా అభ్యర్థుల విషయంలో ఎక్కడ తగ్గడం లేదు. గెలుపే ధ్యేయంగా అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. అదే విధంగా కొంతమంది త్యాగాలు చేయకతప్పదని చెవుతుంది. ఈ క్రమంలో ఈసారి హిందూపురం ఎమ్మెల్యే టికెట్ కు బాలకృష్ణ కు కాకుండా మరొకరికి ఇవ్వాలని .ఇదే క్రమంలో బాలకృష్ణ ను పార్లమెంట్ బరిలో దింపాలని చూస్తున్నట్లు తెలుస్తుంది.

హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం అంటే టీడీపీకి కంచుకోట. అలాంటి కంచుకోట.. 2019 ఎన్నికల్లో కొత్తగా కుల సమీకరణలతో వైసీపీ బద్దలు కొట్టింది. ఈ నియోజకవర్గం పరిధిలో కురుబ సామాజిక వర్గం ఎక్కువ అందుకే.. అదే సామాజిక వర్గానికి చెందిన గోరంట్ల మాధవ్ని బరిలో దింపి సక్సెస్ అయింది. ఈ ప్రభావం మిగిలిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలపై కూడా పడింది. ఇప్పుడు అదే క్యాస్ట్ ఈక్వేషన్ని మరో కోణంలో ఆలోచించి ఈసారి కొత్త అభ్యర్థిని తెర మీదికి తీసుకువచ్చారు జగన్. ఇక్కడ కురుబలతో పాటు బోయ సామాజిక వర్గం కూడా ఎక్కువగా ఉండడం తోఈసారి బోయలకు ఛాన్స్ ఇవ్వాలన్న ఉద్దేశంతో శాంతమ్మ ను లైన్లోకి తీసుకొచ్చారు. గతంలో బీజేపీ ఎంపీగా పనిచేసిన ఈమెఇప్పుడు వైసీపీ లో చేరి హిందూపురం ఎంపీ బరిలో నిల్చుబోతుంది. టీడీపీ కూడా మొదట కురుబ సామాజిక వర్గానికే ఎంపీ టిక్కెట్ ఇవ్వాలని అనుకున్నా.. వైసీపీ వ్యూహం మార్చుకోవడం తో..ఇప్పుడు టీడీపీ కూడా బాలయ్యని బరిలో దింపితే ఆయన ఇమేజ్ ముందు ఈ క్యాస్ట్ ఈక్వేషన్స్ పెద్దగా పనిచేయవని ఆలోచిస్తుంది. హిందూపురం పార్లమెంటు పరిధిలో టిడిపి బలంగా ఉండటం, బాలకృష్ణ ఫ్యాన్ ఫాలోయింగ్ ఇలా రెండు కలిసి వస్తాయని టీడీపీ భావిస్తుంది. అందుకే ఈసారి బాలయ్య ను పార్లమెంట్ లో దింపాలని చూస్తుంది. దీనిపై త్వరలోనే ఓ ప్రకటన రానుందని వినికిడి. మరేం జరగనుందో చూడాలి

# అలస్యం అయినా న్యాయం/ధర్మం/సత్యం గెలిచింది

- సుప్రీం తీర్పు అనూహ్యం, అద్భుతం
- రాజ్యంగం విలువను మరోసారి పెంచిన సుప్రీం
- అత్యాచారాల హంతక ముద్దాయిల విడుదల ఎందుకో?
- రాష్ట్ర ప్రభుత్వం లేని అధికారాన్ని ఆపాధించుకొందని ధర్మాసనం వ్యాఖ్యలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గుపడాలి



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్,
9849328496

బాల్కిస్ బానో కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా సిగ్గుతో తల వంచుకొని జాతికి క్షమాపణ కోరాలి.మొత్తం మంత్రివర్గం చెంపలేసుకొని రాజీనామా చేయాలి.

భారత సుప్రీంకోర్టు ఈ కేసుపై ఇచ్చిన తీర్పు డా.బీ.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యంగం విలువను మరోసారి పెంచింది.చట్టాన్ని,ధర్మాన్ని కాపాడింది.

ఈ కేసులో హంతక రేపిస్టులలైన 11 మంది నీచులను విడుదల కు తోడ్పడిన గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టి,ఉతికి ఆరేసింది. ఆ రాష్ట్రం మంజూరు చేసిన క్షమాభిక్షను రద్దుచేసి ఆ11మంది ముష్కరులను రెండు వారాలలోగా జైలు అధికారుల ముందు లొంగిపోవాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలిచ్చింది.ఈ తీర్పుతో గుజారాత్ సర్కార్ కు మరోసారి తలవొంపులకు గురైంది. ఈ సుప్రీం కోర్టు తీర్పుకు నిజమైన దేశభక్తులు,ప్రజాస్వామిక వాదులు తమ హర్షాన్ని ముక్తకంఠంతో వ్యక్తం చేస్తున్నారు.న్యాయమూర్తులైన జస్టిస్ నాగరత్నమ్మ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ల సుప్రీంకోర్టు బెంచ్, 2002 నాటి గుజరాత్ లో జరిపిన అత్యాచారాల హంతక ముద్దాయిలకు శిక్షాకాలంలో రెమిషన్ ఇవ్వవచ్చుననే నిర్ణయంతో సిఫార్సు చేసిన గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ చర్యను భారత సుప్రీం కోర్టు తప్పు పట్టింది.

ఆ సిఫార్సుని ఆధారం చేసుకుని సుప్రీంకోర్టు బెంచ్ యావత్ జీవకారాగార శిక్ష అనుభవిస్తున్న వారిని 2022 ఆగస్టు 15న విడుదల చేసిన సంగతి తెలిసిందే. అసలు అలాంటి రెమిషన్ యధాలాపవు తీర్పు ఇచ్చే కనీస అర్హత గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి లేనే లేదు అని సుప్రీంకోర్టు బల్లగుద్ది స్పష్టం చేసింది.

2002లో గోద్రా రైలులో సంభవించిన మారణకాండను వంక పెట్టుకొని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఏలుతున్న గుజరాత్ లో,సర్వమానవాళి సిగ్గుపడేలా ఒక అమాయకవు ముస్లిం గృహిణిపై,ఇతర వందలాది ముస్లీం ప్రజానీకంపై ఈ దుష్కర పాపిష్టి మతోన్మాధ మూకలు ఘోరమైన హత్యాకాండ జరిపారు.ముస్లీం మహిళలపై ధారుణంగా రోజుల తరబడి అత్యాచారాలు చేసారు. అలాంటి బీజేపీ నరహంతకుల దాడుల నుండి తప్పించుకోవటానికి 2002 మార్చి మూడవ తేదీన అహ్మదాబాద్ కుదగ్గరలోని 'రంధిక్ పూర్ 'అనే గ్రామం విడిచి పోతున్న వారిలో ఐదు నెలల గర్భవతిగా ఉన్న బిల్కిస్ బానో అనే 21 ఏళ్ల ముస్లీం మహిళపై ఈ నరరూప రాక్షసులు అత్యంత హీనంగా సామూహిక అత్యాచారం చేసారు. అభంశుభం తెలియని ఆమె మూడేళ్ల పసి బాలికతో సహా 7గురు కుటుంబ సభ్యులను అత్యంత పాశవికంగా హత్య గావించారు. అప్పటి నుండి ఆ కేసు అనేక మలువులు తిరిగింది. సి.బి.ఐ ప్రత్యేక కోర్టులో విచారణ చేశారు. గుజరాత్ రాష్ట్రంలో విచారణ జరపటానికి వీలులేదని మహారాష్ట్రలో విచారణనను బదిలీ చేసింది.బొంబాయి ట్రయల్ కోర్టు 2008లో ఈ11 మంది నరహంతక రేపిస్టులకు ఉరి తీయమని ఆదేశించ కుండా కేవలం యావజ్జీవ కారాగార శిక్షను మాత్రమే విధించింది.(ఒకరకంగా ఇది కూడాబాధితులకు అన్యాయమే) 2017లో బొంబాయి హైకోర్టు వారి శిక్షను ఖరారు చేసింది.2019లో సుప్రీంకోర్టు బిల్ కిస్ బానోకు 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించమని కూడా గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.(కానీ వారు ఒక్క రూపాయి కూడా చెల్లించ లేదు.)కొన్ని కోర్టు సవరణలను అడ్డం పెట్టుకుని గుజరాత్ బీజేపీ ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలన్న సాకుతో ఇంత తీవ్రమైన నేరస్తులకు 14 ఏళ్ల శిక్షకాలం తరువాత వారికి రెమిషన్ ఇచ్చింది విడుదల చేసింది. (జైలులో కూడా పూర్తికాలం శిక్ష అనుభవించ లేదు.ఎక్కువ కాలం పెరోల్ పై జైలు బైటే ఉన్నారు.)ఈ సుప్రీం కోర్ట్ తీర్పులో వాస్తవాలను దాచి,మోసపూరిత మార్గాల ద్వారా దోషి ఆ ఆదేశాలు పొందారని వ్యాఖ్యానించింది. నిందుతులకు ఉపశమనం మంజూరు చేసేటప్పుడు ఏకరూపత ప్రమాణాలను కూడా పాటించలేదు అని పేర్కొంది. వాస్తవానికి మహారాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఈ రెమిషన్ కు సిఫారసు చేసే అధికారం ఉంటుంది. కానీ, ఆ హక్కును అడ్డం పెట్టుకొని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం తనకు లేని అధికారాన్ని ఆపాధించుకొని రెమిషన్ కు సిఫారసు చేసింది. ఆ విధంగాఅత్యంత క్రూర నేరానికి పాల్పడిన 11మంది హంతక, రేపిస్టలకు 75 ఏళ్ల స్వాతంత్ర అమృతకాలం అని పేరుపొందిన 2022 ఆగస్టు 15న విడుదల అయ్యే అవకాశం దొడ్డిదారిలో లభించింది.ఈ దుష్టులను గుజరాత్ రాష్ట్ర బిజెపి నాయకులు పూల దండలతో అభినందనలతో స్వాగత సత్కారాలు నిర్వహించారు.దేశ భక్తులకు చేసినట్లు విజయోత్సవాలు జరిపారు.దేశం దేశమంతా సిగ్గుపడేట్లు చేసిన ఈ సంఘటనను ప్రశ్నిస్తూ బాధితురాలైన బిల్ కీస్ బానో తిరిగి సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేశారు.ఈ అన్యాయవు తీర్పును వ్యతిరేకిస్తూ సిపిఐఎం కు చెందిన మాజీ పార్లమెంటు సభ్యురాలు, ఆజాద్ హింద్ ఫౌజ్ లో పనిచేసిన కెప్టెన్ లక్ష్మీ కుమార్తె,అయిన సుభాషిణి అలీ , లక్నో విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రూప్ రేఖ వర్మ, అలాగే జర్నలిస్ట్ రేవతి లాల్ ఇంకా ఇటీవల పార్లమెంటు నుండి బహిష్కృతురాలైన మహువ మొయిత్ర లాంటివారు కూడా ఈ కేసులో ప్రజా ప్రయోజనాల వాజ్యాన్ని వేశారు.

ఈరోజు తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు, తనకు లేని అధికారాలతో ఈ నేరస్తులకు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం రెమిషన్ వచ్చేట్లు చేయటాన్ని తప్పు పట్టిన దృష్ట్యా,తక్షణమే గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ నేరస్తుల పట్ల పక్షపాతం తో నిసిగ్గుగా వ్యవహరించినందుకు,నేరస్తులతో రాష్ట్రప్రభుత్వం కుమ్మక్కుయినందుకు బాధ్యత వహించి మంత్రివర్గం మొత్తంగా రాజీనామా చేయాలని ప్రజాస్వామిక వాదులందరూ కోరుతున్నారు.

# రాజకీయాల్లో యువతకు నిరుత్సాహం

- ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నిర్వీర్య మవుతున్న యువత
- విద్యార్థి స్థాయి నుండి రాజకీయాల పట్ల ప్రోత్సాహం కావాలి
- యువత రాజకీయాలతో దేశ భవిష్యత్తు మార్గదర్శకం
- టెక్నాలజీ మాటున కొందరు ప్రోత్సాహకాలు లేకపోవడంతో మరికొందరు
- నిరాశ నిస్పృహల మధ్య మరెందరో దారి తప్పుతున్న యువత
- మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు రూపొందించకపోవడంతో పెడదోవ పడుతున్న యువత

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181

రాజకీయాల్లో యువతకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో దేశంలో యువనాయకత్వం లోపిస్తోంది. గతంలో పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించే విధంగా మార్గదర్శకం చేసేవారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో బట్టి చదువుల కు పరిమితం కావడంతో విద్యార్థి స్థాయి నుండి నాయకత్వ లక్షణాలు రావడం లేదు దీంతో యువత రాజకీయాల్లో రాలేక వెనుకబడుతుంది. రాజకీయాలంటే కేవలం వారసత్వమే మాత్రమన్న విధంగా కొనసాగడంతో దేశవ్యాప్తంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చే యువనాయకత్వం లోపిస్తోంది. ప్రభుత్వాలు యువతకు దశ – దిశ చూడకపోవడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ప్రపంచంలోనే అధికంగా జనాభా ఉన్న భారతదేశంలో ప్రభుత్వాల నిర్లక్ష్యాలతో యువత పరిస్థితి నిర్వీర్యంగా మారింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. చిరుప్రాయంలోనే సామాజిక స్పృహను పెంచే విద్యావ్యవస్థ లేకపోవడం తో వారు యువత తొలినాళ్లలోనే ఇతర అలవాట్లకు మారుతున్నారు. ఇనుప కండరాలు ముక్కు నరాలు గల యువత ఈ దేశానికి అవసరమని వివేకానందుడు అన్న మాటలు నేడు భారతదేశంలో యువతకు ఆమెడంత దూరంలో ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యువత ఉన్న దేశంగా భారత్ కు గుర్తి వు రావడం కలిసి వచ్చిన అవకాశం కాగా 35 సంవత్సరాల లోవు వారు 65 శాతం ఉన్నట్లు గణాంకాలు చెబుతుంటే 18 నుండి 35 ఏళ్ల వయసున్న వారి జనాభా 60 కోట్లకు పైగా ఉండడం పాలకులు యువతపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నది. కాలం చెల్లిన విద్యా విధానాలు, మారుతున్న సాంకేతిక నైపుణ్యాలు, పరిజ్ఞానానికి భిన్నమైనటువంటి మూస విధానాల కారణంగా విద్యారంగం, నైపుణ్యం, శిక్షణ, ఉద్యోగ ఉపాధి అవకాశాల మధ్యన విపరీతమైన గ్యాప్ ఏర్పడుతున్నది. ఇక పాఠశాల విద్య ముగించుకొని ఎటూ దారి లేక చదువుకునే అవకాశాలు కానరాక ఏదో ఒక మార్గాన్ని వెతుకుని చాలీచాలని వేతనాలతో ఆదాయ మార్గాలతో బ్రతుకుతున్న వారి సంఖ్యకు లెక్కేలేదు. ఈ గణాకాలను,యువశక్తినీ సమన్వయపరిచి తగిన వసతులను సౌకర్యాలను విధానాలను రూపకల్పన చేయవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రపంచవ్యాప్తంగా యువత నైపుణ్య స్థాయిని అంచనా వేయడానికి గాను సింగపూర్ లోని హ్యూమన్ క్యాపిటల్ లీడర్షిప్ ఇన్స్టిట్యూట్ మరికొన్ని ఇతర సంస్థలు కలిసి ప్రతి సంవత్సరం విశ్వ సామర్థ్య స్పర్ధ సూచినీ ప్రకటిస్తుంటాయని విద్య, నైపుణ్య శిక్షణ, అందుబాటులో ఉన్న అవకాశాలు, ప్రభుత్వాల చొరవ, యువత ఆసక్తి వంటి అంశాల ఆధారంగా దీనిని రూపొందిస్తారని తెలిసింది.

ఇటీవల వెలువరించిన 2023వ సూచీలో ప్రపంచంలోని 134 దేశాలకు గాను భారత్ వెనుకబడి ఉండడం దురదృష్టం. అంటే నైపుణ్య శిక్షణ సాంకేతిక రంగాలలో భారత్ ఎంత వెనుకబడి ఉందో అర్థం చేసుకోవచ్చు .కానీ దానికి భిన్నంగా ప్రభుత్వం భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రతిభ ఉపాధి కర్మగారం అని ప్రకటించుకోవడం ఊకదంపుడు ఉపన్యాసాలు అని తేలిపోతున్నది. ప్రస్తుతం దేశంలో యువత అనేక రుగ్మతలతో తల్లడిల్లుతున్న కనీస ఆరోగ్య రక్షణ లేని యువతను చూస్తున్నామంటే పాలకుల యొక్క వికృత చేష్టలు ఎంత దయనీయస్థితిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు .

కేంద్రం ప్రకటించి అమలు చేస్తున్న(ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన) పిఎంకెవివై పథకం కింద ఎంపికైన వారు అత్యధిక సంఖ్యలో దర్జీ, సఫాయి, కర్మచారి వంటి కోర్సులను ఎంపిక చేసుకున్నారని కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రకటించినప్పుడు యువత ఏ స్థాయిలో ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. లక్ష్యాలను ఆదర్శాలను యువత ముందు పెట్టి ఆదర్శవంతమైన పరిపాలనను ప్రభుత్వాలు అందించగలిగినప్పుడు శాస్త్ర సాంకేతిక రంగాలలోని నిపుణులు మేధావులు సామాజికవేత్తల యొక్క ఉమ్మడి కృషి మధ్యన యువతకు సరైన శిక్షణ ఇప్పించినప్పుడు మాత్రమే రాబోయే



సవాళ్లను తట్టుకునే విధంగా ఉపాధి అవకాశాలను సాన పట్టి యువతను నిలబెట్టే అవకాశం ఉన్నది.

ప్రభుత్వము, పరిశ్రమలు ,విద్యాసంస్థలు, పౌర సమాజ ప్రతినిధులు, మేధావులు, సామాజికవేత్తలతో కలిసి ఒక బృందం శ్రామిక శక్తిలో నైపుణ్యాల కొరత ఉపాధి ఉద్యోగ అవకాశాలలోని సమస్యలు వైఫల్యాలకు గల కారణాలను అన్వేషించి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తారని 2018లోనే ఈ టాస్క్ ఫోర్సును ప్రభుత్వం ప్రకటించినట్లుగా తెలుస్తూ ఉంటే ఆ పథకం ఏ మేరకు ముందుకు వెళ్ళిందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. యువతను ప్రోత్సహించడానికి భిన్న రంగాల నిపుణులతో కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రాల యొక్క సహకారంతో కేంద్రం రాష్ట్ర జిల్లా జాతీయస్థాయిలో ఇలాంటి కమిటీలను వేయాల్సిన అవసరం ఉంది.

వాటి సలహా మేరకు చదువులను సంస్కరించి, విద్యాలయాల నైపుణ్యాలను మెరుగుపరిచి, ఉపాధ్యాయుల యొక్క ఆధునిక పరిజ్ఞానానికి పదును పెట్టి, నూతన విలువలతో కూడినటువంటి జవసత్వాలు గల యువతను తయారు చేయగలిగితే ప్రభుత్వ విధానంలో నిజాయితీ గనుక ఉంటే యువత తమ శక్తి యుక్తులను ప్రదర్శించడానికి ఎప్పుడూ వెనకాడే ప్రసక్తే లేదు.

అసాంఘిక పరిస్థితులు, సామాజిక రుగ్మతలు, మద్యము మత్తు లాంటి ఇతర దయనీయ పరిస్థితులను దేశం నుండి తరిమి కొట్టిన నాడు యువత దేశ పరిపాలనలో భాగస్వామి కావడమే కాకుండా ఆధునిక, ఆరోగ్య, ఆనందదాయక, అభివృద్ధితో కూడిన భారతాన్ని ప్రపంచ వేదిక మీద నిలబెట్టే అవకాశం ఉంటుంది. యువశక్తిని దేశ జనాభాలో ఒక భాగంగానే చూడకుండా జాతి సంపదగా భావి సవాళ్లకు ప్రతినిధిగా పాలకులు చూసినప్పుడు మాత్రమే దేశ ప్రయోజనాలు యువత అవకాశాలు, వారి నైపుణ్య శక్తిని సృజనాత్మకతను గుర్తించి తగిన ప్రత్యేక పథకాలు రూపొందించి యువతకు తగిన గుర్తింపు లభించినట్లు అవుతుంది. ప్రధానంగా యువత దారి తప్పడానికి పబ్బులు, క్లబ్బులు, మద్యం, ధూమపానం, ఈవెంట్లు, అశ్లీల శృతి మించి పోతున్న ప్రదర్శనల కారణంగా కూడా యువశక్తి తాత్కాలిక ప్రలోభాలకు క్షణిక ఆవేశాలకు లోనై తమ నిండు జీవితాలను సైతం దుర్భరం చేసుకోవాల్సిన పరిస్థితులు వెలుగు చూస్తున్నాయి.

ఇక్కడ యువతది ఎంత బాధ్యతనో అంతకుమించిన సామాజిక కర్తవ్యం పాలకులు విస్మరిస్తున్న కారణంగా అత్యంత విలువైన మానవ వనరులు భారతదేశంలో నిష్క్రియాత్మకంగా మిగిలిపోతున్నాయి. యువశక్తిని ప్రణాళిక బద్ధంగా వినియోగించుకుంటే ఆదాయ మార్గాలు పెరిగి, పేదరికం తగ్గి, సంపద సృష్టించబడి, కుటుంబ ఆదాయాలతో పాటు దేశం కూడా ఆర్థికంగా స్వావలంబ న దిశగా అడుగులు వేస్తుంది. ఇటీవల వెలువరించిన తన నివేదికలో దేశవ్యాప్తంగా ఉన్నత విద్యాభ్యాసం ముగించిన వారిలో ఉద్యోగాలను సంపాదించే సత్తా ఉన్న వారి సంఖ్య 51.25% అని తేల్చడం మన విద్యారంగా శిక్షణ నైపుణ్యాల డొల్లతనాన్ని బయటపెడుతున్నది .

ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నటువంటి ఆటోమొబైల్, టెక్స్టైల్, సరుకు రవాణా వంటి రంగాలలో నైపుణ్యం ఉన్న మానవవనరుల కొరత ఎక్కువగా ఉన్నట్లు అదే స్థాయిలో ఆహార శుద్ధి, ఆరోగ్య సేవలు, నిర్మాణ రంగాలు ఇతర రంగాలు కూడా నైపుణ్యాభివృద్ధి లోటును ఎదుర్కొంటున్నట్లుగా తెలుస్తుంది. శాస్త్ర సాంకేతిక రంగాలు ఆధునిక పరిశోధనల విషయాలలో శిక్షణ పొందిన వారి సంఖ్య తక్కువగా ఉండడం ఉద్యోగాలు ఎక్కువగా ఉన్న కారణంగా కూడా ఈ అంతరం ఏర్పడుతున్నది. కాలం చెల్లినటువంటి దేశ అవసరాలను పట్టించుకోని మొక్కుబడి చదువులు కూడా యువతను పక్కదారి పట్టిస్తున్నాయని అనేకమంది మేధావులు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

డిమాండ్ ఉన్న మేరకు సరఫరా ఎంత ముఖ్యమో డిమాండ్ ఉన్నటువంటి రంగాలను భర్తీ చేయడానికి యువతకు నైపుణ్య శిక్షణ బాధ్యత కూడా అంతే ముఖ్యం. ఆ కృషి ప్రభుత్వాల పరంగా కొరవడిన కారణంగా ఈ దుస్థితి దాపురించిందని చెప్పక తప్పదు. దేశంలో గిరాకీ ఉన్న రంగాల వారీగా అవసరాలు అవకాశాలను గుర్తించి మానవ వనరుల గిరాకీని సర్దుబాటు చేసే క్రమంలో పూర్తిగా శాస్త్రీయ స్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో యువత రాజకీయాల్లో రాణించాలంటే అన్ని రాజకీయ పార్టీలు విద్యార్థి స్థాయి నుండి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# జిన్‌పింగ్‌తో మాల్దీవుల అధ్యక్షుడి భేటీ

బీజింగ్: భారత ప్రధాని మోదీపై, లక్షద్వీప్పై మాల్దీవుల మంత్రులు, ఎంపీలు చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల వేళ చైనాలో పర్యటిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు. దేశాధినేత జిన్పింగ్‌తో భేటీ అయ్యారు.ఐదు రోజుల పర్యటన నిమిత్తం ముయిజ్జు చైనాకు వెళ్లిన విషయం తెలిసిందే. గత రెండు రోజులుగా ఫుజియాన్ నగరంలో పర్యటించిన ఆయన.. మంగళవారం రాత్రి బీజింగ్ చేరుకున్నారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని పీపుల్స్ గ్రేట్ హాల్కు చేరుకున్న మాల్దీవుల అధ్యక్షుడికి జిన్పింగ్ స్వాగతం పలికారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.అనంతరం వీరిద్దరూ ద్వైపాక్షికంగా భేటీ అయినట్లు చైనా అధికారిక మీడియా తెలిపింది. వీరి చర్చల వివరాలను మాత్రం వెల్లడించలేదు. పర్యటనలో భాగంగా ముయిజ్జు.. చైనా ప్రధాని లి కియాంగ్, ఇతర సీనియర్ అధికారులతో చర్చలు జరపనున్నారు.భారత్‌తో దౌత్యవిభేదాల వేళ.. ఈ దేశాధినేతలు భేటీ కావడం చర్చనీయాంశమైంది. ముయిజ్జుకు చైనాకు అనుకూలుడనే పేరుంది. ఈ క్రమంలోనే ఆయన మాట్లాడుతూ.. డ్రాగన్ను తమ సన్నిహిత మిత్రదేశాల్లో, అభివృద్ధి భాగస్వాముల్లో ఒకటిగా పేర్కొన్నారు. తమ దేశానికి మరింత మంది పర్యాటకులను పంపించాలని చైనాకు విజ్ఞప్తి చేశారు. మాల్దీవుల మంత్రుల వ్యాఖ్యల నేపథ్యంలో ఆ దేశానికి వెళ్లే భారతీయుల సంఖ్య తగ్గుముఖం పట్టే అవకాశం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల నడుమ చైనాలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.





# అత్యంత విజయవంతమైన ప్రధాని
# మన మోడీయే

● గుజరాత్ సమ్మిట్‌లో రిలయన్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ప్రశంసలు
● రాష్టానికి భారీ ఎత్తున పెట్టుబడులు పెడుతున్నట్టు ప్రకటన
● ప్రపంచమంతా మోదీ హైతో ముమ్కిన్ హై అనే నినాదం మారుమ్రోగుతోంది

గాంధీనగర్: నరేంద్ర మోదీ భారతదేశ చరిత్రలో అత్యంత విజయవంతమైన ప్రధాని అని రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ కొనియాడారు. ఈ తరంలో ప్రపంచంలోనే గొప్ప నాయకుడని ప్రశంసించారు. గాంధీనగర్లో జరుగుతున్న వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్ లో ప్రధాని సమక్షంలో బుధవారం ఈ వ్యాఖ్యలు చేశారు. రెండు దశాబ్దాల క్రితం మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ఇన్వెస్టర్ సమ్మిట్‌గా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.మన ప్రియతమ నేత నరేంద్ర మోదీ ప్రపంచంలో గొప్ప నాయకుడిగా అవతరించారు. దేశ చరిత్రలో ఆయన అత్యంత విజయవంతమైన ప్రధాని. ఆయన మాట్లాడితే యావత్ ప్రపంచం వినడమే కాదు.. ప్రశంసల వర్షం కురిపిస్తుంది. విదేశాల్లో ఉన్న నా మిత్రులు మోదీ హై తో ముమ్కిన్ హై అనే నినాదానికి అర్థమేంటని అడుగుతున్నారు. దానికి నేను సమాధానమిస్తూ.. భారత ప్రధాని తన పట్టుదల, సంకల్పంతో అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారని చెబుతున్నాను. దానితో వారూ ఏకీభవిస్తున్నారు. విదేశీయులు నూతన ఇండియా అంటే నూతన గుజరాత్నే ఊహించుకుంటున్నారు. ఇది కేవలం మోదీ వల్లే సాధ్యమైంది. రాబోయే తరాలు ఆయనకు రుణపడి ఉంటాయి అంటూ ప్రధానిపై అంబానీ ప్రశంసల వర్షం కురిపించారు.గుజరాత్లోని హజీరాలో దేశంలోనే తొలి ప్రపంచ స్థాయి కార్బన్ ఫైబర్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తామని అంబానీ ప్రకటించారు. జామ్నగర్లో 500 ఎకరాల్లో ధీరూభాయ్ అంబానీ గ్రీన్ ఎనర్జీ గిగా కాంప్లెక్స్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దీంతో హరిత ఇంధన ఉత్పత్తిలో అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. గుజరాత్ హరిత ఉత్పత్తుల ఎగుమతి కేంద్రంగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కాంప్లెక్స్ 2024 ద్వితీయార్థంలో ప్రారంభమవుతుందని వెల్లడించారు.రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎప్పటికీ గుజరాత్దేనని ముకేశ్ అంబానీ అన్నారు.

పదేళ్లలో దేశవ్యాప్తంగా 12 లక్షల కోట్ల పెట్టుబడులతో ప్రపంచస్థాయి ప్రాజెక్టులను నిర్మించామని తెలిపారు. దీంట్లో మూడో వంతు గుజరాత్లోనే వెచ్చించినట్లు వెల్లడించారు. 2047 నాటికి భారత్ 35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అన్నారు. దీన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని వ్యాఖ్యానించారు.

ఒక్క గుజరాత్ రాష్ట్రమే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని అంచనా వేశారు.గుజరాత్కు పెట్టుబడుల వెల్లువ..వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్లో ) భాగంగా అనేక కంపెనీలు ఆ రాష్ట్రంలో తమ పెట్టుబడుల ప్రణాళికలను ప్రకటించాయి. అదానీ గ్రూప్ వచ్చే ఐదేళ్లలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు ప్రకటించింది.గుజరాత్లో అదానీ గ్రూప్ రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు మారుతీ సుజుకీ ఇండియా గుజరాత్లో రెండో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అందుకోసం రూ.35 వేల కోట్లు వెచ్చిస్తామని తెలిపింది. 2030– 31 నాటికి వార్షిక తయారీ సామర్థ్యాన్ని 40 లక్షల యూనిట్లకు పెంచుతామని వెల్లడించింది.అంతర్జాతీయ స్థాయి టెక్ సంస్థ ఎన్వీడియా.. గుజరాత్లోని గిఫ్ట్ సిటీలో మార్చి ముగిసే నాటికి కృత్రిమ మేధ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపింది.హజీరాలో ప్రపంచంలోనే అతిపెద్ద సమగ్ర స్టీల్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మి మిత్తల్ ప్రకటించారు.గుజరాత్లో కంటైనర్ టెర్మినల్స్ను నిర్మిస్తామని గ్లోబల్ లాజిస్టిక్స్ సంస్థ డీపీ వరల్డ్ తెలిపింది.ధొలేరాలో సెమీకండక్టర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ప్రకటించారు.ఫిన్టెక్ కంపెనీ పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్.. గిఫ్ట్ సిటీలో రూ.100 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది.

# ఎర్రసముద్రంలో హౌతీల దాడులు

● తిప్పికొట్టిన సంకీర్ణ బలగాలు ● ఐరాస భద్రతా మండలిలో హౌతీలపై తీర్మానం ప్రవేశపెట్టేందుకు అమెరికా ఏర్పాట్లు



న్యూఢిల్లీ: ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటు దారులు మరోసారి రెచ్చిపోయారు. యెమెన్ భూభాగం నుంచి వారు సముద్రంలోని అంతర్జాతీయ నౌకా మార్గం దిశగా 20కి పైగా క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించారు. వీటిని అమెరికాకు చెందిన యూఎస్ఎస్ ఐసన్ హోవర్, బ్రిటన్కు చెందిన హెచ్ఎంఎస్ డైమండ్ యుద్ధ నౌకలు కూల్చేశాయి. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా ధ్రువీకరించింది. ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లినట్లు వెల్లడించలేదు. నవంబర్ 19 నుంచి హౌతీలు చేసిన 26వ దాడి ఇది. ప్రాణ నష్టానికి , ప్రపంచ వాణిజ్యం దెబ్బతినడానికి హౌతీ రెబల్స్ బాధ్యత వహించాల్సి ఉంటుందని అమెరికా మరో 13 దేశాలు హెచ్చరించాయి. ఎర్ర సముద్రంలో హౌతీ తక్షణమే దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ ఐరాస భద్రతా మండలిలో తీర్మానం ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీంతోపాటు హైజాక్ చేసిన ది గెలాక్సీ లీడర్ నౌకను కూడా వెంటనే విడిచిపెట్టాలని డిమాండ్ వినిపిస్తోంది. ఇక సూయజ్ కాలువ మార్గంలో వచ్చే నౌకల ట్రాఫిక్ కూడా డిసెంబర్లో 44శాతం తగ్గింది. హౌతీ దాడుల నేపథ్యంలో భారత నౌకాదళం కూడా ఇక్కడ రక్షణ ఏర్పాట్లపై దృష్టిపెట్టింది. ఒక్క భారత్ ఎగుమతులే 30 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని అంచనావేస్తున్నారు. ఈ మార్గంలో కంటైనర్ నౌకల ధరలు కూడా పెరిగాయి. ఫలితంగా భారత ఎగుమతులు 6.7శాతం తగ్గవచ్చని రిసెర్చి అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ అనే సంస్థ పేర్కొంది.

# కార్‌కు జోడో యాత్ర స్టిక్కర్ అంటించుకున్న సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ అధినేత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన రాహుల్ జోడో యాత్ర స్టికర్ ను స్వయంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన కారుకు అంటించుకున్నారు. జనవరి 14 న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర న్యాయ్ యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో తన సొంత వాహనానికి భారత్ జోడో నయి యాత్ర స్టిక్కర్ ను అంటించి మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తానే రాహుల్జోడు యాత్ర స్టిక్కర్ అంటించుకోవడం పట్ల అధిష్టానం పై గౌరవం చూపి మరొకసారి తన నిజాయితీ నిరూపించుకున్నారు.

# రామమందిరం పొలిటికల్ ప్రాజెక్టు మేం హాజరు కాబోం అని ప్రకటించిన కాంగ్రెస్

ఆహ్వానాలను సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తిరస్కరణ



న్యూఢిల్లీ... ఉత్తర్ ప్రదేశ్ లోని అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి తాము హాజరు కాబోమని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఇప్పటికే తమకు అందిన ఆహ్వానాన్ని తిరస్కరించింది. రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానాన్ని తాము గౌరవపూర్వకంగా తిరస్కరిస్తున్నట్లుగా ఓ ప్రకటన కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. జనవరి 22న జరిగే ఈ కార్యక్రమానికి సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే సహా కాంగ్రెస్ నేతలెవరూ అయోధ్య వెళ్లడం లేదని వెల్లడించింది. రామమందిర కార్యక్రమాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ల కార్యక్రమంగా కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. అయితే, దీనిపై బీజేపీ కూడా ఘాటుగా స్పందించింది.నిజానికి అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవానికి గత నెలలో కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, లోక్సభలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు అధీర్ రంజన్ చౌదరిలకు ఆహ్వానం అందింది. అయితే, ఆర్ఎస్ఎస్, బీజేపీలు అయోధ్య ఆలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా మార్చాయని కాంగ్రెస్ ఆరోపించింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా అధీర్ రంజన్ చౌదరి రామ మందిర ఆహ్వానాన్ని తిరస్కరించారు.

**జనవరి 22న ప్రారంభం :** భారతదేశంలోని హిందువులంతా దశాబ్దాలుగా అయోధ్యలో రామమందిర నిర్మాణం, అందులో రాములవారి ప్రతిష్ఠ గురించి ఎదురుచూస్తూనే ఉన్నారు. మొత్తానికి ఆ కల జనవరి 22న నెరవేరబోతోంది. ఏళ్లుగా రాముడి విగ్రహం అయోధ్యలో ఒక చిన్న గుడారంలో ఉండిపోయింది. ఇప్పుడు కొత్తగా నిర్మించిన అయోధ్య ఆలయంలో విగ్రహం ప్రతిష్ఠించబోతున్నారు. ఈ ఆలయ నిర్మాణం అత్యంత విశిష్టత కలిగినది. దీని నిర్మాణంలో ఇనుము, సిమెంట్ వంటివి ఏవీ ఉపయోగించలేదు. కేవలం రాతితోనే ఈ ఆలయాన్ని నిర్మించారు. రామ మందిర నిర్మాణానికి ప్రత్యేకమైన రాయిని వినియోగించారు. రాళ్లను ప్రత్యేకమైన గాడిలో కత్తిరించి.. జోడించారు. ఇలా జోడించేందుకు కూడా కాంక్రీటు వాడలేదు. రామాలయ నిర్మాణానికి వాడిన గులాబి రంగు రాయి అంతా కూడా రాజస్థాన్ లోని భరత్పూర్ గల బన్సీపహార్ పూర్ నుంచి తెచ్చారు. ఈ గులాబి రాయి జీవిత కాలం చాలా ఎక్కువ. అంతేకాదు ఈ రాయి చాలా దృఢమైంది.అయోధ్య రామాలయం నాగర శైలి పద్ధతిలో నిర్మించారు. ఈ శైలిలో ఇనుమును ఉపయోగించరాదు. ఉత్తర భారత దేశంలోని మూడు నిర్మాణ పద్ధతుల్లో ఇదొక పద్ధతి. ఈ పద్ధతి నిర్మాణాలు వింధ్య, హిమాలయ పర్వత మధ్య ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఖజురహో, సోమనాథ్ ఆలయం, కోనార్క్ సూర్య దేవాలయం ఈ నిర్మాణ శైలిలో నిర్మించిన కట్టడాలే.

# అక్రమాల నిగ్గు తేల్చుడే

● మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు విడ్డూరం ● కంప్యూటర్లు మాయం చేయడంపై విచారణ జరపాలి ● ఈ రేస్‌పై కేటీఆర్ వ్యాఖ్యలు అసంబద్ధం
● టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, అక్రమాలపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు ఇవ్వడం హర్షణీయం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ అన్నారు.సిట్టింగ్ జడ్జి చేత కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విచారణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాయడం స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు . బుధవారం గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ఫలితాల సమయంలో కంప్యూటర్ లు మాయం చేయడం పై విచారణ జరపాలన్నారు.ఈ రేస్ ను రద్దు చేయడం హర్షణీయం.ఈ విషయంలో కేటిఆర్ వెంటనే స్పందించి ఇది తిరోగమన చర్య అనడం ఆశ్చర్యం.ఈ విషయంలో జరిగిన అన్ని అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.కాళేశ్వరం ప్రాజెక్టు మూడో టీఎంసీ విషయంలో సమగ్రమైన విచారణ జరపాలి అని నిరంజన్ అన్నారు.

# విపక్షాల ఎంపీలపై బీజేపీ ఆకర్ష్ మిషన్

● జాయినింగ్ కమిటీ ఏర్పాటు ● 400 గెలవాలనే సంకల్పంతో పావులు కదుపుతున్న బీజేపీ



న్యూఢిల్లీ... త్వరలో జరగనున్న ఎన్నికల్లో దేశంలోని 543 లోక్సభ స్థానాలకుగానూ 400 గెలవాలనే బలమైన సంకల్పంతో బీజేపీ పావులు కదుపుతోంది. ఇందుకోసం వినూత్న రాజకీయ వ్యూహాలను రెడీ చేస్తోంది. ప్రత్యేకించి విపక్ష పార్టీలలోని బలమైన ఎంపీలను ఆకర్షించేందుకు బీజేపీ ప్రణాళికలను సిద్ధం చేస్తోందని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇందుకు అవసరమైన అన్ని రకాల మార్గాలను వాడుకోవాలని కమలదళం యోచిస్తోందని ఆ కథనాల్లో ప్రస్తావించారు. ఎన్నికల వ్యూహరచనపై మంగళవారం ఢిల్లీలో బీజేపీ ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించింది. ఇతర పార్టీల ఎంపీలను బీజేపీలోకి తీసుకొచ్చే మిషన్తో ముడిపడిన కీలక బాధ్యతలను పార్టీ ప్రధాన కార్యదర్శులకు ఈసందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అప్పగించారని తెలిసింది. విపక్ష ఎంపీల చేరికకు సంబంధించిన జాయినింగ్ కమిటీ బాధ్యతలను బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేకు అప్పగించారని సమాచారం. జాయినింగ్ కమిటీ ఇతర పార్టీల నుంచి ప్రభావవంతమైన నాయకులు, సిట్టింగ్ ఎంపీలను బీజేపీలోకి తీసుకురావడానికి గల అవకాశాలను అన్వేషిస్తుంది. నియోజకవర్గంలో నాయకుడి ప్రభావం, ఎన్నికల్లో గెలవగల సామర్థ్యం ఆధారంగా చేరికలపై నిర్ణయం తీసుకుంటుంది అని బీజేపీ వర్గాలు తెలిపాయి.

2019 లోక్సభ ఎన్నికల్లో కోల్పోయిన 160 సీట్లపై బీజేపీ ఈసారి ప్రత్యేక దృష్టి పెట్టింది. 1984లో రాజీవ్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ లోక్సభలో తొలిసారిగా 400కుపైగా సీట్లను సాధించింది. వచ్చే ఎన్నికల్లో ఆ రికార్డును అధిగమించాలనే లక్ష్యంతో బీజేపీ సన్నాహాలు చేస్తోంది.ఇక 2024 లోక్సభ ఎన్నికలకు సంబంధించిన విజన్ డాక్యుమెంట్ను రూపొందించే బాధ్యతను పార్టీ ప్రధాన కార్యదర్శి రాధామోహన్ దాస్ అగర్వాల్కు అప్పగించారు. ఎన్నికల ప్రచారం, ప్రచార సంబంధిత పనులను సునీల్ బన్సల్, ఇతర ప్రధాన కార్యదర్శులు పర్యవేక్షిస్తారు. దుష్యంత్ గౌతమ్ దేశవ్యాప్తంగా బౌద్ధుల సదస్సులను నిర్వహించి, నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న పనుల గురించి వారికి చెబుతారు.

మంగళవారం ఢిల్లీలో జరిగిన బీజేపీ సమావేశంలో పార్టీ చీఫ్ జేపీ నడ్డాతో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శులు, కేంద్రమంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్, అశ్విని వైష్ణవ్, మన్సుఖ్ మాండవ్య పాల్గొన్నారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. మరోవైపు ఇండియా కూటమి సీట్ల పంపకాలపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఢిల్లీ, పంజాబ్లలో సీట్ల సర్దుబాటుపై ఆమ్ ఆద్మీ పార్టీతో చర్చలు జరిపింది. ఇక మహారాష్ట్రలో సీట్ల సర్దుబాటుపై శివసేన, ఎన్సీపీలతో చర్చలు జరిపింది. మహారాష్ట్రలో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చిందని తెలుస్తోంది. ఈ రాష్ట్రంలో సీట్ల పంపకాలపై ఇండియా కూటమి నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే ఛాన్స్ ఉంది.

# సంక్రాంతి తరువాత రైతుబంధు



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రైతుబంధుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం తీపికబురు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొంతమందికి రైతుబంధు సాయం డబ్బు అకౌంట్లలో పడింది. ఇంకొందరికి పడలేదు. దీంతో చాలామంది ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల ఖమ్మం జిల్లా కూసుమంచిలో మీడియాతో మాట్లాడారు. రైతుబంధుపై ఎవరూ కూడా ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. సంక్రాంతి పండుగ అయిపోగానే అర్హులందరికీ రైతుబంధు అందుతుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో కబ్జాల ప్రభుత్వం పోవాలని ప్రజలు కోరుకున్నారని... అందుకే కాంగ్రెస్ను ఆదరించారన్నారు. అర్హులకు మాత్రమే పథకాలు అందించాల్సి ఉందన్నారు. కేసీఆర్ హయాంలో ఎన్నో పథకాలు మాటల వరకే పరిమితమయ్యాయని... రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ప్రజల్లోకి వెళుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల కోసం బాగా కష్టపడుతున్నారని... ఆయన శ్రమ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురం మంత్రులం ఉన్నామని... పాలేరుకు సీతారామ ప్రాజెక్టు జలాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. పది లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడమే తమ లక్ష్యమని చెప్పారు. తనతో పాటు మంత్రి పొంగులేటి దృష్టిలో పాలేరు, ఖమ్మం ఒకటే అన్నారు. ఖమ్మం ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు.

# విద్యుత్ విధానంపై దూకుడు

● త్వరలో కొత్త పాలసీ ● అసెంబ్లీలోనూ, నిపుణులతోనూ విద్యుత్తు విధానంపై విస్తృతంగా చర్చ ● 24 గంటలపాటు నిరంతర విద్యుత్తును అందించాల్సిందే ● గృహజ్యోతి కింద 2వందల యూనిట్లకు ఏర్పాట్లు ● విద్యుత్తు శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుదీర్ఘ సమీక్ష ● నిర్దిష్టమైన విధానం లేకపోవడంపై అసంతృప్తి ● అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం ● గత సర్కారు ఒప్పందాలపై ఆరా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గత ప్రభుత్వ విద్యుత్ విధానాలను తిరగదోడే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దీనికి సంబంధించి దూకుడు ప్రదర్శిస్తున్నది. ఈ నేపథ్యంలోనే బుధవారం జరిగిన అత్యున్నత సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది.విద్యుత్తు రంగ నిపుణులు, వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాసనసభలో చర్చించి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర విద్యుత్తు విధానాన్ని అమలుచేయాల్సిన అవసరముందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి.శ్రీధర్ బాబులతో కలిసి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్తు వినియోగం, 24 గంటలపాటు నిరంతర విద్యుత్తు సరఫరా, విద్యుత్తు సంస్థల ఉత్పత్తి, కొత్తగా ఉత్పత్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల్లో ఇచ్చిన గృహజ్యోతి పథకానికి 200 యూనిట్లను అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, వివిధ విద్యుత్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం, డిస్కమ్ల పనితీరు, ఆర్థిక పరిస్థితిపైనా వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2014 నుంచి ఇప్పటిదాకా విద్యుత్ కంపెనీలకు, విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) మధ్య జరిగిన ఒప్పందాలు, ఆ ఒప్పందాల్లోని అంశాలు, విద్యుత్తుకు చెల్లించిన ధరలు వంటివాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి, పూర్తి వివరాలను అందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్థిక సంవత్సరాల వారీగా జరిగిన ఒప్పందాలను, వాటిలోని అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు.

ఎక్కువ ధర చెల్లించే విధంగా జరిగిన ఒప్పందాలకు కారణాలేమిటో కూడా నివేదించాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందో, ఆ కంపెనీల నుంచే విద్యుత్ కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటిదాకా సరైన విద్యుత్ పాలసీని రూపొందించకపోవడంతో వివిధరకాల ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.

వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యుత్తు విధానాలను అధ్యయనం చేయాలని, ఆ రాష్ట్రాల్లోని విద్యుత్తు పరిస్థితులు, మెరుగైన విధానం ఏ రాష్ట్రంలో ఉందో అధ్యయనం చేసి, నివేదికలను ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని రాష్ట్రాలకంటే మెరుగైన విద్యుత్తు విధానాన్ని తెలంగాణలో అమలుచేయడానికి నిపుణులతో చర్చించి, అసెంబ్లీలోనూ అన్ని రాజకీయపార్టీల ప్రజా ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించి, సరికొత్త విద్యుత్ పాలసీని తీసుకు వస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలలో ఒకటైన గృహజ్యోతి పథకం ద్వారా ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ పరంగా విద్యుత్తు ఉత్పత్తిని పెంచడానికి, మరిన్ని విద్యుత్ సంస్థలను ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ దుర్వినియోగాన్ని అరికట్టాలని, నాణ్యతను పెంచాలని సూచించారు. విద్యుత్తును నిరంతరం సరఫరా చేయడంలో ఎలాంటి అవాంతరాలు రాకుండా పటిష్టంగా, ముందస్తు చర్యలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఫైనాన్స్ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, ట్రాన్స్ కో సిఎండి రిజ్వీ, టిఎస్ఎస్పీడిసిఎల్ సిఎండీ ముషార్రఫ్ ఫారూఖీ, సిఎంఓ అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులపై దాడులకు దిగితే సహించేది లేదు

టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : టీఎస్ఆర్టీసీ ఉద్యోగులపై దాడులకు దిగితే సహించేది లేదని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బుధవారం హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం ఓ బైకర్... ఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్పై దాడి చేసిన ఘటనకు సంబంధించి సజ్జనార్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.'నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తోన్న టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై ఇలా విచక్షణరహితంగా దాడులకు దిగడం సమంజసం కాదు. మహాలక్ష్మి పథకం అమలు తర్వాత సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగింది. అయినా చాలా ఓపిక, సహనంతో వారంతా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇలాంటి ఘటనలు సిబ్బందిలో ఆందోళన కలిగిస్తున్నాయి.సంగారెడ్డి జిల్లా ఆందోల్లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం జరిగిందీ సంఘటన (ఇందుకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు). బైకర్ నిర్లక్ష్యంగా నడపి ప్రమాదానికి కారణమయ్యాడు. అయినా తన తప్పేం లేదన్నట్టు తిరిగి టీఎస్ఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్పై దాడి చేశారు. దుర్భాషలాడుతూ విచక్షణరహితంగా కొట్టారు.ఇలాంటి దాడులను యాజమాన్యం అసలు సహించదు. ఈ ఘటనపై ఆందోల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి... పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆవేశంలో సిబ్బందిపై దాడి చేసి అనవసరంగా ఇబ్బందులకు గురికావొద్దని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది' అని ఆయన పేర్కొన్నారు.



## రామ మందిరం ప్రారంభోత్సవానికి
# హోమ్ మంత్రి వనితకు ఆహ్వానం

కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి పూజిత అక్షింతలను, ఆహ్వాన పత్రికను రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనితకు అంద జేశారు. కొవ్వూరు క్యాంపు కార్యాలయంలో రమణ మూర్తి ఆధ్వ ర్యంలో ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం బృందం ఆమెకు అందించారు. అనంతరం హోంమంత్రికి వేదాశీస్సులు ఇచ్చి శేషవస్త్రంతో సత్కరించారు. తానేటి వనిత భవిష్యత్ లో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అంతా మంచే జరగాలని వేద పండితుల బృందం ఆశీర్వదించింది. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ఈ నెల 22న జరిగే అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం అందడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# జగన్ రెడ్డి పాలనలో ధరాఘాతం

## 5 ఏళ్లలో ఉత్తరాంధ్రకు ఏం ఒరగబెట్టారు?

- బూతులు తిట్టిన వారికే వైసీపీలో సీట్లు... ఇదొక రోత రాజకీయం
- ఎన్నికల ముందు జగన్ ముద్దులు.. అధికారంలోకి వచ్చి గుద్దులు
- గంజాయి, అప్పులు, నిరుద్యోగంలో రాష్ట్రాన్ని జగన్ నెం.1 చేశాడు
- బొబ్బిలి రా.. కదలిరా బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



బొబ్బిలి నుంచి ' సూర్య ' ప్రత్యేక ప్రతినిధి : జగన్ రెడ్డి పాలనలో పెరిగిన నిత్యవసర ధరలతో పేదలు సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకునే పరిస్థితి కూడా లేదని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో బుధవారం నిర్వహించిన రా..కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. నేడు జనసునామీతో బొబ్బిలి కోట బొబ్బిలి పులిలా గర్జిస్తోంది. ఈ గర్జనకు తాడేపల్లి ప్యాలెస్ పిల్లి వణికిపోతోంది. గతంలో బొబ్బిలి రాజులు ప్రజల కోసం పనిచేశారు..నేడు సైకో స్వార్థంతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు. 5 కోట్ల ప్రజల భవిష్యత్తు కోసమే రా...కదలిరా అని పిలువునిచ్చా. రోడ్లు కూడా సరిగా లేని సమయంలో ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని రాష్ట్రాన్ని అభివృద్ధిచేశాం. టెలికమ్యూనికేషన్ కు నాంది పలికాం. ఐటీ అభివృద్ధికి బాటలు వేశా. యువతకు అవకాశాలు కల్పిస్తే ప్రపంచాన్ని జయించే శక్తిగా ఎదుగుతారు. హైదారాబాద్ లో అడుగడుగునా నా అభివృద్ధి కనిపిస్తుంది. నేను ఐటీ అభివృద్ధి చేయటం వల్లే అనేక దేశాల్లో తెలుగు జాతి స్థిరపడింది. నాకు కష్టం వచ్చినపుడు 80 దేశాల్లో తెలుగు వారు మద్ధతు తెలిపారంటే అది మన సత్తా. 5 ఏళ్లలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాతియుగం వైపుగా నడిపిస్తున్నారు. మీకు రాతి యుగం కావాలో.. స్వర్ణయుగం వైపు నడుస్తారో నిర్ణయించుకోండి. వైసీపీ పాలనలో అడుగడుగునా అన్యాయాలు, దౌర్జన్యాలే. నూతన సంవత్సరంలో స్వర్ణయుగం కోసం సంకల్పం చేశా. తెలుగు వారికి సంక్రాంతి పెద్ద పండుగ. పెరిగిన నిత్యవసర ధరలతో పేదలు పండుగ చేసుకునే పరిస్థితి లేదు. టీడీపీ హయాంలో సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు ఇచ్చాం.

రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు 8 రకాల సరుకులు ఇచ్చాం. అన్న క్యాంటీన్ ద్వారా రూ.5కే పేదలకు మూడు పూటలా అన్నం పెట్టాం. జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లు మూసేసి పేదల పొట్టకొట్టారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభిస్తాం. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్. 1983లోనే రూ.2లకే కిలో బియ్యం, సగం ధరకే చీర, దోవతి, పక్కా ఇళ్ల నిర్మాణం వంటి పథకాలకు శ్రీకారం చుట్టారు. నేను చంద్రన్న భీమా, విదేశీ విద్య, పెళ్లికానుక వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ రెడ్డిగ వాటినీ రద్దు చేశారు.

**పన్నుల పోటు..ధరల పెంపుతో నడ్డి విరుస్తున్న జగన్ :** వైసీపీ అధికారంలోకి వచ్చాక పన్నుల పోటుతో, ధరల పెంపుతో ఈ ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తున్నోంది. ఆర్టీసీ బస్సు ఛార్జీలు, పెట్రోల్, డీజీల్ ధరలు విపరీతంగా పెంచారు. టీడీపీ హయాంలో కరెంట్ చార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంట్ ఇచ్చాం. జగన్ రెడ్డి 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. కానీ సక్రమంగా కరెంట్ ఇవ్వటం లేదు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చాం..నేడు అది కూడా ఇవ్వటం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కరెంట్ చార్జీలు తగ్గిస్తాం. సోలార్ విద్యుత్ ని ప్రోత్సహిస్తాం. విజయనగరం జిల్లాకు 50 వేల సోలార్ పంపు సెట్లు ఇచ్చాం. మద్యం రేట్లు పెంచి నాసికరం మద్యంతో ఆడబిడ్డల మాంగళ్యాలతో ఆడుకుంటున్నారు. రూ.50 ఉన్న క్వార్టర్ బాటిల్ రూ.200 పెంచారు. రూ.150లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి.? ఎన్నికల ముందు జగన్ రెడ్డి మద్యపాన నిషేధం చేస్తానన్నడా లేదా? మద్యపాన నిషేదం చేస్తేనే ఓట్లు దుగుతానని చెప్పాడా లేదా? మరి చేశాడా? మద్య నిషేదం చేయకపోగా 25 ఏళ్లకు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. చెత్తపై పన్ను వేసిన చెత్త మఖ్యమంత్రి జగన్ రెడ్డి. పెట్రోల్, డీజీల్ ధరలు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ నెం1. రైతుల అప్పుల ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ నెం.1. జగన్ ఒక అప్పుల అప్పారావు రూ.13 లక్షల కోట్లు అప్పులు చేశారు. అవి జగన్ మోహన్ రెడ్డి కడతాడా? ఓడిపోతే ఎక్కడికి పారిపోతాడే తెలీదు. అప్పులు మనమే కట్టాలి. గంజాయి, డ్రగ్స్ రవాణాలో కూడా ఏపీనే టాప్. గంజాయి, డ్రగ్స్ కి అలవాటు అయితే మన పిల్లల భవిష్యత్తు ప్రమాదంగా మారుతుంది. జగన్ రెడ్డి గంజాయిపై ఒక్క సారైనా సమీక్ష చేశారా? నేను ఉచితంగా ఇసుక ఇస్తే విమర్శలు చేశారు. నేడు ఇసుక దొరుకుతుందా.? మీ పొలాల్లో మట్టిని కూడా వైసీపీ నేతలు తినేస్తున్నారు. కోర్టు దిక్కరణ కేసుల్లో కూడా ఏపీనే నెం. 1.

**ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు :** ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అన్నాడు..డీఎస్సీ అన్నాడు ఇచ్చాడా? ఒక్క ఉద్యోగమైనా ఇచ్చాడా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. జాబు రావాలంటే బాబు రావాలి. యువతకు ఉద్యోగాలిచ్చే బాధ్యత టీడీపీ జనసేన తీసుకుంటుంది. యువగళం నిధి కింద నెలకు రూ.3 వేల భృతి ఇస్తాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. వర్క్ ఫ్రం హోం విధానం తీసుకొస్తాం. నియోజకవర్గాల్లో వర్క్ స్టేషన్లు కడతాం. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో రివర్స్ లో టాప్ లో పెట్టాడు. కానీ జగన్ ఆదాయం మాత్రం టాప్. దేశంలోకెల్లా రిచెస్ట్ సీఎం జగన్. కానీ 5 ఏళ్లలో పేదల ఆదాయం పెరిగిందా? వారి జీవన ప్రమాణాలు పెరిగాయా? 5 ఏళ్లలో దోచుకోవాల్సిదంతా దోచుకుని నిరుపేదనని, పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం అంటున్నారు. నేను పెత్తందారుడుని



అంట..జగన్ నిరుపేద అంట. ఆయనకు సాక్షి పేపర్, సాక్షి టీవీ లేదంట..ప్యాలెస్ లు, ప్యాక్టరీలు కూడా లేవు అంట. కనీసం డ్రాయర్ కూడా లేని నిరుపేద జగన్. ముద్దులకు మురిసిపోయి ఓట్లు మీరు గుద్దారు. రూ.200 ఉన్న ఫించన్ రూ.2 వేలకు పెంచిన ఘనత టీడీపీదే. కానీ ఫించన్ రూ.1000 నుంచి రూ. 3 వేలకు పెంచానని జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెవ్తున్నారు. రూ.3 వేలు పెంచుతానని ఫించన్ పై మాట తప్పి ప్రతి ఫించన్ దారుడికి జగన్ రూ.30 వేలు బాకీ పడ్డాడు. చరిత్రలో మొదటి సారిగా కిడ్నీ, తలసేమియా బాధితులకు, మత్స్యకారులకు, డప్పుకళాకారులకు 50 ఏళ్లకే ఫించన్ ఇచ్చాం. హిజ్రాలకు ఫించన్ ఇచ్చిన ఘనత కూడా టీడీపీదే.

ఉత్తరాంధ్ర టీడీపీకి కంచుకోట. వెనుకబడిన వర్గాలు అధికంగా ఉండే ప్రాంతం ఉత్తరాంధ్ర. ఉత్తరాంధ్రలో మళ్లీ బీసీల రాజ్యం వస్తుంది. టీడీపీ – జనసేన ప్రభుత్వం బీసీలను అన్ని విధాలా ఆదుకుంటుంది. ఉత్తరాంధ్రకి విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలను జగన్ సామంతరాజులుగా నియమించారు. బీసీలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఈ పెత్తందార్ల పెత్తనం ఏంటి? ఉత్తరాంధ్ర నుంచి బీసీ నాయకుడు ఎర్రన్నాయుడిని కేంద్రమంత్రిని చేసిన ఘనత టీడీపీది. కిమిడి కళా వెంకట్రావు సహా అనేక మందికి మంత్రి పదవులిచ్చాం. ఉత్తరాంధ్రకు నీళ్లు, పరిశ్రమలు తెచ్చి మౌళిక సదుపాయాలు కల్పించి యువతకు ఉపాధి కల్పిస్తాం.

**టీడీపీ–జనసేన వచ్చాక జిల్లా సమస్యలు పరిష్కారం :** టీడీపీ – జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయనగరం కార్పోరేషన్ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. టీడీపీ హయాంలో నిర్మించిన 4 వేల టిడ్కో ఇళ్ల పనులు పూర్తి చేసి లబ్దిదారులకు ఇస్తాం. పార్వతీపురంలో షుగర్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కరిస్తాం. బొబ్బిలిలో రైతు బజారు ఏర్పాటు చేస్తాం. పాడంగి మండలంలో వేదావతి నదిపై బ్రిడ్జి నిర్మిస్తాం.వచ్చే ఎన్నికల్లో టీడీపీ – జనసేన ప్రభుత్వాన్ని గెలిపించి రాష్ట్రానికి స్వర్ణయుగం తీసుకురావాలని చంద్రబాబు నాయుడు పిలువునిచ్చారు.



## సీఎం జగన్ మోహన్ రెడ్డితో
# విజయవాడ ఎంపీ కేశినేని నాని భేటీ

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విజయవాడ ఎంపీ కేశినేని నాని కలిశారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయానికి వెళ్లిన నాని సీఎంతో భేటీ అయ్యారు. ఆయనతోపాటు విజయవాడ వైసీపీ నేత దేవినేని అవినాష్ ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి త్వరలోనే రాజీనామా చేయనున్నట్లు ఎంపీ కేశినేని నాని ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన కుమార్తె, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ కార్పొరేటర్ కేశినేని శ్వేత సైతం మంగళవారం రాజీనామా చేసినట్లు ప్రకటించారు. తాజా పరిణామాల నేపథ్యంలో నాని సీఎం జగన్తో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డితో విజయవాడ ఎంపీ కేశినేని నాని భేటీ ముగిసింది. బుధవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. కేశినేని నాని వెంట ఆయన కుమార్తె శ్వేత కూడా ఉన్నారు.

# బీజేపీతో వైసీపీది రహస్య ఒప్పందం

- మోడీ మోసానికి కేరాఫ్ అడ్రస్
- షర్మిల పాత్రను ఖర్గే నిర్ణయిస్తారు
- ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జ్ మాణిక్కం ఠాగూర్




విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీకి కేంద్రంలోని బీజేపీతో రహస్య ఒప్పందం ఉందని ఏఐసీసీ వ్యవహారాల రాష్ట్ర ఇన్చార్జ్, ఎంపీ మాణిక్కం ఠాగూర్ విమర్శించారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్లో ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుతో కలిపి బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అనేక చారిత్రక తప్పిదాలకు రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని మండిపడ్డారు. సీఏఏ, రైతులకు తీవ్రంగా నష్టం చేకూర్చేటువంటి వివిధ రకాల నల్ల చట్టాలకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ... కేంద్ర ప్రభుత్వాన్ని కనీసం ప్రశ్నించే ప్రయత్నం కూడా చేయలేదని మాణిక్కం ఠాగూర్ మండి పడ్డారు. మోదీ అంటేనే మోసానికి కేరాఫ్ అడ్రస్ అంటూ ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రత్యేక హోదా, మెట్రో, రైల్వే జోన్ వంటివి ఏపీకి ఎన్నో చేస్తానన్న మోడీ అధికారం చేపట్టిన తొమ్మిదిన్నరేళ్లలో ఏమీ చేయకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని మాణిక్కం ఠాగూర్ తెలిపారు. కాంగ్రెస్ మాత్రమే విభజన హామీలను అమలు చేసి ఆంధ్రప్రదేశ్ కు న్యాయం చేయగలదని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల ప్రస్తుతం కాంగ్రెస్ లో భాగమన్న ఆయన కాంగ్రెస్ కుటుంబంలో, ఏపీలో ఆమె పాత్రను ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నిర్ణయిస్తారని వెల్లడించారు. వైఎస్ఆర్ కల అయిన రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమనే యగ్నంలో తమతో పాటు షర్మిల కూడా భాగం అవుతారని ఆయన పేర్కొన్నారు. 2024 నుంచి ఆంధ్రప్రదేశ్ కు మంచి రోజులు రానున్నాయని ఎంపీ మాణిక్యం ఠాగూర్ ఆశాభవం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర దేశ వ్యాప్తంగా ఎంతో మందికి స్పూర్తినిచ్చిందని చెప్పారు. గత రెండు ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ కు ఆశించిన ఫలితాలు రాకపోయినా ప్రస్తుత ఎన్నికలకు ఒక ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. **భారత్ జోడో న్యాయ్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ :** జనవరి 14 నుంచి ప్రారంభం కానున్న రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర పోస్టర్లు, స్టిక్కర్లు, బ్యాడ్జిలను పీసీసీ అధ్యక్షులు గిడుగు రుదద్రాజుతో కలిపి మాణిక్కం ఠాగూర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ దేశంలో అందరికీ సమానంగా సామాజిక, ఆర్థిక, న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే 66 రోజుల పాటు 6,700 కిలోమీటర్లు జరిగే రెండో దశ యాత్రను రాహుల్ గాంధీ చేపడుతున్నారని వివరించారు. అదే విధంగా గురువారంనాడు ఒంగోలులో జరిగే యువభేరి కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్కం ఠాగూర్ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి, కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, జేడీ శీలం, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# సమ్మె కాలానికి జీతాలు కూడా చెల్లిస్తాం

- సమ్మె విరమించిన మున్సిపల్ కార్మికులు
- ప్రభుత్వ హామీలకు కార్మిక సంఘాలు ఆమోదం
- కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలం
- ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ
- మున్సిపల్ కార్మిక సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో మున్సిపల్ కార్మిక సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దాంతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోల రూపంలో విడుదల చేసిన తరువాత పూర్తిగా సమ్మెను విరమిస్తామని కార్మిక సంఘాల నేతలు తెలిపారు. మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చల అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. రూ. 21 వేల వేతనంతో పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. సమ్మె కాలానికి జీతాలు కూడా చెల్లిస్తామని తెలిపారు మంత్రి. అలాగే, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇస్తామన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 5–7 లక్షల వరకు సాయం పెంచామని తెలిపారు మంత్రి. 2019 నుంచి దరఖాస్తు చేసుకోని మృతుల కుటుంబాలు ఇప్పుడు చేసుకున్నా ఎక్స్ గ్రేషియా ఇస్తామన్నారు మంత్రి. ఇక ఈ సంక్రాంతి పండుగకు ప్రతి కార్మికునికి రూ. 1000 కొత్త బట్టలు కొనుగోలుకు ఇస్తామని ప్రకటించారు మంత్రి బొత్స సత్యనారాయణ. ప్రభుత్వ ఇచ్చిన హామీలకు కార్మిక సంఘాలు ఆమోదం తెలిపాయని, అలాగే, హామీ అమలు కోసం గురువారం సాయంత్రానికి జీవో జారీ చేస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. **హామీలు జీవోలో లేకపోతే మళ్లీ సమ్మె ఆలోచన :** కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. కొన్ని డిమాండ్లకు ప్రభుత్వం స్పందించి హామీ ఇచ్చిందని తెలిపారు. రూ. 21వేలకు వేతనం పెంచాలని కోరామని, ప్రభుత్వం అందుకు అంగీకరించిందన్నారు. సమ్మె కాలంలో జీతం, కేసుల ఉపసంహరణ కు హామీ ఇచ్చారని తెలిపారు. రాజధాని ప్రాంత కార్మికులను కూడా మున్సిపల్ పరిధిలోకి తేవాలని కోరామని, ఈ అంశాన్ని పరిశీలించి చెబుతామన్నారని తెలిపారు.

గురువారం మినిట్స్ కాపీ, మూడు రోజుల్లో జిఓ ఇస్తామని మంత్రి చెప్పినట్లు కార్మిక సంఘాలు వెల్లడించాయి. ఇతర ఇంజనీరింగ్ విభాగాల సమస్యలపై తొమ్మిది మందితో కమిటీ వేస్తామని చెప్పారన్నారు. అలాగే, ఔట్ సోర్సింగ్లో ఉన్న సిబ్బందిని కాంట్రాక్టు పరిధిలోకి తేవాలని కోరామని, దీనిపై పరిశీలిస్తామని చెప్పినట్లు తెలిపారు. ప్రస్తుతం అయితే సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నామని, జీవో వచ్చాక వాటిని పరిశీలించి తదుపరి ప్రకటన చేస్తామన్నారు కార్మిక సంఘాల నేతలు. గురువారం నుంచి మున్సిపల్ కార్మికులందరూ పనుల్లోకి వెళ్లాలని ప్రకటించారు. ఒకవేళ ప్రభుత్వం ఇచ్చిన హామీలు జీవోలో లేకపోతే మళ్లీ సమ్మె ఆలోచన చేస్తామని కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు.

**సమ్మె విరమించిన మున్సిపల్ కార్మికులు :** ఆంధ్రప్రదేశ్లో మున్సిపల్ కార్మికులు సమ్మె విరమించారు. కార్మిక సంఘాలతో బుధవారం సాయంత్రం మంత్రి వర్గ ఉపసంఘం జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం అయిన వెంటనే సమ్మె విరమణ ప్రకటన చేశాయి సంఘాలు. దీంతో బుధవారం నుంచి



మున్సిపల్ కార్మికులు యధావిధిగా తమ విధులకు కార్మికులు హాజరు కానున్నారు. పలు డిమాండ్ల సాధనతో మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి దిగారు. అయితే గత చర్చల్లో ప్రభుత్వం వాళ్ల డిమాండ్కు సానుకూలంగా స్పందించినప్పటికీ కొన్ని విషయాలపై స్పష్టత రాలేదు. దీంతో బుధవారం మరోసారి భేటీ కావాల్సి వచ్చింది. చివరకు చర్చలు సఫలం కావడం, సమ్మె విరమణకు కార్మిక సంఘాలు అంగీకరించడంతో ముగింపు పడినట్లయ్యింది. **సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం నష్టపరిహారం :** మున్సిపల్ కార్మికులు సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని బొత్స సత్యనారాయణ అన్నారు.

ప్రభుత్వ హామీలకు కార్మిక సంఘాలు ఆమోదం తెలిపాయని పేర్కొన్నారు. 21 వేల వేతనంతో పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తామని, సమ్మె కాలానికి జీతాలు కూడా చెల్లిస్తామని తెలిపారు. వారిపై ఉన్న కేసులు ఎత్తివేస్తామన్నారు. ఈ సంక్రాంతికి ప్రతి కార్మికునికి కొత్త బట్టల కోసం వెయ్యి రూపాయలు ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పారు. చనిపోయిన కార్మికులు కుటుంబాలకు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం నష్టపరిహారం అందిస్తామని మంత్రి బొత్స అన్నారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే అందించే సాయాన్ని అయిదు నుంచి ఏడు లక్షలకు పెంచినట్లు తెలిపారు. 2019 నుంచి దరఖాస్తు చేసుకోని మృతుల కుటుంబాలు ఇప్పుడు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. జీవో ఇచ్చిన తర్వాత అప్లై చేసుకుంటే రెండు నెలల్లో ఎక్స్ గ్రేషియా ఇస్తామన్నారు.

# దేశంలో ప్రజారంజక పాలనను అందజేస్తాం

## జై మహాభారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు భగవాన్ శ్రీ అనంత విష్ణు




విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో జై మహాభారత్ పార్టీని గెలిపిస్తే భారతదేశంలో ప్రజా రంజకంగా పాలన అందజేస్తామని జై మహాభారత్ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భగవాన్ శ్రీ అనంత విష్ణు (ప్రభు) చెప్పారు . బుధవారం విజయవాడ గాంధీ నగర్ లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అవినీతితో భ్రష్టు పట్టిపోయాయని విమర్శించారు. ప్రజల సంక్షేమము, దేశాభివృద్ధి లక్ష్యంగా జై మహాభారత్ పార్టీ రానున్న ఎన్నికల్లో పోటీ చేయనుందని వివరించారు. భారతదేశంలోని అన్ని లోక్ సభ స్థానాలకు తమ పార్టీ పోటీ చేస్తుందని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 25 పార్లమెంటు స్థానాలకు, 175 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తుందని ఆయన వివరించారు. తమ పార్టీ అజెండాను వివరిస్తూ భారతదేశంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తామని, అర్హులైన మహిళలకు భూలక్ష్మి పథకం ద్వారా 100 చదరవు గజాల భూమిని ఉచితంగా అందజేస్తామని, అలాగే పావలా వడ్డీ చొప్పున లక్ష రూపాయల రుణ సదుపాయాన్ని కల్పిస్తామని ఆయన వివరించారు. అలాగే సబ్సిడీతో గృహలక్ష్మి పథకం ద్వారా సబ్సిడీతో సోలార్ స్టవ్ లను అందజేస్తామని ,50 రూపాయలకే గోబర్ గ్యాస్ సిలిండర్ అందిస్తామని చెప్పారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా తయారు చేస్తామని ఆయన వివరించారు. దేశం మొత్తంగా ఉచిత విద్యా విధానాన్ని అమలు చేసి కుల మత జాతి ప్రాంతాలు కతీతంగా విద్యార్థులందరికీ ఉపకార వేతనం అందిస్తామని చెప్పారు. దేశం మొత్తంగా ఉచిత వైద్యం ఉచిత మందులు పంపిణీ విధానాన్ని అమలు చేసి దేశ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతామని చెప్పారు. దేశంలో ఉన్న అన్ని పన్నులను క్రమబద్ధకరించి 16% కామన్ టాక్స్ అమలు చేసి ప్రజల ఆర్థిక ఇబ్బందులు నిర్మూలిస్తామని చెప్పారు. దేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గ పరిధిలోనే శాశ్వత కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తామని చెప్పారు

# అధైర్యపడొద్దు.. మీకు మేమున్నాం

- బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 5 కుటుంబాలకు పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందజేత



ఎమ్మిగనూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేయడం తట్టుకోలేక, మనస్తాపానికి గురై చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు నారా భువనేశ్వరీ బాసటగా నిలిచారు. బాధిత కుటుంబాలను అధైర్యపడొద్దు..మీకు మేమున్నాం అని భరోసా ఇచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బాధిత కుటుంబాలను భువనేశ్వరి బుధవారం పరామర్శించారు. నియోజక వర్గంలోని నందవరం మండలం, మాచవురం గ్రామంలో పార్టీ కార్యకర్త హనుమంతు(63) గుండెపోటుతో 24-10-2023న మృతిచెందారు. హనుమంతు భార్య పార్వతి, కుమారులు వెంకటేష్, వెంకటరాముడు, ఈశ్వరప్ప, శ్రీనివాసులు, కుమార్తె హేమలతలను ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందించారు. అనంతరం నందవరం మండలం, ముగతి గ్రామంలో మాదిగ నాగరాజు(50) కుటుంబాన్ని పరామర్శించారు.

# టికెట్ల కేటాయింపులో బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- బీసీల మనోభావాలను పార్టీలన్నీ గౌరవించాలి
- శ్రీకాకుళం ఎంపీ టికెట్, పలాస ఎమ్మెల్యే టికెట్ బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలి
- ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో బీసీ సామాజిక వర్గానికి అన్ని పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బీసీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ శ్రీకాకుళం ఎంపీ టికెట్ ను పలాస ఎమ్మెల్యే టికెట్ ను బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని కోరారు. ఉత్తరాంధ్ర జనాభాలో 70శాతం పైగా బీసీలు ఉన్నారని బీసీల హక్కులు , బీసీల మనోభావాలను పార్టీలన్నీ గౌరవించాలని పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో పర్యటించి ప్రతి జిల్లాలోనూ సగానికి పైగా బీసీలకు సీట్లు కేటాయించాలని అంశంపై బీసీల ఆత్మీయ సమావేశంలో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల దాటుతున్నా బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉంటున్నారని, చట్టసభలలో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు వచ్చినప్పుడు మాత్రమే బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు బీసీల పక్షపాతిగా గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు బీసీల ఆర్థిక బలోపానికి ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు.

బీసీలకు రాజ్యాధికారంలో 65శాతం పైగా వాటా కేటాయించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది.సర్పంచ్ స్థాయి నుంచి రాజ్యసభ స్థానాల వరకు మంత్రి మండలి ఎమ్మెల్సీలుగా బీసీలకు అగ్ర తాంబూలం ఇచ్చిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. బీసీల ఆత్మ గౌరవాన్ని గౌరవించిన జగన్మోహన్ రెడ్డికి బీసీలందరూ అండగా నిలబడాలని కోరారు. గతంలో రాజ్యసభ సీట్లు వందల కోట్లకి అమ్ముకున్న చరిత్ర చంద్రబాబు నాయుడు అయితే అదే రాజ్యసభ సీట్లను నలుగురికి బీసీలకు ఇచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిదని, బీసీల ఉద్యమకారుడు ఆర్ కృష్ణయ్య సేవలను గుర్తించి వందల కోట్లు విలువచేసే రాజ్యసభను ఆర్ కృష్ణయ్య కి ఇవ్వడం అనేది బీసీల మీద జగన్మోహన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలో 70శాతం పైగా బీసీలు ఉన్నందున బీసీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీ రాణి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి గోవింద్, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, పలు కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.



# పందాలకు కోడి రెడీ

## ఆంక్షలెన్ని ఉన్నా ఆటలకు బరులు సిద్ధం

**తెలుగు ప్రజలకు ఎంతో ముఖ్యమైన పండుగ సంక్రాంతి. ప్రతి ఏటా సంక్రాంతికి చిన్న, పెద్ద, ఊరు వాడ అంతా ఏకమై పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంటుంది. నగరాల్లో ప్రజలు ముందుగానే సంక్రాంతికి తమ సొంత ఊర్లకు వెళ్లి పండుగ మూడు రోజులు రోజులు ఆనందంగా ఉండేందుకు ఎంతో ప్లాన్ చేసుకుంటారు. సాధారణంగా సంక్రాంతి అంటే భోగి మంటలు, పిండి వంటలు, కొత్త అల్లుళ్లు కామన్‌గా ఉండే అంశాలు. సంక్రాంతి అంటేను ముందుగా గుర్తొచ్చేంది కోడి పందాలు.. మూడు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో కోట్ల రూపాయలు పందెం రాయుళ్ల చేతులు మారుతాయి. కోడి పందాలకు గోదావరి జిల్లాల్లో ప్రత్యేక బరులు రాజకీయ నాయకుల అండతో నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు.**

ప్రస్తుతం సంక్రాంతి అంటే కోడి పందాలు అనే విధంగా ట్రెండ్ మారిపోయింది. సంక్రాంతి పండుగకు జరిగే కోడిపందాలు చూసేందుకు దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి సైతం వస్తున్నారంటే కోడి పందెలాకు ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పండుగ మూడు రోజులు.. కోడిపందాల పేరుతో కోట్లాది రూపాయలు చేతులు మారతాయి. మరో రెండు నెలలలో సంక్రాంతి రానుంది. ఈ క్రమంలో పందెం రాయుళ్లు పోటీలో దింపేందుకు ఇప్పటినుంచే పందెం కోళ్లను సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం కోడి పందాలు లేకుండా సంక్రాంతి జరగదు అనే ట్రెండ్ జనాల్లో బాగా నాటుకుపోయింది. వచ్చే సంక్రాంతికి ఇప్పటికే పందెం పుంజులు సిద్ధం చేస్తూ వాటి పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు పందెం రాయుళ్లు. ఒక్కో కోడిపుంజు తయారీకి సుమారు రూ. 25 వేల వరకు ఖర్చవుతుంది. అలా తయారైన కోడిపుంజులను రంగు, పోరాట పటిమను బట్టి రూ. 50 వేల నుంచి రూ.5 లక్షల వరకు విక్రయిస్తుంటారు.

### పందెం పుంజుల పెంపకం, పోషణ..

పందెం పుంజుల పెంపకం ఎంతో శ్రమతో కూడుకున్న పని. ముందుగా విశాలమైన ఖాళీ ప్రదేశంలో వాటి పెంపకానికి అనువైన షెడ్లు నిర్మిస్తారు. ఆ తరు వాత శ్రేష్టమైన జాతులకు చెందిన కోడి పెట్టల నుంచి గుడ్లు సేకరించి వాటిని పిల్లలుగా పొదిగిస్తారు. పిల్ల దశ నుంచి ఒక్కొ పుంజుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ సుమారు ఆరు నెలల వరకు వాటిని గుంపులోనే ఉంచుతారు. ఆ తర్వాత పుంజు తయారీ ప్రారంభంలో వాటి ఎత్తు, బలం, రంగు, పోరాట పటిమ ఆధారంగా వాటిని గుంపులో నుంచి వేరుచేసి ఒక్కొక్క దానిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. ప్రతిరోజు ఉదయం తెల్లవారుజాము నుంచి రాత్రి పడుకునే వరకు కంటికి రెప్పలా కాపాడుతారు. అవి అనారోగ్యం బారిన పడకుండా ఎప్పటికప్పుడు పరీక్షించి నాణ్యమైన మందులు ఇస్తారు. మేత కూడా నిర్ణీత మైన సమయంలో ప్రతిరోజు ఒకే సమయానికి నిర్దిష్ట ప్రమాణంలో వాటికి కావాల్సిన పోషక విలువలు ఉండే ఆహారాన్ని మాత్రమే ఇస్తుంటారు.



### పందెం బరులు రెడీ

కోనసీమ జిల్లాల్లో పలు చోట్ల పెద్ద ఎత్తున పందెం బరు లు రెడీ చేశారు. 30 నుంచి 40 ఎకరాల పరిధిలో పందెం బరులు సిద్ధమవుతున్నాయి. అయితే కోడి పందాలకు ఎలాంటి అనుమతి లేదని పోలీసులు చెప్తున్నారు. పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసకుంటామని పోలీసులు హెచ్చరిం చారు. గోదావరి జిల్లాల్లో కోడిపందాల బరులను పోలీసులు ధ్వంసం చేస్తు న్నారు. బరులు స్థలాల యజమా నులపై కేసులు బనాయించేందుకు పోలీసులు సిద్ధమైయ్యారు. అయితే నిర్వాహకులు మాత్రం తాము కబడ్డీ, బ్యాడ్మింటన్ తది తర సంప్రదాయ క్రీడల నిర్వహణకు మాత్రమే మైదానాలు సిద్ధం చేస్తున్నామని అంటు న్నారు. గత సంవత్సరం కూడా కొణితివాడ గ్రామంలో కోడిపందాలు జరిగాయి. కానీ ఈ మైదానంలో జూదగాళ్లకు వసతి కల్పించడానికి స్థలం లేకపోవడంతో నిర్వాహకులు ప్రత్యామ్నాయ స్థలం కోసం చూస్తున్నారు. ఈ సంక్రాంతికి పశ్చిమగోదావరి జిల్లాలోని తేతలి, పెద అమిరం, పాలకొల్లులో మూడు చోట్ల కోడిపందాల పోటీలు జరగనున్నాయి. భోగి పండుగకు మూడు రోజుల ముందు నుంచే కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు నిర్వహించేందుకు మైదానాలు సిద్ధం చేస్తున్నారు. భోగి రోజు అయితే కోడిపందాలకు మైదానం వేదిక కానుంది. ఇటు వీరవాసరం మండలంలో కోడిపందాల కోసం రెండు మైదానాలు సిద్ధమవుతున్నాయి. అధికారి పార్టీ ఒక బరిని సిద్ధం చేస్తుండగా.. తెలుగుదేశం పార్టీ నాయకులు మరో బరిని సిద్ధం చేస్తున్నట్లు మరో సమాచారం.

### సినీ, రాజకీయ ప్రముఖులు సైతం

ఈ పందాలను తిలకించేందుకు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం హాజరవుతుంటారు. వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా పందెం రాయుళ్లు చేస్తారు. గత రెండు సంవత్సరాలు గా వీఐపీల కోసం కోడి పందెం బరుల వద్ద కారవ్యాన్లు సైతం సిద్ధం చేస్తున్నారంటే వాటి డిమాండ్ ఎలా ఉంటుందో ఆలోచించవచ్చు. బరిని బట్టి రూ.1 లక్ష నుంచి 25 లక్షల వరకు ఒక్కో కోడి పందెం జరుగుతుంది. అదేవిధంగా గణపవరం, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల, దెందులూరు మండలాలతో పాటు మెట్ట ప్రాంతమైన లింగపాలెం, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట మండలాల్లో పెద్ద ఎత్తున ఈ కోడిపందాలు నిర్వహిస్తారు. గోదావరి జిల్లాలలో జరిగే మూడు రోజుల కోడి పందేలలో సుమారు రూ.200 కోట్లు చేతులు మారతాయని ప్రచారం కూడా ఉంది.

### పందెం పుంజులు రాజభోగాలు



ముఖ్యంగా సంక్రాంతి రెండు నెలలు ముందు నుంచి ప్రత్యేక శిక్షణ, మేత ఇస్తారు. అందులో భాగంగానే ఉదయం ఉడికించిన కోడిగుడ్డుపై తెల్లటి పదార్థాన్ని తినిపిస్తారు. ఆ తరువాత వాటికి బరిలో పోటీ సమయంలో అలసట లేకుండా ఉండేందుకు ఉదయాన్నే వాకింగ్, రన్నింగ్ చేయిస్తారు. చల్లటి నీటిలో శరీరం దృఢపడేలా స్విమ్మింగ్ చేయిస్తారు. ఆ తర్వాత పోషకాలు ఎక్కువగా ఉండే బాదం, పిస్తా, జీడిపప్పును మేతగా వేస్తారు. పోరాట సమయంలో గాయాలు తట్టుకునీ నిలబడే విధంగా శరీరం దృఢంగా వుండేలా వేడి నీటి ఆవిరిసెగతో కాకలు తీయిస్తారు. ఆ తరువాత యాట మాంసాన్ని గుండ్రని ఉండలుగా చేసి వాటికి తినిపిస్తారు. ఓ రకంగా చెప్పాలంటే సంక్రాంతికి ముందు రెండు నెలలు కూడా పందెం పుంజులు రాజభోగాలు అనుభవిస్తాయి. కడుపున పుట్టిన బిడ్డలను కూడా తల్లిదండ్రులు అంత ప్రేమగా చూడరంటే అతిశయోక్తి కాదు.. అలా బరిలో పందాల కోసం తయారుచేసిన కోళ్లకు ఉదయం, సాయంత్రం ఇతర కోళ్లతో పోటీలు వేసి వాటి శక్తి సామర్థ్యాలు పరీక్షిస్తారు. ఒక్కో కోడిపుంజు తయారీకి సుమారు రూ. 10 వేల నుండి రూ. 25 వేలు ఖర్చవుతుంది. కొందరు కుటుంబ పోషణ నిమిత్తం పందెం పుంజుల పెంపకం చేపడితే, మరికొందరు సంక్రాంతికి జరిగే కోడిపందాల కోసం సిద్ధం చేస్తున్నారు. తయారుచేసిన కోడిపుంజులకు మార్కెట్లో మంచి ధర ఉంటుంది. ఒక్కో పుంజు రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు పలుకుతుంది.

### కోడి పందాలలో కుక్కుట శాస్త్ర ప్రాముఖ్యత..

ముఖ్యంగా కోడిపందాలు గురించి చెప్పుకోవాల్సిన విషయాలలో కుక్కుట శాస్త్రం చాలా ప్రధానమైనది. ఎందుకంటే మనుషులకి ఒక శాస్త్రం ఉన్నట్టు కోళ్లకు కూడా కుక్కుట శాస్త్రం అందుబాటులో ఉంది.. చాలామంది పందెం రాయుళ్లు కుక్కుట శాస్త్రాన్ని అనుసరించే పందాలు కాస్తారు. కుక్కుట శాస్త్రంలో కోడి పందాలపై ఎన్నో విషయాలు అందులో ఉంటాయి. కృష్ణపక్షం, శుక్లపక్షం రెండిటినీ కలిపి నెలగా పరిగణిస్తారు. చంద్రుడు పౌర్ణమి తరువాత నుంచి రోజు రోజుకూ ప్రకాశం తగ్గుతూ అమావాస్య రోజున పూర్తిగా క్షీణిస్తాడు. ఈ సమయాన్ని కృష్ణ పక్షం అని అంటారు. అమావాస్య తరువాతి రోజు పాడ్యమి నుంచి మొదలు పౌర్ణమి వరకు గల పదిహేను రోజులను శుక్లపక్షం అని పిలుస్తారు. వీటి ఆధారంగానే కుక్కుట శాస్త్రం పనిచేస్తుంది. పండుగ మూడు రోజులు శుక్లపక్షం లేదా కృష్ణపక్షంలో ఉందా చూసుకుంటారు. అదే విధంగా ఈ జాములో ఏ రంగు పుంజు, ఏ రంగు కోడి పై పందెం వేస్తే గెలుస్తుందో కుక్కుట శాస్త్రంలో ఉంటుంది. మనుషులతో పాటు కోడి పుంజులపై కూడా నక్షత్ర బలం పనిచేస్తుందనీ పందెం రాయుళ్లు నమ్మకం. కుక్కుట శాస్త్రం ప్రకారం ఒక్కో రంగు కోడికి ఒక్కో నక్షత్రం ఉంటుంది.

### నక్షత్రం ఆధారంగా

ఆ నక్షత్ర ప్రభావం భట్టి కూడా కోడిపందాలు వేస్తుంటారు. అదేవిధంగా కుక్కుట శాస్త్రంలో దిక్కులను సైతం లెక్కలోకి తీసుకుంటారు. నక్షత్రం ఆధారంగా ఏ రంగు కోడిని ఏ దిక్కు వైపు నుంచి వదిలితే పందెం గెలుస్తుందో కుక్కుట శాస్త్రంలో పేర్కొన్నారు. దీనిని ఆధారం చేసుకొని చాలామంది పందెం రాయుళ్లు కోడిపందాలు వేస్తుంటారు. ఈ రకంగా పందాలను పెద్ద ఎత్తున గోదావరి జిల్లాలో నిర్వహిస్తారు. కోడి పందేల ముందు వరకు పోలీసులు అడపాదడపా బైండోవర్ కేసులు నమోదు చేసి పండగ మూడు రోజులు మాత్రం అటువైపు తలెత్తి కూడా చూడరు. ఎందుకంటే సంక్రాంతి పండగ సమయంలో పందాల విషయంలో పందెం రాయుళ్లు పార్టీలు, కులాలు ఇవేమీ పట్టించుకోరు. అందరు కలిసికట్టుగా ఉంటూ కోడి పందేల పైనే వారి దృష్టి మొత్తం కేంద్రీకరించి ఉంటారు.

– సత్య గోపాల్, హైదరాబాద్

### అనుమతులు లేవు

కోడిపందాల నిర్వహణకు వ్యతిరేకంగా కొన్ని పరిరక్షణ సంఘాలు న్యాయస్థానాలను ఆశ్రయించి ఉత్తర్వులు తెచ్చుకోవడంతో ఉభయ గోదావరి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు సహా పాలకులు కోడిపందాల నిర్వహణకు సిద్ధం చేసిన మైదానాలను ధ్వంసం చేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని గ్రామాల్లో కూడా స్థానికులు కోడిపందాలను నిర్వహించవద్దని తీర్మానాలు చేయడంతో నిర్వాహకులు సాంప్రదాయ క్రీడ అయిన కోడిపందాలను నిర్వహించడానికి ప్రత్యామ్నాయ స్థలాల కోసం వెతుకుతున్నారు. వెంప గ్రామం ఒకప్పుడు కోడిపందాల నిర్వహణకు ప్రసిద్ధి చెందింది. సంక్రాంతి సీజన్‌లో పలువురు సెలబ్రిటీలు ఇక్కడి వస్తారు. ఇక్కడ పందాలపై కోట్ల రూపాయల బెట్టింగ్ జరుగుతుంది. అయితే కోర్టు ఆదేశాల కారణంగా గత మూడేళ్లుగా కోడిపందాలను పోలీసులు అనుమతించడం లేదు. అయితే గతేడాది దేగాపురం గ్రామంలో నిర్వాహకులు కోడిపందాలను నిర్వహించారు. అయితే ఈ గ్రామంలో కోడిపందాలపై కోర్టులో వ్యాజ్యం పెండింగ్‌లో ఉంది. నిర్వాహకులు ఈ ఏడాది పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరం గ్రామానికి బరిని మార్చినట్లు తెలుస్తుంది.

### పందెం పుంజుల జాతులు, రంగులు



కోడి పందాల కోసం దేశ వాళీ కోడిపుంజులతో పాటు విదేశీ కోడిపుంజుల సైతం పెంచుతున్నారు. దేశవాళీ కోడిపుంజులను వాటి రంగుల్ని భట్టి వేరువేరు పేర్లతో పిలుస్తారు. ముఖ్యంగా కాకి, నెమలి, డేగ, సెతువా, పచ్చ కాకి, రసింగి, మైలా, ఇలా రకరకాల పేర్లతో వాటిని పిలుస్తారు. నల్లటి ఈకలు కలిగి ఉన్న కోడిపుంజును కాకి అంటారు. అదేవిధంగా రెక్కలు, శరీరంపై తెల్ల ఈకల ఉండి క్రింద భాగంలో నీలవర్ణంలో ఈకలు ఉన్న కోడిపుంజును నెమలి అంటారు. అలాగే తేనె వర్ణంలో రంగు గల ఈకలు ఉన్న కోడిపుంజుని రసింగి అంటారు. అదేవిధంగా ఎర్రటి రంగులో ఈకలు కలిగి ఉన్న కోడిపుంజును డేగ అనీ పిలుస్తారు. ఎర్రటి ఈకలు, అక్కడక్కడ నలుపు ఈకలు ఉన్న కోడిపుంజును పచ్చ కాకి అని పిలుస్తారు. పూర్తిగా తెలుపు రంగులో ఈకలు ఉన్న కోడిపుంజును సేతువా అంటారు. అలాగే బూడిద వర్ణంలో ఈకలు కలిగి ఉన్న కోడిని మైలా అని పిలుస్తారు. ఇక చూడడానికి కోడి పెట్టలాగా ఉండే కోడిపుంజును పెట్టమారు అంటారు. ఇవే కాక ఇంకా పలు రకాల పేర్లతో పందెం పుంజులను పిలుస్తారు. వాటి రంగుల బట్టి కూడా వాటి ధర ఆధారపడి ఉంటుంది. ఇటీవల విదేశీ జాతులైన పెరు, ఫిలిప్పైన్ కోడిపుంజుల సైతం పందాల కోసం గోదావరి జిల్లాలలో ఎక్కువగా పెంచుతున్నారు. ఎందుకంటే ఆ కోళ్లు ఎంతో వేగంగా పోరాడే శక్తి ఉంటుంది. త్వరగా అలసిపోవు. దాంతో వాటిని పెంచడానికి పందెం రాయుళ్లు ఆసక్తి చూపిస్తున్నారు.



## షమీ భవితవ్యంపై బీసీసీఐ మీటింగ్..రోహిత్ కాదు హార్దిక్ నిర్ణయమే కీలకం!

మరో అయిదు నెలల్లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఈ మెగాటోర్నీకి ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే వన్డే వరల్డ్ కప్పు చేజార్చుకున్న టీమిండియా పొట్టి కప్పు సాధించాలని కసిగా ఉంది. దానికి తగ్గట్టుగానే బీసీసీఐ, సెలక్టర్లు ప్రణాళికలు వేస్తున్నారు. ఇప్పటికే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిని తిరిగి టీ20 జట్టులో చేర్చారు. అయితే వన్డే వరల్డ్ కప్లో సంచలన ప్రదర్శన చేసిన షమి భవితవ్యం గురించి బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకోనుంది.వన్డే ప్రపంచక్ అనంతరం షమి టీమిండియాకు దూరమైన సంగతి తెలిసిందే. చీలమండ గాయంతో బాధపడుతున్న అతడు ప్రస్తుతం బాగానే కోలుకుంటున్నాడు. జనవరి 25 నుంచి ప్రారంభంకానున్న ఇంగ్లాండ్ టెస్టు సిరీస్కు అందుబాటులో ఉండేలా సిద్ధమవుతున్నాడు. అయితే రోహిత్, కోహ్లి, కేఎల్ రాహుల్తో పాటు షమి కూడా 2022 టీ20 ప్రపంచకప్ నుంచి టీ20 ఫార్మాట్కు దూరమయ్యాడు. ఆ తర్వాత వన్డే, టెస్టులపై ఫోకస్ పెట్టాడు. అయితే గత టీ20 ప్రపంచకప్పుకు కూడా షమి అనూహ్యంగా ఎంపికయ్యాడు. ఏడాది వరకు పొట్టి ఫార్మాట్కు దూరమైన అతడిని సెలక్టర్లు ఎంపిక చేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు. అయితే ఈ సారి షమితో అన్ని విషయాలు ముందుగానే చర్చించి, దానికి తగ్గట్టుగా అతడికి పని భారం తగ్గించాలని బీసీసీఐ ప్లాన్ చేస్తుంది. ఈ మేరకు షమితో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఈ మీటింగ్లో కోచ్ రాహుల్ ద్రవిడ్, సెలక్టర్లు, కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య కూడా పాల్గొనున్నారు."తన భవితవ్యంపై ఆలోచనలు తెలుసుకోవడానికి షమితో మీటింగ్ జరుగుతుంది. గత కొన్నేళ్లుగా షమిపై పనిభారం పెరుగుతోంది. ఈ మీటింగ్ షమితో అసలు దక్షిణాఫ్రికాలోనే జరగాల్సి ఉంది. కానీ గాయం కారణంగా అతడు జట్టుతో లేడు. అతిత్వరలోనే టీమిండియా మేనేజ్మెంట్, సెలక్టర్లు షమితో మాట్లాడతారు. ఐపీఎల్, టెస్టులు కాకుండా షమి ఎంతమేర క్రికెట్ ఆడాలనుకుంటున్నాడనే విషయంపై క్లారిటీ తీసుకుంటారు""

# అందుకే కోహ్లీ ఆడటం లేదు



అఫ్గానిస్థాన్తో మూడు టీ20ల సిరీస్లో భాగంగా గురువారం జరగనున్న తొలి మ్యాచ్లో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆడటం లేదని హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తెలిపాడు. వ్యక్తిగత కారణాలతో అతను తొలి మ్యాచ్కు దూరమయ్యాడని స్పష్టం చేశాడు. వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ గత 14 నెలలుగా టీ20 ఫార్మాట్కు దూరంగా ఉన్న విషయం తెలిసిందే.

టీ20 ప్రపంచకప్ 2022లో ఇంగ్లండ్తో జరిగిన సెమీస్ మ్యాచ్లో ఈ ఇద్దరూ ఆటగాళ్లు చివరిసారిగా ఆడారు. ఈ ఏడాది జూన్లో టీ20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో మళ్లీ టీ20ల్లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు రోహిత్, కోహ్లీ సిద్దమయ్యారు. ఈ క్రమంలోనే అఫ్గాన్తో సిరీస్కు ఎంపికయ్యారు. అయితే చివరి నిమిషంలో కోహ్లీ తొలి మ్యాచ్కు అందుబాటులో లేకుండా పోయాడు.

మొహాలీ వేదికగా జరగనున్న తొలి టీ20 నేపథ్యంలో రాహుల్ ద్రవిడ్ బుధవారం మీడియాతో మాట్లాడాడు. ఈ మ్యాచ్కు విరాట్ కోహ్లీ అందుబాటులో ఉండటం లేదని చెప్పాడు. వ్యక్తిగత కారణాలతో అతను జట్టుకు దూరమయ్యాడని, బెంగళూరు వేదికగా జనవరి 14న జరిగే రెండో టీ20కి అందుబాటులోకి వస్తాడని చెప్పాడు.

**అసత్య ప్రచారం..** : ఇక శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని రాహుల్ ద్రవిడ్ స్పష్టం చేశాడు. ప్రస్తుత టీ20 జట్టులో శ్రేయస్ అయ్యర్కు చోటు లేదని, విరాట్ కోహ్లీ రాకతో అతని దారులు మూసుకుపోయాయని తెలిపాడు. ఇక మానసిక సమస్యలతో జట్టుకు దూరంగా ఉన్న ఇషన్ కిషన్.. ఈ సిరీస్కు కూడా అందుబాటులోకి రాలేదని, అందుకే అతన్ని ఎంపిక చేయలేదని రాహుల్ ద్రవిడ్ క్లారిటీ ఇచ్చాడు.

**జట్టులో చోటు లేదు..** : ఈ ఇద్దరి గురించి మీడియాలో జరుగుతున్న ప్రచారమంతా అవాస్తవమని తెలిపాడు. 'శ్రేయస్ అయ్యర్ను ఎంపిక చేయకపోవడం వెనుక ఎలాంటి క్రమశిక్షణా చర్యలు లేవు. అతనికి జట్టులో చోటు లేదు. ఇప్పటికే జట్టులో చాలా మంది బ్యాటర్లు ఉన్నారు. సౌతాఫ్రికా పర్యటనలో కూడా అతను టీ20లు ఆడలేదనే విషయాన్ని గుర్తించాలి. చాలా మంది బ్యాటర్లు ఉన్నప్పుడు అందరికీ అవకాశం ఇవ్వడం అంత సులువు కాదు.'అని ద్రవిడ్ తెలిపాడు. ఇక షాట్ పిచ్ బాల్స్ సమస్యను శ్రేయస్ అయ్యర్ ఎంతకీ అధిగమించకపోవడంతోనే అతన్ని అఫ్గాన్తో టీ20 సిరీస్కు ఎంపిక చేయలేదని, క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారని నేషన్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇక సౌతాఫ్రికా పర్యటన నుంచి మధ్యలో వచ్చేసిన ఇషాన్ కిషన్.. వెకేషన్ కోసం విదేశాలకు వెళ్లడంపై కూడా బీసీసీఐ ఆగ్రహంగా ఉందని, అందుకే టీ20 సిరీస్కు ఎంపిక చేయలేదనే కథనాలు కూడా వచ్చాయి. ఈ ప్రచారాన్ని ద్రవిడ్ ఖండించాడు.

## తొలి టీ20కి కోహ్లీ డుమ్మా..



సౌతాఫ్రికా పర్యటన అనంతరం టీమిండియా మరో ఆసక్తికర సమరానికి సిద్ధమైంది. సొంతగడ్డపై అఫ్గానిస్థాన్తో జరగనున్న మూడు టీ20ల సిరీస్లో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. మొహాలీ వేదికగా గురువారం జరిగే తొలి మ్యాచ్తో ఈ సిరీస్కు తెరలేవనుంది. ఈ ఏడాది జూన్లో జరగనున్న టీ20 ప్రపంచకప్ 2024 ముందు టీమిండియా ఆడనున్న ఏకైక టీ20 సిరీస్ ఇదే కావడంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

అంతేకాకుండా వన్డే ప్రపంచకప్ నేపథ్యంలోనే 14 నెలలుగా పొట్టి ఫార్మాట్కు దూరంగా ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ సిరీస్తోనే టీ20 ఫార్మాట్లో రీఎంట్రీ ఇస్తున్నారు. ఈ సిరీస్కు 16 మంది సభ్యులతో కూడిన భారత జట్టును అజిత్ అగార్కర్ సారథ్యంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. సీనియర్ ఆటగాళ్లు కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్లకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వగా.. గాయాల బారిన పడిన సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రుతురాజ్ గైక్వాడ్, మహమ్మద్ షమీలు ఈ సిరీస్కు కూడా దూరమయ్యారు.బెంగళూరు వేదికగా జరిగే రెండో టీ20కి ముందు జట్టుతో విరాట్ కోహ్లీ కలుస్తాడని స్పష్టం చేశాడు. అయితే విరాట్ కోహ్లీ తొలి టీ20 ఎందుకు ఆడటం లేదా? అని అభిమానులు తెగ సెర్చ్ చేశారు. ఈ క్రమంలో వారికి షాకింగ్ విషయం తెలిసిందే. గురువారం(జనవరి 11న) విరాట్ కోహ్లీ ముద్దుల తనయ వామికా పుట్టిన రోజు. ఆమె జన్మదినం కోసం కోహ్లీ తన కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్కు వెళ్లాడు.కూతురి బర్త్ డే కోసమే కోహ్లీ అఫ్గానిస్థాన్తో తొలి టీ20కి అందుబాటులో లేకుండా పోయాడని అర్థమవుతోంది. తొలి టీ20కి విరాట్ కోహ్లీ దూరమవ్వడంపై సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు విమర్శలు గుప్పిస్తుంటే మరికొందరు మాత్రం అతనికి మద్దతుగా నిలుస్తున్నారు.

## అతడు గేమ్ ఛేంజర్ : గవాస్కర్



టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి మరో అయిదు నెలల సమయం ఉన్నప్పటికీ 'క్రికెట్ హీట్' మొదలైంది. ఈ పొట్టి వరల్డ్ కప్పుకు రోడ్ మ్యాప్గా భావిస్తున్న అఫ్గానిస్థాన్ సిరీస్ రేపటి నుంచి ప్రారంభమవుతుంది. అయితే ఈ సిరీస్కు భారత జట్టు ప్రకటించిన తర్వాత చర్చలు మొదలయ్యాయి. కొందరు ప్లేయర్లకు విశ్రాంతి ఇచ్చారా లేదా విస్మరించారా తెలియక గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా కేఎల్ రాహుల్ విషయంలో! 14 నెలల తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తిరిగి టీ20 జట్టులోకి వచ్చినప్పటికీ రాహుల్ మాత్రం రీఎంట్రీ ఇవ్వలేదు. అతడికి సెలక్టర్లు మొండిచేయి చూపించారని కొందరు భావిస్తుంటే.. ఇంగ్లాండ్ సిరీస్ కోసం రాహుల్కు విశ్రాంతి ఇచ్చారని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రపంచకప్లో టీమిండియా వికెట్ కీపర్ స్థానం కోసం కేఎల్ రాహుల్తో పాటు సంజు శాంసన్, జితేశ్ శర్మ, రిషభ్ పంత్ , ఇషాన్ కిషన్ పోటీపడుతున్నారు. అయితే దిగ్గజ క్రికెట్ సునీల్ గవాస్కర్ మాత్రం పంత్కు మద్దతు ఇస్తున్నాడు. పంత్ అసాధారణ ఆటగాడని కొనియాడాడు. ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పంత్ కోలుకుంటున్నాడు. ఐపీఎల్తో రీఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నాడు. అయితే వరల్డ్ కప్ సమయానికి పంత్ పూర్తిగా కోలుకోకపోతే కేఎల్ రాహుల్ను తీసుకోవాలని గవాస్కర్ సూచించాడు. జితేశ్ శర్మ కూడా కీలక ఆటగాడిని అన్నాడు. "రాహుల్ వికెట్ కీపర్గా బాగానే రాణిస్తున్నాడు. అయితే రిషభ్ పంత్కు ఒక్క కాలు ఫిట్గా ఉన్నా అతడిని టీమిండియాలోకి తీసుకోవాలి. ఎందుకంటే అతడు గేమ్ ఛేంజర్. నేను సెలక్టర్ అయితే పంత్ను ముందుగా ఎంపిక చేస్తాను. పంత్ అందుబాటులో లేకపోతే కేఎల్ రాహుల్కు వికెట్ కీపింగ్ బాధ్యతలు ఇవ్వాలి. రాహుల్ జట్టుకు సమతూకం తీసుకొస్తాడు. అతడిని ఓపెనర్గానూ, మిడిలార్డర్ బ్యాటర్గానూ, అలాగే ఫినిషర్గా అయిదు, ఆరు స్థానాల్లో బరిలోకి దించవచ్చు" "పంత్, రాహుల్, జితేశ్ శర్మ మధ్య పోటీ గొప్పగా ఉంది. ముగ్గురూ మంచి ఆటగాళ్లు. జితేశ్ శర్మకు ఆకట్టుకునే స్ట్రైక్రేట్ ఉంది. ఫినిషర్గానూ సత్తాచాటుతున్నాడు. టీ20 ఫార్మాట్లో వికెట్ కీపింగ్ నైపుణ్యాల కంటే బ్యాటింగ్లో ఫామ్లో ఉంటే జట్టులో స్థానం దక్కించుకోవచ్చు" అని సునీల్ గవాస్కర్ అన్నాడు. కాగా, మొహాలి వేదికగా భారత్–అఫ్గానిస్థాన్ మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది.

## ఇషాన్ కిషన్పై బీసీసీఐ వేటు..

### కొంపముంచిన టీవీ షో, దుబాయ్ పార్టీ



స్వదేశంలో అఫ్గానిస్థాన్తో భారత్ మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. మొహాలి వేదికగా రేపు రాత్రి 7 గంటలకు తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే ఈ సిరీస్కు భారత జట్టును సెలక్టర్లు ప్రకటించిన తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. టీమిండియాను వెల్లడించే సమయంలో సెలక్టర్లు ప్రెస్ మీట్ను నిర్వహించలేదు. అంతేగాక బీసీసీఐ విడుదల చేసిన ప్రెస్ నోట్లో ఆటగాళ్లను తప్పించడంపై కనీస వివరాలు కూడా వివరించలేదు.కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్కు విశ్రాంతి ఇచ్చారా? విస్మరించారా? అనేది తెలియని పరిస్థితి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితో పాటు కేఎల్ రాహుల్ కూడా 14 నెలల క్రితం భారత్ తరవున చివరి టీ20 ఆడాడు. కానీ ఇప్పుడు రోహిత్, కోహ్లి రీఎంట్రీ ఇస్తున్నారు. దీంతో రాహుల్కు మొండిచేయి చూపించారా లేదా ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ కోసం విశ్రాంతి ఇచ్చారా అనే విషయంపై స్పష్టత లేదు. మరోవైపు ఇషాన్ కిషన్ గురించి గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఇషాన్ కిషన్పై వేటు వేశారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. 2022 డిసెంబర్లో బంగ్లాదేశ్తో జరిగిన వన్డేలో ఇషాన్ డబుల్ సెంచరీ సాధించాడు. దాంతో రోహిత్ శర్మతో పాటు ఇషాన్ ఓపెనర్గా ఫిక్స్ అయ్యాడని భావించారంతా. కానీ తర్వాత జరిగిన శ్రీలంక సిరీస్లో ఇషాన్ను తప్పించి శుభ్మన్ గిల్కు అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత నుంచి అతడు బ్యాకప్ ఓపెనర్గా మిగిలిపోయాడు.అయితే వన్డే ప్రపంచకప్ ముందు కేఎల్ రాహుల్ గాయంతో జట్టుకు దూరమవ్వడంతో ఇషాన్ కిషాన్ మిడిలార్డర్ బ్యాటర్గా, వికెట్ కీపర్గా జట్టుకు సేవలు అందించాడు. ఆకట్టుకునే ప్రదర్శనలతో సత్తాచాటాడు. కానీ రాహుల్ రీఎంట్రీతో మళ్లీ జట్టులో చోటు కోల్పోయాడు. మరోవైపు టీ20ల్లో పంత్ స్థానంలో ఎడమచేతి వాటం బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్కు అవకాశం వస్తుందనుకుంటే సంజు శాంసన్, జితేంద్ర శర్మకు సెలక్టర్లు అవకాశాలు ఇస్తున్నారు.జట్టుతోనే ఉంటూ తక్కువ అవకాశాలు వస్తుండటంతో మానసికంగా కృంగిపోయిన ఇషాన్ కిషన్ వన్డే వరల్డ్ కప్ అనంతరం బీసీసీఐని విశ్రాంతి కోరాడని సమాచారం. కానీ బీసీసీఐ ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్కు ఎంపిక చేసింది. కానీ చివరి రెండు మ్యాచ్లకు బెంచ్కే పరిమితం చేశారు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా పర్యటనకు ఇషాన్ వెళ్లాడు. విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐని మరోసారి కోరడంతో ఎట్టకేలకు అతడికి అనుమతి ఇచ్చారు.

అయితే కుటుంబంతో గడపడానికి సమయం కోరిన ఇషాన్ దుబాయ్కు వెళ్లాడు. అక్కడ పార్టీలో కనిపించాడు. అంతేగాక బీసీసీఐ అనుమతి లేకుండా కౌన్ బనేగా కరోడ్పతి టీవీ షోలో పాల్గొన్నట్లు సమాచారం. ఈ విషయాలపై బీసీసీఐ కన్నెర్ర చేసిందని తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సిరీస్కు అందుబాటులో ఉంటున్నట్టు ఇషాన్ తెలియజేసినప్పటికీ అతడికి మొండిచేయి చూపించారని సమాచారం. అయితే దుబాయ్లో ఇషాన్ తన సోదరుడి బర్త్డే పార్టీకి వెళ్లాడని ఓ టీమిండియా ప్లేయర్ వివరించాడు. కాగా, ఇషాన్ ప్రస్తుతం హార్దిక్ పాండ్యతో కలిసి వడోదరలో సాధన చేస్తున్నాడు.

# వేలం తర్వాత పటిష్టంగా ఢిల్లీ..



ఐపీఎల్ చరిత్రలోనే ఒక్కసారి కూడా టైటిల్ గెలవని ఢిల్లీ క్యాపిటల్స్.. ఈ సారైన ఆ ముచ్చట తీర్చుకోవాలనే కసితో ఉంది. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఢిల్లీ డేర్ డేవిల్స్గా ఆశించిన ఫలితం సాధించలేక ఢిల్లీ క్యాపిటల్స్గా మారినా.. అనుకున్న లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. పేరు మార్చిన తర్వాత వరుసగా ప్లే ఆఫ్స్ చేరడంతో పాటు ఐపీఎల్ 2021లో ఫైనల్ చేరి తృఎటిలో టైటిల్ చేజార్చుకుంది.

ఐపీఎల్ 2022 సీజన్ ఐదో స్థానంతో సరిపెట్టుకున్న ఢిల్లీ.. గత సీజన్లో పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్లో చిట్టి చివరి నుంచి రెండో స్థానంలో నిలిచింది. రోడ్డు ప్రమాదంతో కెప్టెన్ రిషభ్ పంత్ జట్టుకు దూరమవ్వడం.. ఫామ్లో లేని డేవిడ్ వార్నర్ జట్టును నడిపించడంతో ఆశించిన ఫలితాలను సాధించలేకపోయింది. రోడ్డు ప్రమాదంతో గతేడాదిగా క్రికెట్కు దూరంగా ఉన్న రిషభ్ పంత్.. ఐపీఎల్ 2024 సీజన్తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే అతను ప్రాక్టీస్ కూడా ప్రారంభించాడు. ఐపీఎల్ 2024 వేలంలో టీమ్ ప్రతినిధిగా పాల్గొన్నాడు. వేలంలో ఢిల్లీ క్యాటిల్స్ తమ బలహీనతలను అధిగమించే ప్రయత్నం చేసింది. హ్యారీ బ్రూక్, ట్రిస్టన్ స్టబ్స్, జై రిచర్డ్సన్ వంటి ఆటగాళ్లను కొనుగోలు చేసింది. భారత అనామక వికెట్ కీపర్ కుమార్ కుశాగ్రను రూ. 7.20 లక్షల భారీ ధరకు తీసుకుంది.

టీమ్ కాంబినేషన్..ఓపెనర్లుగా పృఎథ్వీ షా, డేవిడ్ వార్నర్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రస్తుతం పృఎథ్వీ షా గాయం నుంచి కోలుకుంటున్నాడు. అతని ఫిట్నెస్ సాధిస్తేనే ఓపెనర్గా బరిలోకి దిగుతాడు. లేదంటే యశ్ ధుల్కు అవకాశం దక్కుతుంది. గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం డేవిడ్ వార్నర్ సూపర్ ఫామ్లో ఉన్నాడు. వన్డే, టెస్టకు రిటైర్మెంట్ ప్రకటించిన అతను కేవలం టీ20 క్రికెట్ మాత్రమే ఆడనున్నాడు.

ఐపీఎల్ ముందు మరిన్నీ విదేశీ టీ20 లీగ్లో అతను పాల్గొననున్నాడు. మిడిలార్డర్లో మిచెల్ మార్ష్, రిషభ్ పంత్, హ్యారీ బ్రూక్ బరిలోకి దిగనున్నాడు. సన్రైజర్స్ హైదరాబాద్ తరఫున దారుణంగా విఫలమైన హ్యారీ బ్రూక్.. ఢిల్లీ తరఫున ఎలా ఆడుతాడో చూడాలి.మిచెల్ మార్ష్ మంచి ఫామ్లో ఉండగా.. రిషభ్ పంత్ ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగుతాడా? లేక కెప్టెన్గా పూర్తి మ్యాచ్ ఆడుతాడా? అనేది తేలాల్సి ఉంది. ఒకవేళ పంత్ ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగితే కుమార్ కుశాగ్ర వికెట్ కీపింగ్ చేయనున్నాడు. స్పిన్ ఆల్రౌండర్లుగా అక్షర్ పటేల్, లలిత్ యాదవ్ బరిలోకి దిగనుండగా.. కుల్దీప్ యాదవ్ స్పెషలిస్ట్ స్పిన్నర్గా ఆడనున్నాడు. ముఖేష్ కుమార్, అన్రిచ్ నోర్జ్, ఖలీల్ అహ్మద్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.

ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ లైనప్ బీకరంగా ఉండగా.. బౌలింగ్లో మూడో పేసర్ లోటు కనిపిస్తోంది. ఖలీల్ అహ్మద్ రాణిస్తే ఆ జట్టుకు తిరుగుండదు.

**ఢిల్లీ క్యాపిటల్స్ తుది జట్టు (అంచనా)**

డేవిడ్ వార్నర్, పృఎథ్వీ షా, మిచెల్ మార్ష్, పంత్, హ్యారీ బ్రూక్, అక్షర్ పటేల్, లలిత్ యాదవ్, కుల్దీప్ యాదవ్, ముఖేష్ కుమార్, అన్రిచ్ నోర్జ్, ఖలీల్ అహ్మద్

**ఢిల్లీ క్యాపిటల్స్ వేలంలో కొనుగోలు చేసిన ఆటగాళ్లు:**

హ్యారీ బ్రూక్(రూ. 4 కోట్లు), ట్రిస్టన్ స్టబ్స్(రూ. 50 లక్షలు), రిక్కీ భూయ్( రూ. 20 లక్షలు), కుమార్ కుశాగ్ర(రూ. 7.20 కోట్లు), రషిక్ దార్(రూ. 20 లక్షలు), జై రిచర్డ్సన్(రూ. 5 కోట్లు), సుమిత్ కుమార్ (రూ. కోటి), షై హోప్(రూ. 75 లక్షలు)

ఢిల్లీ క్యాపిటల్స్:

పృఎథ్వీ షా, రిషబ్ పంత్, అభిషేక్ పోరెల్, డేవిడ్ వార్నర్, కుమార్ కుశాగ్రా, రిక్కీ భుయ్, స్వస్తిక్ చికారా, షాయ్ హోప్, ట్రిస్టాన్ స్టబ్స్, హ్యారీ బ్రూక్, లలిత్ యాదవ్, మిచెల్ మార్ష్, ప్రవీణ్ దూబే, విక్కీ ఓస్త్వల్, యష్ ధుల్, అక్షర్ పటేల్, సుమిత్ కుమార్, లుంగీ ఎంగిడీ, ముకేశ్ కుమార్, అన్రిచ్ నోకియా, ఇషాంత్ శర్మ, ఖలీల్ అహ్మద్, కుల్దీప్ యాదవ్, రసిఖ్ దార్, ఝె రిచర్డ్సన్. ఢిల్లీ క్యాపిటల్స్ వద్ద ఇంకా రూ.9.90 కోట్ల పర్స్ ఉంది.

## సంజూ ఇన్.. తెలుగోడికి నో ఛాన్స్!




సౌతాఫ్రికా పర్యటనను విజయంతో ముగించిన టీమిండియా.. సొంతగడ్డపై మరో ఆసక్తికర పోరుకు సిద్దమైంది. అఫ్గానిస్థాన్తో గురువారం ప్రారంభం కానున్న మూడు టీ20ల సిరీస్లో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. మొహాలీ వేదికగా జరగనున్న తొలి టీ20తో ఈ సిరీస్కు తెరలేవనుంది.

ఈ ఏడాది జూన్లో జరగనున్న టీ20 ప్రపంచకప్ 2024 ముందు టీమిండియా ఆడనున్న ఏకైక టీ20 సిరీస్ ఇదే కావడంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. అంతేకాకుండా వన్డే ప్రపంచకప్ నేపథ్యంలోనే 14 నెలలుగా పొట్టి ఫార్మాట్కు దూరంగా ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ సిరీస్తోనే టీ20 ఫార్మాట్లో రీఎంట్రీ ఇస్తున్నారు. ఈ సిరీస్ 16 మంది సభ్యులతో కూడిన భారత జట్టును అజిత్ అగార్కర్ సారథ్యంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. సీనియర్ ఆటగాళ్లు కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్లకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వగా.. గాయాల బారిన పడిన సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రుతురాజ్ గైక్వాడ్, మహమ్మద్ షమీలు ఈ సిరీస్కు ఎంపికవ్వలేదు.మానసిక సమస్యలతో సౌతాఫ్రికా పర్యటన నుంచి బ్రేక్ తీసుకున్న ఇషాన్ కిషన్కు కూడా ఈ సిరీస్కు ఎంపిక చేసిన జట్టులో చోటు దక్కలేదు. అతని స్థానంలో వెటరన్ వికెట్ కీపర్ సంజూ శాంసన్ చోటు దక్కించుకున్నాడు. ఇక మొహాలీ వేదికగా జరిగే తొలి టీ20కి విరాట్ కోహ్లీ దూరమయ్యాడని హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తెలిపాడు. ఇక ఓపెనర్లుగా రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్ బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. లెఫ్ట్ రైట్ కాంబినేషన్తో పాటు తొలి బంతి నుంచే హిట్టింగ్ చేయగల సామర్థ్యం యశస్వీకి ఉండటంతో శుభ్మన్ గిల్కు బదులు అతన్ని ఓపెనర్గా ఆడించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.తిలక్ ఔట్..:యశస్వీ ఓపెనర్గా బరిలోకి దిగడం.. ఫస్ట్ మ్యాచ్కు విరాట్ కోహ్లీ దూరమవడంతో.. శుభ్మన్ గిల్ ఫస్ట్ డౌన్లో బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. అయితే అతనికి తెలుగు తేజం తిలక్ వర్మ నుంచి పోటీ ఎదురుకానుంది. ఈ ఇద్దరిలో ఒకరు మాత్రం బెంచ్కు పరిమితమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.వికెట్ కీపర్గా సంజూ శాంసన్ బరిలోకి దిగనుండగా.. ఆరో స్థానంలో బిగ్ హిట్టర్ రింకూ సింగ్ ఆడనుండగా.. ఏడో స్థానంలో పేస్ ఆల్రౌండర్ శివమ్ దూబే బరిలోకి దిగనున్నాడు.కుల్దీప్ యాదవ్కే ఛాన్స్..:స్పిన్ ఆల్రౌండర్గా అక్షర్ పటేల్.. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ బరిలోకి దిగనున్నారు.

## క్రికెట్ ఆడుతూ వ్యక్తి మృతి..

మహారాష్ట్ర రాజధాని ముంబైలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. క్రికెట్ మ్యాచ్ ఆడుతూ 52 ఏళ్ల వ్యక్తి చనిపోయాడు. పక్కనే జరుగుతున్న మరో మ్యాచ్ బాల్ వచ్చి తలకు బలంగా తగలడంతో ప్రాణాలు కోల్పోయాడు. మాతుంగాలోని దాడ్కర్ మైదాన్లో సోమవారం ఈ ఘటన జరిగింది. మ్యాచ్లో బ్యాట్స్మెన్ వైపు తిరిగి ఫీల్డింగ్ చేస్తుండగా బంతి వెనుక నుంచి వచ్చి అతని తలకు బలంగా తగిలిందని, హుటాహుటిన హాస్పిటల్కు తరలించగా అప్పటికే మృఎతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారని ఒక ప్రత్యక్ష సాక్షి పేర్కొన్నాడు. కాగా 50 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసున్న వ్యక్తుల కోసం కుచ్చి వీసా ఓస్వాల్ వికాస్ లెజెండ్ కప్ పేరిట ముంబైలో టీ20 టోర్నమెంట్ జరుగుతోంది. ఇందులో భాగంగా సోమవారం రెండు మ్యాచ్లు పక్కపక్క పిచ్లపై నిర్వహించారు. సమయం ఎక్కువ లేకపోవడం, వేరే మైదానాలు అందుబాటులో లేకపోవడంతో ఈ విధంగా పక్కపక్కనే ఒకేసారి నిర్వహించాల్సి వచ్చింది. ఎక్కువ మ్యాచ్లు ఆడించాల్సి ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు. కానీ ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం విషాదకరంగా మారింది.

# రామ్‌చరణ్‌కి నేను కాపీ అందజేసిన పద్మశ్రీ బ్రహ్మానందం



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌ని పద్మశ్రీ బ్రహ్మానందం మర్యాదపూర్వకంగా కలిశారు. బ్రహ్మానందం జీవితంలోని అత్యంత ఆసక్తికరమైన అంశాలతో, అనుభ వాలతో ప్రచురితమైంది 'నేను'. బ్రహ్మానందం ఆటో బయోగ్రఫీగా విడుదలైన నేను పుస్తకానికి బ్రహ్మానందం అభిమానుల్లోనూ, సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా, పుస్తక ప్రియుల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది. నేను ఆటోబయో గ్రఫీ గురించి ఇటీవల మెగాస్టార్ చిరంజీవి కూడా మనసారా అభినందించారు. బ్రహ్మానం దం కృషిని ప్రశంసించారు. తాజాగా గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌కి తన ఆటోబయోగ్రఫీ నేనును బహూకరించారు పద్మశ్రీ బ్రహ్మానం దం. నేను పుస్తకాన్ని అందు కున్న రామ్‌చరణ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బ్రహ్మానం దంగారు తమ జీవితంలోని అనుభ వాలతో 'నేను' రాశారు. అత్యద్భుతమైన ఆయన జీవిత ప్రయాణాన్ని ఇందులో సంక్షిప్తం చేశారు. అక్కడక్కడా చమత్కారంతో, మనసులోని ఎన్నెన్నో విషయా లను ఇందులో రాసుకున్నారు. ఓ వైపు జీవిత పాఠాలను నేర్పుతూ, అనుభవాలను పంచుకుంటూ, అక్కడ క్కడా నవ్విస్తూ, ఎన్నో సినిమాల సంగతులను గుర్తుచేస్తూ, ఆద్యంతం అద్భుతంగా సాగింది ఈ పుస్తకం. బ్రహ్మానందంగారు రాసిన ఆటోబయోగ్రఫీ 'నేను' అందరికీ అందుబాటులో ఉంది. ప్రతి ఒక్కరూ చదవదగ్గ పుస్తకం ఇది' అని ట్వీట్ చేశారు గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్.

# దేవకీ నందన వాసుదేవ.. మరో మురారి అవుతుంది

అశోక్ గల్లా, అర్జున్ జంధ్యాల, లలితాంబిక ప్రొడక్షన్స్' 2 టైటిల్ 'దేవకీ నందన వాసుదేవ'- మాస్ అప్పీలింగ్ టీజర్ విడుదల తన తొలి చిత్రం 'హీరో'తో ఆకట్టుకున్న సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా, తన రెండవ సినిమా 2 'గుణ 369' ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో చేస్తున్నారు. క్రియేటివ్ డైరెక్టర్ హను మాన్ ఫేం ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందిం చారు. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్



ప్రొడక్షన్ నెం. 1గా ఎన్ఆర్ఐ (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. మేకర్స్ ఈరోజు సినిమా టైటిల్ను అనౌన్స్ చేసిన టీజర్ను కూడా విడుదల చేశారు. 2కు 'దేవకీ నందన వాసుదేవ' అనే ఆకట్టుకునే అనే టైటిల్ పెట్టారు. కథానాయకుడి పాత్రతో పాటు సినిమా ప్రిమైజ్ కూడా పరిచయం చేసేలా టీజర్ ఉంది. నీ బిడ్డకి మరణ గండం...లేదా అతని చేతిలో మరొకరికి మరణం... అని వాయిస్‌ఓవర్తో టీజర్ ప్రారంభమవుతుంది. బురదలో రౌడీలతో జరిగే ఫైట్ సీక్వెన్స్ తో హీరో యాక్షన్-ప్యాక్డ్ ఎంట్రీ కట్టిపడేసింది. హీరో ప్రేమికురాలుగా వారణాసి మానస ఎంట్రీ ప్లజెంట్ గా వుంది. దర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే... యుగమేదైనా... ఏ కలంలోనైనా... ఈ భూమిమీద దేవుడి కంటే రాక్షసుడే ముందు వుడతాడు... వాన్నీ చంపడానికై దేవుడూ వుడతాడు అనే డైలాగ్ కథానాయకుడి వుట్టుక యొక్క లక్ష్యాన్ని సూచిస్తుంది. డైలాగ్స్, విజువల్ ప్రెజెంటేషన్, బ్యాక్ గ్రౌండ్ శ్లోకంలో శ్రీకృష్ణుని రిఫరెన్స్ లు కనిపించడం చాలా ఆసక్తికరంగా వుంది. అశోక్ గల్లాకి ఇది కంప్లీట్ మేకోవర్. తన తొలి చిత్రంలో స్టైలిష్ , క్లాస్ లుక్లో కనిపించిన ఈ యంగ్ స్టర్ ఇందులో మీసాలు, గడ్డంతో మాస్ అవతార్లో కనిపించాడు. అశోక్ గల్లా పవర్ ప్యాక్ క్యారెక్టర్లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. వారణాసి మానస అందంగా కనిపించింది. ప్రసాద్ మూరెళ్ల బ్రైట్ ఫ్రేమ్లు, భీమ్స్ సిసిరోలియో ప్లజంట్ స్కోర్ మరింత ఆకర్షణగా నిలిచాయి సినిమాను భారీ స్థాయిలో నిర్మించారు. ప్రొడక్షన్ డిజైన్ అద్భుతంగా ఉంది. టీజర్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది. ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్స్ తో మాస్ ని ఆకట్టుకుంటుంది. త్వరలోనే సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.

# ది గోట్ లైఫ్ ఫస్ట్ లుక్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త సినిమా ది గోట్ లైఫ్ (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమాను అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్ తో నిర్మించింది. ఏప్రిల్ 10న ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. ఇవాళ ఈ సినిమా నుంచి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ రిలీజ్ చేశారు. తన స్నేహితుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కు, ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) మూవీ టీమ్ కు ప్రభాస్ తన బెస్ట్ విశెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ - నా ఫ్రెండ్ ప్రభాస్ చేతుల మీదుగా ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ఒప్పుకున్నప్పుడే ఈ సినిమా కోసం ఎంత కష్టపడాల్సి వస్తుంది అనేది నాకు తెలుసు. ఐదేళ్లు ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా కోసం కేటాయించాను. మానసికంగా, శారీరకంగా నజీబ్ క్యారెక్టర్ లా మారిపోయాను. ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఈ మూవీ కోసం రాజీ లేకుండా కష్టపడ్డాను.



# ఒక కొత్త మహేష్ బాబుని చూడబోతున్నారు




గుంటూరు కారం' కోసం సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముచ్చటగా మూడోసారి చేతులు కలిపారు. అతడు, ఖలేజా వంటి కల్ట్ క్లాసిక్ సినిమాల తర్వాత వారి కలయికలో వస్తున్న మూడో చిత్రమిది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ(చినబాబు) ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిం చిన ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ సంక్రాంతి కానుకగా జనవరి 12న 'గుంటూరు కారం' చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం గుంటూరులోని నంబూరు క్రాస్ రోడ్స్‌లో అభిమానుల కోలాహలం నడుమ ప్రీ రిలీజ్ వేడుకను వైభవంగా నిర్వహించారు. చిత్ర యూనిట్ తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కథానాయకుడు మహేష్ బాబు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. గుంటూరులో ఫంక్షన్ జరుగుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. .శ్రీలీల గురించి చెప్పాలంటే.. చాలారోజుల తర్వాత ఒక తెలుగమ్మాయి పెద్ద హీరోయిన్ కావడం చాలా ఆనందంగా ఉంది. హార్డ్ వర్క్ చేసే డెడికేటెడ్ ఆర్టిస్టులలో ఆమె ఒకరు. ఆమె షాట్ చిత్రీకరణ లేకపోయినా అక్కడే ఉంటుంది. మేకప్ వ్యాప్ లోకి వెళ్ళదు. ఈ అమ్మాయితో డ్యాన్స్ చేయడం.. వామ్మో(నవ్వుతూ).. అదేం డ్యాన్స్. హీరోలు అందరికీ తాట ఊడిపోయిద్ది. శ్రీలీలకి అద్భుతమైన భవిష్యత్ ఉంది. మీనాక్షి మా సినిమాలో ప్రత్యేక పాత్ర చేసింది. నేను, త్రివిక్రమ్ గారు అడగగానే అసలేం ఆలోచించకుండా వెంటనే సినిమా చేయడానికి అంగీకరించింది. ఆ విషయంలో ఎలా థాంక్స్ చెప్పాలో అర్థంకావట్లేదు. ఆ పాత్రకు నిండుతనం తీసుకొచ్చింది. అలాగే థమన్ అంటే నాకు చాలా ఇష్టం. నాకు సోదరుడిలాగా. అతను ఎప్పుడూ తన బెస్ట్ ఇస్తాడు. ఈ సినిమాలో ఆ కుర్చీ మడతపెట్టి చేస్తావా అని నేను, త్రివిక్రమ్ గారు అడిగితే అసలు ఆలోచించకుండా వెంటనే చేశాడు. వేరే ఏ సంగీత దర్శకుడైనా పది డిస్కషన్ లు పెట్టేవాడు. థమన్ అలా చేయలేదు. రేపు ఆ పాట మీరు చూడండి.. థియేటర్లు బద్దలైపోతాయి. కానీ ఈసారి ఎందుకో కొంచెం కొత్తగా ఉంది. ఎందుకంటే నాన్నగారు మన మధ్యన లేరు.. అందువల్లేమో. ఆయన నా సినిమా చూసి రికార్డుల గురించి, కలెక్షన్ల గురించి చెప్తుంటే ఆనందం వేసేది. ఆ ఫోన్ కాల్ కోసం ఎదురుచూస్తూ ఉండేవాడిని. దానికోసమేగా ఈ సినిమాలు, ఇవన్నీ. ఇప్పుడు అవన్నీ మీరే చెప్పాలి నాకు. ఇకనుంచి మీరే నాకు అమ్మ, మీరే నాకు నాన్న, మీరే నాకు అన్నీ. మీ ఆశీస్సులు, అభిమానం ఎప్పుడూ నాతోనే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. థాంక్యూ. ఈ ఫంక్షన్ జరగడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు.

# హనుమాన్‌లో నా పాత్ర కెరీర్‌లో డిఫరెంట్ రోల్ అవుతుంది

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. తేజ సజ్జ కథానాయ కుడిగా నటించిన ఈ మాగ్నమ్ ఓపస్ టీజర్, పాటలు, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో గ్లోబల్ లెవల్‌లో క్రేజ్ సంపాదించుకుంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్మెంట్స్‌పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మి స్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. హను- మాన్ సంక్రాంతి కానుకగా జనవరి 12 ప్రపంచ వ్యాప్తంగా చాలా గ్రాండ్‌గా విడుదలౌతుంది. ఈ నేప ద్యంలో హను-మాన్‌లో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నటి వరలక్ష్మీ శరత్కుమార్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచ ుకున్నారు.



ప్రశాంత్‌వర్మగారు ఈ కథ చెప్పినవుడు చాలా నచ్చింది. తప్పకుండా చేయాలనే ఫీలింగ్ కలిగింది. ఇందులో తేజకి అక్క పాత్రలో కనిపిస్తాను. బ్రదర్, సిస్టర్ మధ్య వుండే సరదా సన్నివేశాలు మంచి వినోదాన్ని పంచుతాయి. చాలా క్యూట్‌గా వుంటాయి. ప్రేక్షకులు చాలా బాగా కనెక్ట్ అవు తారు. ఇది సూపర్ హీరో ఫిల్మ్. ఇందులో తేజ సూపర్ హీరో. నేను కూడా ఒక యాక్షన్ సీక్వెన్స్ చేశాను. అది ట్రైలర్ లో చూసే వుంటారు. ఒక మాస్ హీరోకి ఉన్నంత ఎలివేషన్ వుండే యాక్షన్ సీక్వెన్స్ అది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. దర్శకుడు ఎంత అద్భు తంగా కథ చెప్పారో అంత అద్భుతంగా సినిమా తీశారు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఈ చిత్రం ఇంత పెద్ద స్కేల్ లో గ్రాండ్ గా రావడం చాలా ఆనందంగా వుంది. ఆడియన్స్ నుంచి చాలా పాజిటివ్ ఎనర్జీ వస్తోంది. తేజ, ప్రశాంత్, నిర్మాత ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. తప్పకుండా ఈ చిత్రం అద్భుతంగా అలరిస్తుందని ఆశిస్తున్నాను. ప్రశాంత్ చాలా ఫోకస్‌గా వుంటారు. తనకేం కావాలో వూర్తి క్లారిటీ తనలో వుంటుంది. తేజ, ప్రశాంత్ మధ్య మంచి సింక్ వుంది. పైగా ప్రశాంత్ ఒక్క టేక్ లో ఓకే చెప్పే డైరెక్టర్ కాదు (నవ్వుతూ) తను అనుకున్నది వచ్చే వరకూ రాజీపడరు. ప్రేక్షకులు ఖచ్చితంగా ఇష్టపడ తారు. నేను ఒక సినిమా చేస్తున్నానంటే అందులో ఏదో కొత్తదనం వుటుందనే పేరు వచ్చింది. ఆ పేరుని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తాను. హను-మాన్ లో చేస్తున్న అంజమ్మ పాత్ర కూడా భిన్నంగా వుంటుంది.

# ఫిబ్రవరి 9న ఊరు పేరు భైరవకోన

హీరో సందీప్ కిషన్, ట్యాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్‌ల మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ అడ్వెంచర్ ఊరు పేరు భైరవకోన. హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా నిర్మిస్తుండగా, ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఊరు పేరు భైరవకోన రిలీజ్ డేట్ కి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకుని కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని పెంచింది. ఊరు పేరు భైరవకోనలో సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ వుండబోతుంది. టీజర్ సినిమా ప్రిమైజ్ ని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందించారు. మొదటి రెండు పాటలు- నిజమే నే చెబుతున్నా, హమ్మా హమ్మా ఇప్పటికే చార్ట్‌బస్టర్గా నిలిచాయి. వర్ష బొల్లమ్మ, కావ్యా థాపర్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి రాజ్ తోట సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, ఎ రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్. భాను భోగవరపు, నందు సవిరిగాన ఈ చిత్రానికి సంభాషణలు అందిస్తున్నారు.



# మెకానిక్ ఆడియో సక్సెస్ మీట్

టీనాశ్రీ క్రియేషన్స్ బ్యానర్పై మణిసాయితేజ-రేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం మెకానిక్. ముని సహేకర దర్శకత్వం వహించడంతో పాటు కథ, స్క్రీన్ప్లే, డైలాగ్స్, పాటలు కూడా రాశారు. ఎం. నాగ మునెయ్య (మున్నా) నిర్మాత. నందిపాటి శ్రీధర్రెడ్డి, కొండ్రాసి ఉపేందర్ సహ నిర్మాతలు. ఈనెల 26న విడుదల కానున్న ఈ చిత్రం ఆడియో సూపర్హిట్ అయింది. టి'సిరీస్ ద్వారా విడుదలైన ఆడియో 10 మిలియన్లకు దగ్గరగా వెళ్లి రికార్డు సృష్టిస్తోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఆడియో సక్సెస్‌మీట్ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత లక్ష్మి భూపాల, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

నిర్మాత మున్నా మాట్లాడుతూ... సినిమాలంటే నాకున్న ప్యాషన్ ఇక్కడిదాకా తీసుకొచ్చింది. నెలకు లక్ష రూపాయల జీతం వచ్చే ఉద్యోగాన్ని కూడా వదిలిపెట్టి ఈ సినిమా నిర్మాణాన్ని చేపట్టాను. అది రిస్క్ అని నాకూ తెలుసు. కానీ ఇప్పుడు మా సినిమా ఆడియో టి'సిరీస్ వంటి ప్రఖ్యాత సంస్థ తీసుకోవడం, వారి చార్ట్‌బస్టర్లో మా మెకానిక్ ఆడియో దూసుకు పోవడంతో ఆ రిస్క్కు తగిన ఫలితం దక్కింది అనిపిస్తోంది. మా సహ నిర్మాతలు నందిపాటి శ్రీధర్రెడ్డి, కొండరాశి ఉపేందర్ల సహకారం వల్లనే మంచి సినిమా నిర్మించగలిగాను. వారికి నా థ్యాంక్స్. ఇక దర్శకుడు ముని సహేకర గారి టాలెంట్ గురించి చెప్పాలంటే నా స్థాయి సరిపోదు అనిపించింది. మల్టీ టాలెంటెడ్. మంచి పర్ఫెక్షన్, విజన్ ఉన్న దర్శకుడు, రచయిత. మొత్తం పాటలు ఆయనే రాశారు.



# సంక్రాంతి ఫైట్ హీరోల మధ్యే కాదు

సంక్రాంతికి సినిమాల పండుగ షురూ అవబోతుంది. స్టార్ సినిమాలు చిన్న సినిమాలు ఇలా అన్నీ టార్గెట్‌గా వస్తున్న ఈ సంక్రాంతి సీజన్ బాక్సాఫీస్ కళకళలాడబోతుంది. ఈసారి సంక్రాంతికి ముగ్గురు స్టార్స్ తమ సినిమాలతో పోటీ పడుతుండగా ఒక చిన్న సినిమా ఈ ఫైట్ లో నిలుస్తుంది. మహేష్ గుంటూరు కారం, వెంకటేష్ సైంధవ్, నాగార్జున నా సామిరంగతో పాటుగా హనుమాన్ సినిమా కూడా రేసులో దిగుతుంది. అయితే సంక్రాంతి అంటే స్టార్స్ మధ్య ఫైట్ అనే అనుకుంటారు కానీ ఈ సంక్రాంతికి స్టార్స్ తో పాటుగా ఒక స్టార్ డైరెక్టర్ ఇద్దరు టాలెంటెడ్ డైరెక్టర్ ఒక డెబటెంట్ డైరెక్టర్ మధ్య ఫైట్ అని చెప్పుకోవచ్చు.




స్టార్ డైరెక్టర్ త్రివిక్రం శ్రీనివాస్.. మాటల మాంత్రికుడిగా ఆయన తన పెన్ పవర్ తో హిట్లు కొడుతూ వస్తున్నారు. మహేష్ లాంటి స్టార్ హీరోతో త్రివిక్రం శ్రీనివాస్ డైరెక్షన్ లో సినిమా అంటే అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో తెలిసిందే. ఆ అంచనాలకు తగినట్టుగానే త్రివిక్రం కథ కథనాలు ఉంటాయని తెలుస్తుంది. గుంటూరు కారం తో మరోసారి త్రివిక్రం తన స్టామినా ప్రూవ్ చేయాలని చూస్తున్నారు. వెంకటేష్ సైంధవ్ తో వస్తున్నాడు రెండు సినిమాల అనుభవం ఉన్న డైరెక్టర్ శైలేష్ కొలను. హిట్ ఫ్రాంచైజ్ లతో హిట్ అందుకుని తన ప్రతిభ చాటిన శైలేష్ ఈసారి స్టార్ హీరోతో సైంధవ్ అంటూ వస్తున్నాడు. మంచి ఎమోషనల్ కంటెంట్ న్యూ ఏజ్ యాక్షన్ మూవీగా సైంధవ్ వస్తుంది. ఈ సినిమా ప్రచార చిత్రాలు కూడా సినిమాపై భారీ హైప్ తీసుకొచ్చాయి. హిట్ 1, 2 సినిమాలతో సక్సెస్ అందుకున్న శైలేష్ సైంధవ్ తో హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నాడు. ఇదే వరుసలో అ!, కల్కి, జాంబీ రెడ్డి సినిమాలతో డైరెక్టర్‌గా తన టాలెంట్ చాటిన ప్రశాంత్ వర్మ ఈసారి ఫస్ట్ ఇండియన్ సూపర్ హీరో మూవీ హనుమాన్‌తో సత్తా చాటా లని వస్తున్నాడు. చిన్న సినిమాగా మొదలైన ఈ మూవీ ప్రచార చిత్రాలతో వచ్చిన హైప్‌తో భారీ క్రేజ్ తెచ్చు కుంది. సంక్రాంతికి రాబోతున్న స్టార్ సినిమాలకు ధీటుగా హనుమాన్ మీద కూడా సూపర్ క్రేజ్ ఏర్పడింది. కింగ్ నాగార్జున కొరియో గ్రాఫర్‌గా ఉన్న విజయ్ బిన్నిని డైరెక్టర్ గా పరిచయం చేస్తూ చేసిన సినిమా నా సామిరంగ. ఈ సినిమాతో విజయ్ బిన్ని తన డైరెక్షన్ టాలెంట్ చూపించాలని చూస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ కూడా ఇంప్రెస్ చేసింది. దర్శకుడిగా తొలి ప్రయత్నం విజయ్ బిన్నికి ఎలాంటి ఫలితాన్ని అందిస్తుందో చూడాలి. సం క్రాంతి ఫైట్‌లో హీరోలతో పాటుగా డైరెక్టర్స్ మధ్య ఫైట్ కూడా ఆసక్తిక రంగా మారింది. ఈ పోటీలో విజేతగా నిలిచేది ఎవరన్నది సిని మాల ఫలితాలను బట్టి తెలు స్తుంది. అయితే అన్ని సినిమాల ప్రచార చిత్రాలు ప్రమోషన్స్ మాత్రం అదరగొట్టేస్తు న్నాయి. మరి ఫైట్‌లో డైరెక్టర్స్‌లో ఎవరు విక్టరీ సాధిస్తారన్నది చూడాలి.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.